


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 21 | సంచిక : 362 | వెల : 4 | సోమవారం 09 డిసెంబర్ 2024 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

## ఏడాదిలోనే రికార్డులు సృష్టించాం : సీఎం రేవంత్



**హైదరాబాద్ :** ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సీఎం రేవంత్ ప్రజలకు ఓపెన్ లెటర్ రిలీజ్ చేశారు. తెలంగాణలో మీ సొంత ప్రభుత్వం ప్రజాపాలన మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నేను కొన్ని విషయాలు పంచుకోవాలనుకుంటున్నా అని అందులో పేర్కొన్నారు. ఆదివారం సీఎం రేవంత్ ఎక్స్ వేదికగా చేసిన ఈ ట్వీట్‌ను తెలంగాణ సీఎంవో రీ ట్వీట్ చేసింది. ఇక.. సీఎం రేవంత్ పేర్కొన్న దాంట్లో ఈ మొదటి సంవత్సరంలో వ్యవసాయ రుణాల మాఫీ, పంట బోనస్, ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల్లో ప్రభుత్వం రికార్డు సృష్టించిందని తెలిపారు. మహిళా సంక్షేమ పథకాలు, కుల గణన, పర్యావరణ కేంద్రీకృత పట్టణాభివృద్ధి విధానాలు ఇతర ప్రభుత్వాల వంటి అంశాలపై పెద్ద ఎత్తున చర్చ జరగుతోందన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్‌లో ప్రధానంగా మహిళా సంక్షేమం, రైతులు, హౌసింగ్, ఆర్థిక వృద్ధి, పట్టణాభివృద్ధి, యువతకు ఉద్యోగాలు, కుల గణన వంటి అంశాలున్నాయి. కాగా, మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్సు, ఉచిత డొమెస్టిక్ పవర్ (200 యూనిట్ల వరకు), 500 వంట గ్యాస్ సిలిండర్ అందించినట్టు తెలిపారు. 25 లక్షల మంది రైతులకు వ్యవసాయ రుణాల మాఫీ, 21,000 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని, ఎంఎస్?పీ కంటే ఎక్కువ ఉన్న సన్న బియ్యం క్వింటాల్‌కు 500 బోనస్ అందించినట్టు తెలిపారు. అంతేకాకుండా రైతులకు 24/7 ఉచిత విద్యుత్ అందిస్తున్నట్టు పేర్కొన్నారు.నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు చేపట్టామని, దీనికి వేగవంతంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.ఒక్క ఏడాదిలో యువతకు 55,000 పైగా ప్రభుత్వ ఉద్యోగాలు. ప్రైవేట్ రంగంలో లక్షల ఉద్యోగాలను సృష్టించామని సీఎం పేర్కొన్నారు. 12 ఏళ్లలో అత్యల్ప నిరుద్యోగిత రికార్డు సాధించామన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేకంగా యుద్ధం చేపట్టామని, స్కిల్స్ విశ్వవిద్యాలయం, స్పోర్ట్స్ విశ్వవిద్యాలయం వంటివి తీసుకొస్తున్నట్టు వెల్లడించారు.తొమ్మిది నెలల్లో రెట్టింపు ఎఫ్‌డీఐలు తీసుకొచ్చామని, 11 నెలల్లో మొత్తం పెట్టుబడులు కూడా 200 శాతానికి పైగా పెరిగాయన్నారు. క్లైమేట్ క్రైసిస్ సవాళ్లను ఎదుర్కొనేందుకు అర్బన్ రీఇమాజినేషన్ ప్రోగ్రామ్‌ను చేపట్టేందుకు దేశంలో హైదరాబాద్‌ను మొదటి నగరంగా మార్చినట్టు తెలిపారు. భారీ వృద్ధి, జీవన సౌలభ్యాన్ని నిర్ధారించడానికి ఫ్యూచర్ సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్, రేడియల్ రోడ్లు, మెట్రో రైల్ తదుపరి దశ.. భారతదేశపు మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీతో సహా అనేక ఇతర ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను నిర్మించనున్నట్టు తెలిపారు.దేశపు మొట్టమొదటి సమగ్ర కుల సర్వే చేపట్టామని, తెలంగాణ పౌరుల నుంచి పెద్ద ఎత్తున సానుకూలత లభించిందని సీఎం తెలిపారు.ట్రాన్స్‌జెండర్ మార్షల్స్ ద్వారా ట్రాఫిక్‌ను నిర్వహించే భారతదేశపు మొదటి నగరంగా హైదరాబాద్ అవతరించబోతోందని సీఎం తెలిపారు. ప్రజాస్వామ్యం, ఉదారవాద విలువలను పునరుద్ధరించామని, డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణతల్లి విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్టు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతలను తమకు అప్పగించిన తెలంగాణ ప్రజలందరికీ, వారి నమ్మకానికి మరోసారి కృతజ్ఞతలు అంటూ సీఎం రేవంత్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## విగ్రహం మార్పు.. కాంగ్రెస్ మూర్ఖత్వం : కేసీఆర్

- ఉద్యమంలో తెలంగాణ తల్లి ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలకు వివరించాలి
- అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం
- అసెంబ్లీలో అంశాల వారీగా ప్రభుత్వాన్ని నిలదీయాలి
- ఫిబ్రవరిలో పార్టీ బహిరంగ సభ
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- ఎర్రవల్లిలో బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం



**హైదరాబాద్ :** తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పు చేయడం మూర్ఖపు ఆలోచన అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడంపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో సభలో అనుసరించాల్సిన వ్యూహంపై ఆదివారం ఎర్రవెల్లిలో బీఆర్ఎస్ ఎల్ పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంశాలవారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలన్నారు.

రైతుబంధు తెచ్చిన ఉద్దేశం, ప్రయోజనాలను ప్రజలకు వివరించా లన్నారు. తెలంగాణ ఉద్యమం లో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు ఆవశ్యకత, తెలంగాణ తల్లి విగ్రహం నింపిన స్ఫూర్తిని అందరికి వివరించాలన్నారు. ప్రభుత్వాలు మార్పులు చేసుకుంటూ పోతే ఎలా? అని నిలదీశారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారి ంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందన్నారు. కాంగ్రెస్ నిర్బంధ పాలన గురించి సమావేశాల్లో ప్రస్తావించాలన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ల ప్రోటోకాల్ విషయంపై ననూ ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. కాంగ్రె స్ మేనిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎత్తి చూపాలన్నారు. ఫిబ్రవరి లో పార్టీ బహిరంగ సభ పెట్టి సర్కార్ వైఖరి ని ఎండగడుతామన్నారు. ఫిబ్రవరి తర్వాత పార్టీ అన్ని కమిటీలు వేసి, తర్వాత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

## రైతు భూములకు పూర్తి భద్రత.. ధరణి పోర్టల్ ప్రక్షాళన : మంత్రి పొంగులేటి



హైదరాబాద్: భూములున్న రైతులకు, ఆసాములకు భద్రత కల్పించే విధంగా ధరణి పోర్టల్ ప్రక్షాళన చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం సెక్రెటేరియట్‌లో జరిగిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ధరణిపై కమిటీ రిపోర్టు ఆధారంగా ఎలా ప్రక్షాళన చేయాలి, భూములున్న ఆసాములకు, రైతన్నలకు భద్రత ఎలా కల్పిస్తామో అని ఆలోచన చేసి ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తనకు నోటిసుకు వచ్చిన ఓ సమస్యను పరిష్కరించానని చెప్పారు. గతంలో ధరణి పోర్టర్‌లో ఎవరి భూములు ఉన్నాయో చూసుకోవడానికి అవకాశం లేకపోయిందని అన్నారు. తాను రెవెన్యూ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎవరి భూములు వారు చూసుకునే విధంగా మార్పు చేశామన్నారు.

**పెండింగ్ లో 60,000 దరఖాస్తులు**

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 49800 దరఖాస్తులు పరిష్కరించామని, ఇంకా 60,000 దరఖాస్తులను వివిధ స్థాయిల్లో పెండింగ్ ఉన్నాయని మంత్రి తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు తిరస్కరిస్తే కారణాలు చెప్పే వారు కాదని, ఇప్పుడు ఏ ఒక్క దరఖాస్తును తిరస్కరించినా కారణం తెలియజేయాలని అధికారులను ఆదేశించడమైంది.

**10, 254 రెవెన్యూ గ్రామాలు**

గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరిస్తామని మంత్రి తెలిపారు. ఎవరో ఒకరు మాట వినలేదని గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను రద్దు చేశారు. రాష్ట్రంలో 10, 254 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని అన్నారు. రెవెన్యూ గ్రామంలో ప్రభుత్వ భూములు కాపాడటానికి, అలాగే రైతులు భూములను గుర్తించే విధంగా రెవెన్యూ గ్రామానికి ఒక ఉద్యోగిని నియమిస్తామని తెలిపారు. దీనివల్ల రైతులు, పేదలకు ఉపయోగపడుతుందని చెప్పారు.


## బీజేపీలో నక్సలైట్లు లేరా? మంత్రి సీతక్క



**హైదరాబాద్ :** బీజేపీలో నక్సలైట్ల భావాజాలం ఉన్న వారు లేరా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. ఆదివారం మహబూబాబాద్ లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నక్సలైట్ వ్యక్తులు ఉన్నారని అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నిస్తున్నారని, వాళ్ల పార్టీలో ఉన్న నక్సలైట్ల గురించి ఏమి చెబుతారన్నారు. పశ్చిమబెంగాల్ లో నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన వ్యక్తులకు కూడా ఎంపీ, ఎమ్మెల్యేల టికెట్లు ఇచ్చారు కదా అని బండి సంజయ్ ని నిలదీశారు.ఈటెల రాజేందర్, బుడిగ శోభ తోపాటు మరికొందరు నక్సలిజం భావాజాలం కలిగిన వ్యక్తులు అని గుర్తు చేశారు. ఎవరి దయాదాక్షిణలు లేకుండా%ౌ%తాను నాలుగు సార్లు ములుగు ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా ప్రజల ఆశీస్సులతో గెలుపొందినట్లు మంత్రి సీతక్క అన్నారు. ఎవరి దయాదాక్షణాల మీద ఆధారపడకుండా ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యానని చెప్పారు.ఇలాంటి మాటలు తనను చాలా బాధ కలిగిస్తుందని అన్నారు. ఒకవేళ తననే టార్గెట్ గా బండి సంజయ్ మాట్లాడాలి అనుకుంటే తన పేరు పెట్టి మాట్లాడాలని సూచించారు.

## ఆ రెండు పార్టీలు ఒక్కటే.. మంత్రి పొన్నం

**హైదరాబాద్:** బీజేపీ, బీఆర్ఎస్ వేరు కాదని, రెండూ ఒక్కటేనని వాళ్ళు ఇచ్చిన ప్రజెంటేషన్ చార్జిషీట్ పార్టీలు మాకు ఇచ్చిన రిప్రజెంటేషన్‌గా భావించి వాటిని కూడా పరిశీలిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనపై బీఆర్ఎస్, బీజేపీలు చార్జ్‌షీట్‌లు విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ప్రతిపక్షాలు ఇచ్చింది చార్జిషీట్ కాదు రిప్రజెంటేషన్‌గా భావిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.



కానీ దురదృష్టకరం ఏంటి అంటే ఏడాది కాలం పరిపాలన తర్వాత మమ్మల్ని విమర్శించిన చార్జిషీట్ ఫైల్ చేసిన బాగుంటుండే అని అభిప్రాయపడ్డారు. కానీ ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మళ్ళీ సంవత్సరం కాగానే చార్జిషీట్ అని ఇస్తే ఇది భావ్యం కాదన్నారు.ప్రభుత్వం ఏర్పడిన నెలకు ప్రభుత్వం ఎలా నడుస్తుందని, పిల్లి శాపనార్థాలు పెట్టారని, ప్రభుత్వాన్ని కూల గొడతామన్నారని తెలిపారు. ఇద్దరు కలిసి ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారని, తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. తప్పకుండా వాళ్ళు ఇచ్చిన చార్జిషీట్ అంశాలు ప్రజా సంబంధించిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. చార్జిషీట్ అంశాలను పరిశీలించి సరైన నిర్ణయం తీసుకుంటామన్నారు.

## టీఫైబర్ సేవలను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్:** టీ ఫైబర్ సేవలను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభిం చారు. దీని ద్వారా తక్కువ ధరకే ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తున్నారు.

హైదరా బాద్‌లో నిర్వహించిన ప్రజా విజయోత్సవాల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

టీ ఫైబర్ ద్వారా మొబైల్, కంప్యూటర్, టీవీ వినియో గించవచ్చని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సేవలను పరిశీలించి మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. టీ ఫైబర్ ద్వారా సంగారెడ్డి జిల్లా శ్రీరాంపూర్ వాసులతో ఆయన మాట్లాడారు. మీసేవ మొబైల్ యాప్ను శ్రీధర్ బాబు ప్రారంభించారు.

## ట్యాంక్ బండ్ వద్ద ఎయిర్ షో వీక్షించిన సీఎం రేవంత్



**హైదరాబాద్:** ప్రజా పాలన - ప్రజా విజయోత్సవా వేడుకల్లో భాగంగా (ఆదివారం) ట్యాంక్ బండ్ వద్ద ప్రత్యేక ఎయిర్ షో నిర్వహించారు. ఈ ఎయిర్ షో కి సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, వీవీఐపీలు, వైమానిక దళానికి చెందిన సీనియర్ అధికారులు హాజరయ్యారు.కాగా, భారత వైమానిక దళానికి చెందిన సూర్యకిరణ్‌కు చెందిన తొమ్మిది విమానాలు ఈ ఎయిర్ షో పాల్గొని వైమానిక విన్యాసాలను ప్రదర్శించాయి. అద్భుతమైన విన్యాసాలను చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వీరి విన్యాసాలు ఆశ్చర్యపోయారు.

## తెలంగాణ, ఏపీలలో మరో రెండు రోజులు వర్షాలు



**హైదరాబాద్:** తెలంగాణ, ఏపీకి మరో రెండు రోజులు వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఇటు హైదరాబాద్ కు కుండపోత వర్షాలు పడనున్నాయని తెలిపింది. నిన్న రాత్రి నుంచే హైదరాబాద్ లో చిరు జల్లులు ప్రారంభం అయ్యాయి. దీంతో.. రోడ్లన్నీ జలయమం అయ్యాయి. హైదరాబాద్ లో వర్షాలు పడనున్నాయట. అటు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలోనూ వర్షాలు ఉన్నాయట .ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడుతోంది.

తీవ్ర అల్పపీడనంగా నూ ఆ తర్వాత వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందట. పశ్చిమ-వాయువ్య దిశగా కొనసాగుతూ డిసెంబర్ 11 నాటికి శ్రీలంక-తమిళనాడు తీరాలకు చేరుకునే అవకాశం ఉందట. దీంతో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు మరియు కృష్ణా జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఇన్‌స్టాలో పరిచయమైన యువకుడితో ఎఫైర్.. భార్య ముందే ప్రియుడిని చితకబాదిన భర్త



**హైదరాబాద్:**ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన యువకుడి మోజులో పడిన ఓ వివాహిత పచ్చటి కాపు రంలో చిచ్చు పెట్టుకుంది. ప్రేమించి పెళ్లి చేసు కున్న భర్త ఉండగానే ప్రియుడితో ఎఫైర్ నడి పింది. కానీ భార్య ప్రవర్తనలో వచ్చిన మార్పును గమనించిన ఆ భర్త ఆమె అక్రమ సంబంధాన్ని గుర్తించాడు. వారిద్దరూ సన్నిహితంగా ఉన్న ప్పుడు రెడ్‌హ్యాండెడ్‌గా దొరకబట్టాడు. భార్య ముందే ఆమె ప్రియుడికి దేహశుద్ధి చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణానికి చెందిన ఓ జంట ప్రేమించి పెళ్లి చేసుకుంది. వారికి పిల్లలు కూడా పుట్టారు. అన్యోన్యంగా వారి జీవితం సాగిపోతుండగా.. ఆ అమ్మాయి తప్పుదోవ పట్టింది. సోషల్‌మీడియాకు బానిసగా మారింది. ఈ క్రమంలోనే ములకల చెరువు మండలం వడ్డిపల్లికి చెందిన ఇంజనీరింగ్ యువకుడు ఇంద్రశేఖర్‌తో పరిచయం ఏర్పడింది. అది కాస్త ముదరడంతో హద్దులు దాటారు. ఇద్దరూ అక్రమ సంబంధం పెట్టుకున్నారు. కొద్దిరోజులుగా ఆ అమ్మాయి ప్రవర్తనలో మార్పు రావడాన్ని ఆమె భర్త పసిగట్టాడు. దీనిపై ఎంక్వైరీ చేయగా ఇంజనీరింగ్ యువకుడితో తన భార్య పెట్టుకున్న ఎఫైర్ సంగతి తెలిసింది. దీంతో ఎలాగైనా వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి దగ్గర తన భార్య ఆమె ప్రియుడిని కలుసుకుంటుందని తెలిసి అక్కడికి వెళ్లాడు. భార్య వ్యవహారాన్ని అందరి ముందు బయటపెట్టి.. ఆమె ప్రియుడిని చితకబాదాడు. ఈ తతంగాన్ని అక్కడే ఉన్న కొందరు వీడియో తీసి సోషల్‌మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారింది.

## తనను ప్రేమించలేదని కత్తితో 15సార్లు పొడిచిన ప్రేమోన్మాది.. యువతి పరిస్థితి విషమం



**హైదరాబాద్:**కడప జిల్లాలో ఓ ప్రేమోన్మాది రెచ్చిపోయాడు. తనను ప్రేమించడం లేదని ఓ యువతిపై కత్తితో విచక్షణారహితంగా దాడికి తెగబడ్డాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాధితురాలి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళ్తే.. వేముల మండలం కొత్తపల్లిలో వీఆర్ఏ భాస్కర్ కుమార్తె షర్మిల (18) ఇంటర్ చదివి ప్రస్తుతం ఇంటి వద్దే ఉంటుంది. అదే గ్రామానికి చెందిన కుళాయప్ప (25) తనను ప్రేమించాలని కొంతకాలంగా షర్మిల వెంట పడుతున్నాడు. ఆమెను వేధిస్తున్నాడు. ఈ క్రమంలోనే శనివారం ఆ యువతి ఒంటరిగా ఉండటాన్ని గమనించి ఇంట్లోకి చొరబడ్డాడు. తనను ప్రేమించాలని ఒత్తిడి చేశాడు. కానీ ఆమె వినిపించుకోకపోవడంతో కత్తితో 15 సార్లు దాడి చేశాడు. దీంతో బాధితురాలు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. ఇది గమనించిన స్థానికులు, కుటుంబసభ్యులు ఆమెను హుటాహుటిన పులివెందుల ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. శనివారం రాత్రి పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో యువతిని కడప నుంచి తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ఇప్పటికీ యువతి పరిస్థితి విషమంగానే ఉంది. కాగా, దాడికి పాల్పడిన కుళాయప్ప కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ప్రేమోన్మాది దాడి ఘటనపై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్పీ విద్యాసాగర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. బాధిత యువతికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రుయా ఆస్పత్రి వైద్యులకు సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఇచ్చారు.

## ఈవీఎంలకు వ్యతిరేకంగా ఎన్సీపీ నిరసన..




**హైదరాబాద్:**దేశంలో ఎన్నికలుఎప్పుడు, ఎక్కడ జరిగినా ఈవీఎంల ట్యాంపరింగ్ అంశం తెరపైకి వస్తోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసి అన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ప్రతిపక్ష పార్టీలు గెలిచిన చోట ఈవీఎంల ఊసెత్తడం లేదని, ఓడిన చోట మాత్రం ఈవీఎంలను తప్పుపడు తున్నాయని బీజేపీ విమర్శిస్తోంది. ఈ నేపథ్యంలో శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఈవీఎంలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టింది. సోలాపూర్ జిల్లాలోని మర్కడ్‌వాడి గ్రామంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో శరద్‌పవార్‌తోపాటు ఎన్సీపీకి చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. శరద్‌పవార్ ముందు నుంచి కూడా ఈవీఎంలను వ్యతిరేకిస్తూ వస్తున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఈ అంశాన్ని మరింత సీరియస్‌గా తీసుకున్నారు. అందులో భాగంగానే ఇవాళ సోలాపూర్‌లో ఈవీఎంలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్సీపీ నేతలంతా నిరసన కార్యక్రమంలో ఉన్న దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

## ఎస్ బి బి మెడికేర్ ఆధ్వర్యంలో.. క్రీడాకారులకు టాటా ఎనర్జీ డ్రింక్ పంపిణీ



**తిరుపతి,డిసెంబర్ 8( న్యూస్9 ప్రతినిధి)**

ఆదివారం స్థానిక ఎస్వీ యూనివర్సిటీలో ఉదయం నిర్వహించిన ఉయ్ రన్ ఫర్ తిరుపతి కార్యక్రమంలో తిరుపతి తిలక్ రోడ్ లో ఉన్న ఎస్ బి బి మెడికేర్ ఆధ్వర్యంలో టాటా కంపెనీ ఎనర్జీ డ్రింక్ ను ఉచితంగా పంపిణీ చేశారు. తిరుపతి నగరం నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు ఈ కార్యక్రమానికి తరలి రావడంతో 5000 మందికి టాటా కంపెనీ ఎనర్జీ డ్రింక్ తో పాటు అరటి పండ్లు ఉచితంగా పంపిణీ చేసినట్లు ఎస్ బి బి మెడికేర్ ఎండి లోకేష్ చౌదరి,చేతన్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉదయం 5 గంటలకే పెద్ద సంఖ్యలో తరలి రావడంతో క్రీడాకారులు ఎనర్జీ గా ఉండేందుకు టాటా కంపెనీ ఎనర్జీ డ్రింక్ తో పాటు అరటి పండ్లు పంపిణీ చేశామన్నారు. క్రీడాకారులు ఎక్కడ అలసిపోకుండా దృఢంగా ఉండేందుకు ఇవి పంపిణీ చేశామన్నారు. క్రీడాకారులకు ఎస్ బి బి మెడికేర్ తరపున తమ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఉయ్.ఫర్ రన్ కార్యక్రమంలోఈ కార్యక్రమానికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు తో పాటు తిరుపతి డిఎస్పి వెంకటనారాయణ క్రీడాకారులు హాజరయ్యారు. గతంలో కూడా ఎస్ బి బి మెడి కేర్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఉచితంగా ఎనర్జీ డ్రింక్ తో పాటు పండ్లు పంపిణీ చేసినట్టు గుర్తు చేశారు. అలాగే తమ మెడికేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కూడా నిర్వహించినట్టు చెప్పారు.

# వాజేడు ఎస్సై సూసైడ్ కేసు.. ఆ మూడో వ్యక్తి ఎవరు?



**హైదరాబాద్:**ములుగు జిల్లా వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ సూసైడ్ ఇష్యూ.. తెలంగాణ పోలీస్ శాఖలో సంచలనంగా మారింది. ఈ కేసు ఇంకా కొలిక్కి రాలేదు. హరీష్ సూసైడ్ చేసుకొని వారం దాట ినా.. దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. అయితే.. పోలీసుల దర్యాప్తులో ఊహించని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా మరో వ్యక్తి ప్రమేయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. దీనికి సంబంధించి ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నా యి. 1.హరీష్ ఆత్మహత్య కేసులో ప్రధాన అనుమానితురాలిగా ఉన్న సూర్యాపేట జిల్లాకు చెందిన ఓ యువతిని.. పోలీసులు ఇప్పటికే ప్రశ్నించారు. 2.ఎస్సై ఆత్మహత్య చేసుకున్న రోజు రాత్రి యువతితో పాటు మరో వ్యక్తి అక్కడ ఉన్నట్లు పోలీసులు గుర్తిం చారు. ఆ వ్యక్తి.ఎస్సై హరీష్ స్నేహితుడిగా పోలీసులు గుర్తిం చారు. అయితే.. ఆయన అక్కడ ఎంత సమయం గడిపారు? ఎప్పుడు వచ్చారు? వారు ముగ్గురూ ఏం మాట్లాడుకున్నారనే దానిపై ఆరా తీస్తున్నారు. 4 డిసెంబర్. 1న రాత్రి 7 గంటల సమయంలో ఆ వ్యక్తి రిసార్టుకు వచ్చి.. ఎస్సై హరీష్, ఆ యువతితో మాట్లాడారని తెలుసోంది. 5.ఎస్సై హరీష్‌కు పెళ్లి నిశ్చయం అయిందని.. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఇద్దరికీ నచ్చచెప్పినట్లు సమచారం. 6.ఆ ఇద్దరితో మాట్లాడిన కూడా.. యువతి ఒప్పుకోలేదని.. ఆ తర్వాత అక్కడి నుంచి ఎస్సై స్నేహితుడు బయటకు వెళ్లిపోయినట్లు పోలీసుల దర్యాప్తులో తేలిందని తెలుస్తోంది. 7.పెద్ద మొత్తంలో డబ్బులివ్వాలని ఎస్సైని యువతి డిమాండ్ చేసిందని.. అందుకు హరీష్ ఒప్పుకోక పోవడంతో హైదరాబాద్‌కు చెందిన కొందరితో ఎస్సైకి కాల్ చేయించి బెదిరించారనే ప్రచారం జరుగు తోంది. 8.ఈ కేసు గురించి రకరకాల ప్రచారం జరుగుతోంది. అయినా.. పోలీసులు మాత్రం వివరాలు వెల్లడించడం లేదు. అయితే.. త్వరలోనే ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించే అవకాశం ఉందని.

## అప్పు ఇవ్వనందుకే మర్డర్..! ఎట్టకేలకు వీడిన రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ హత్య కేసు, మాజీ జర్నలిస్ట్ అరెస్ట్



**హైదరాబాద్:**వరంగల్ నగరంలో కలకలం సృష్టించిన రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ రాజా మోహన్ మర్డర్ మిస్టరీ ఎట్టకేలకు వీడింది. సీసీ కెమెరాలతో పాటు క్షేత్ర స్థాయిలో జరిపిన విచారణ ఆధారంగా వరంగల్ పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. కాగా అప్పు ఇస్తానని చెప్పి ఇవ్వనందుకే ములుగు జిల్లా మంగపేట మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన మాజీ యూట్యూబ్ జర్నలిస్ట్ శ్రీనివాస రావు అనే వ్యక్తి ఈ దారుణానికి ఒడిగట్టినట్టు గుర్తించారు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి, కటకటాల వెనక్కి పంపించారు. వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ శనివారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించారు. మంగపేట మండలం కోమటిపల్లికి చెందిన జక్కుల శ్రీనివాసరావు హనుమకొండలోని రెవెన్యూ కాలనీ ప్రగతి నగర్ లో కొంతకాలంగా ఉంటున్నాడు. తన స్వగ్రామం కోమటిపల్లికి చెందిన మణెమ్మ అనే మహిళతో సహజీవనం చేస్తూ ప్రగతి నగర్ లోనే నివాసం ఏర్పరచుకున్నాడు. రూ. 5 లక్షల అప్పు తెచ్చిన ముప్పుహనుమకొండ శ్రీనగర్ కాలనీకి చెందిన వెలిగేటి రాజామోహన్ భార్య చాలా కాలం కిందటే చనిపోయింది. ఆయనకు ఇద్దరు ఆడ పిల్లలు కాగా.. ఒకరు యూఎస్‌ఏలో, ఇంకొరు హైదరాబాద్ లో ఉంటున్నారు. కాగా దాదాపు రెండు నెలల కిందట రాజామోహన్ కు ఓ ఫోన్ దొరకగా.. దానిని ఇచ్చే క్రమంలో జక్కుల శ్రీనివాసరావుతో పరిచయం ఏర్పడింది. దీంతో ఇద్దరు కుటుంబ వ్యవహారాల గురించి మాట్లాడుకున్న తరువాత ఎవరైనా వితంతువు ఉంటే పెళ్లి చేసుకుంటానని రాజా మోహన్ శ్రీనివాసరావుకు చెప్పాడు. దీనిని ఆసరాగా తీసుకున్న శ్రీనివాసరావు తన బిజినెస్ కు రూ.5 లక్షల వరకు అవసరం అవుతాయని, తనకు అప్పుగా ఆ మొత్తాన్ని ఇవ్వాల్సిందిగా రాజా మోహన్ ను అడిగాడు. దీంతో తాను రూ.5 లక్షల అప్పు ఇచ్చేందుకు అంగీకరించగా.. డబ్బుల కోసం శ్రీనివాసరావు చాలా సార్లు రాజా మోహన్ వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో ఇద్దరూ కలిసి మద్యం తాగి తిరిగి వచ్చేవారు. కాగా అప్పుగా ఇస్తానన్న డబ్బులు ఇవ్వకపోవడంతో శ్రీనివాసరావు రాజా మోహన్ పై ఒత్తిడి పెంచాడు. దీంతో రాజా మోహన్ తన వద్ద డబ్బులు లేవని, అప్పు ఇవ్వడం కుదరదని చెప్పేశాడు. అప్పటి నుంచి శ్రీనివాసరావు రాజా మోహన్ ను చంపి ఆయన ఒంటిపై ఉన్న బంగారాన్నైనా తీసుకోవాలని నిర్ణయానికి వచ్చాడు. ఇంట్లోనే దారుణ హత్యరాజా మోహన్ ఒంటిపై ఉన్న బంగారం కోసం ఆయనను చంపేందుకు నిర్ణయించుకున్న శ్రీనివాసరావు ఈ నెల 2వ తేదీన సాయంత్రం సమయంలో ప్రగతి నగర్ లోని తన ఇంటికి రాజా మోహన్ పిలిచాడు. దాదాపు 9.30 గంటల ప్రాంతంలో తన ఇంటికి తీసుకెళ్లి అక్కడ ఇద్దరూ కలిసి మద్యం తాగారు. అనంతరం డబ్బుల విషయంలో మళ్లీ డిస్కషన్ జరగగా.. ఇంట్లో ఉన్న రోకలి బండతో రాజా మోహన్ తలపై శ్రీనివాసరావు దాడి చేశాడు. తలపై విచక్షణారహితంగా దాడి చేసి, ఆయనను చంపేశాడు. అనంతరం అతని ఒంటిపై ఉన్న బంగారు బ్రాస్లెట్, గొలుసు. మూడు ఉంగరాలు తీసుకున్నాడు. ఆ తరువాత డెడ్ బాడీని దండెంతో తాడుతో కట్టేశాడు. కాళ్లు కొట్టు కొంటుండటంతో పాత కుక్క గొలుసుతో కాళ్లు కూడా కట్టేశాడు. అనంతరం గోనె సంచిలో మృతదేహాన్ని పెట్టి రాజా మోహన్ కారులోనే వెనుక సీటులో పెట్టుకుని సిటీ శివారులో ఎక్కడైనా పడేద్దామని నిర్ణయించుకున్నాడు. తన ప్లాన్ ప్రకారం కారును నడుపుకుంటూ తన ఇంటి నుంచి వడ్డేపల్లి, కేయూసి జంక్షన్ మీదుగా, పెగడపల్లి డబ్బాలు, రెడ్డిపురం చెరువు వరకు వెళ్లాడు. అక్కడ డెడ్ బాడీని పడేద్దామనుకునేసరికి అటువైపు జన సంచారం ఎక్కువగా ఉండటంతో కారును కెనాల్ లో పడేసే ఆలోచన చేశాడు. కానీ అది కూడా వీలుకాకపోవడంతో అక్కడి నుంచి ములుగు రోడ్డుకి వచ్చి ములుగు రోడ్డు నుంచి ఎంజీఎం జంక్షన్, గ్రేటర్ వరంగల్ పక్కన ఉన్న పెట్రోల్ బంక్, భద్రకాళి గుడి దాటి రంగంపేట ఏరియాకు వచ్చాడు. అక్కడ జన సంచారం లేకపోవడంతో రోడ్డు పక్కన కారును నిలిపి మృతుడు రాజా మోహన్ కు సంబంధించిన చెప్పులను అక్కడే ఓ ఇంటి దగ్గర వదిలిపెట్టి నడుచుకుంటూ రోడ్డు మీదకు వచ్చాడు. అనంతరం ఆటో ఎక్కి అక్కడి నుంచి ఉడాయించాడు. తన ఇంటి వద్ద కూడా ఎలాంటి ఆధారాలు దొరకకుండా రక్తపు మరకలను కడిగేసి, జాగ్రత్తపడ్డాడు. నాలుగు టీమ్లు.. వెయ్యి కెమెరాలువరంగల్ నగరం నడి మధ్యన ఈ ఘటన జరగగా.. కేసును పోలీసులు ఛాలెంజింగ్ గా తీసుకున్నారు. ఘటనా స్థలం వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో వరంగల్ ఏసీపీ నందిరాం ఆధ్వర్యంలో నాలుగు బృందాలను ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి సీసీ కెమెరాలు పరిశీలించి, నిందితుడు ప్రయాణించిన ఆటోని గుర్తించారు. అనంతరం వరంగల్ నగరంలోని ఆటో డ్రైవర్లతో మాట్లాడి వారి నుంచి వివరాలు సేకరించారు. ఆ తరువాత కూపీలాగి నిందితుడిని పట్టుకున్నారు. అతడి నుండి మృతునికి సంబంధించిన సెల్ ఫోన్, సుమారు నాలుగున్నర తులాల బంగారు బ్రాస్లెట్, చైన్, మూడు ఉంగరాలతో పాటు హతమార్చేందుకు ఉపయోగించిన రోకలి బండను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మట్వాడా సీఐ తుమ్మ గోపి, ఎస్సైలు విఠల్, నవీన్, సాంబయ్య, లచ్చయ్య ఇతర అధికారులను వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా, ఏసీపీ నందిరాం నాయక్ అభినందించారు.

## 'తెలంగాణ తల్లి' రూపంపై వివాదమేంటి..?



**హైదరాబాద్:**తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు సర్వం సిద్ధమైంది. డిసెంబర్ 9వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి సచివాలయం వద్ద విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ తెలంగాణ తల్లికి సంబంధించిన ఒక ఫొటో కూడా బయటకు వచ్చింది. అయితే అధికారికంగా ప్రభుత్వం మాత్రం ప్రకటన చేయలేదు. అయినప్పటికీ ఇదే ఫొటో ఫైనల్ అని తెలుస్తోంది. ఇప్పుడు ఇదే అంశం రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారింది. గతంలో ఉన్న రూపాన్ని ఎందుకు మార్చాల్సి వచ్చిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు రాచరికపు పోకడలకు దూరంగా ఉండేలా కొత్త రూపంతో కూడిన విగ్రహాన్ని రూపొందించినట్లు మరోవైపు నుంచి స్పందనలు వస్తున్నాయి. ఇక ఇదే విషయంపై అధికార కాంగ్రెస్ ను బీఆర్ఎస్ టార్గెట్ చేస్తోంది. తెలంగాణ ఆత్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారని విమర్శలు చేస్తోంది. అదే స్థాయిలో అధికార పార్టీ నేతలు కూడా కౌంటర్ ఇస్తున్నారు. తెలంగాణ తల్లి వివాదం – 10 ముఖ్యమైన అంశాలుతెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ అస్తిత్వ చిహ్నంగా తెలంగాణ తల్లికి రూపం ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న తెలుగు తల్లి కాకుండా%ొ% తమ ప్రాంత అస్తిత్వానికి ప్రతీకగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెరపైకి తీసుకొచ్చారు. తెలంగాణకు చెందిన ప్రముఖ రచయిత బీఎస్ రాములు మొదటిసారి తెలంగాణ తల్లికి ఒక రూపాన్ని ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే కంప్యూటర్‌పై తెలంగాణ తల్లి విగ్రహానికి రూపమిచ్చిన వ్యక్తి బీవీఆర్ చారి. తెలంగాణ ఉద్యమ సమయంలో చాలా ప్రాంతాల్లోనూ తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటయ్యాయి. ఇక కేసీఆర్ దీక్ష, మలి దశ తెలంగాణ పోరాటం తర్వాత%ొ% మారుమూల పల్లెల్లో కూడా తెలంగాణ తల్లి విగ్రహాలు దర్శనమిచ్చాయి.

తెలంగాణ సంస్కృతికి చిహ్నంగా తీసుకొచ్చిన తెలంగాణ తల్లి విగ్రహంలో ఒక చేతిలో బతుకమ్మ, గద్వాల, పోచంపల్లి నేతన్నల కృషి చూపించే పట్టు చీర, కరీంనగర్ వెండి మట్టెలు, మెట్ట పంటలకు చిహ్నంగా మక్కకంకులు ఉండేవి. కిరీటంతో పాటు ఆ కిరీటంలో ప్రసిద్ధ కోహినూర్ వజ్రం, వడ్డాణం, జరీ అంచుచీర, నిండైన కేశ సంపద తదితరాలతో తుది మెరుగులు తీర్చిదిద్దారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రేవంత్ సర్కార్ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. చిహ్నాల మార్పు, తెలంగాణ రాష్ట్ర గీతం వంటి నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలోనే%ొ% కొత్త తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సిద్ధమైంది. ఇందుకోసం కొద్దిరోజులుగా కసరత్తు చేస్తూ వచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటో తాజాగా బయటికి వచ్చింది. ఈ ఫొటోలో ఆకుపచ్చ చీరలో తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. మెడలో కంటె, బంగారు ఆభరణాలు ఉన్నాయి. అలాగే, ఎడమ చేతిలో వరి, మొక్కజొన్న కంకులు, జొన్నలు ఉన్నాయి. చెవులకు కమ్మలతో నిండుగా ఉండేలా విగ్రహాన్ని రూపొందించారు. అయితే ఇందులో బతుకమ్మ కనిపించలేదు.

గతంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం రాచరికపు పోకడలకు దగ్గరగా ఉందని పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆడబిడ్డను గుర్తు చేసేలా.. సాధారణ మహిళలా, పోరాట స్ఫూర్తిని తెలిపేలా కొత్త విగ్రహాన్ని రూపొందిస్తామని కూడా చెప్పారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచే ఆ దిశగా అడుగులు వేస్తూ వచ్చారు. కొత్త రూపంతో ఉన్న విగ్రహాన్ని సచివాలయంలోని ప్రాంగణంలో 20 అడుగుల ఎత్తులో ఆవిష్కరించనున్నారు. తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీర్చిదిద్దామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించుకుంది. డిసెంబర్ 9వ తేదీన లక్ష మంది మహిళలతో కలిసి విగ్రహావిష్కరణ చేయనుంది. విగ్రహావిష్కరణ కోసం ప్రతిపక్ష నేత కేసీఆర్ తో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కూడా ఆహ్వానించింది. వీరితో పాటు తెలంగాణలోని పలువురు కవులు, కళాకారులకు ఆహ్వానాలను పంపించింది. కొత్త విగ్రహం రూపొందించటంపై బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ ఆత్మగా భావించే బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించటమా అని ప్రశ్నిస్తోంది. తెలంగాణ తల్లిని పేదగా చూపెట్టాలనే ప్రయత్నం తెలంగాణ ప్రజలను అవమానించడమే అని అంటోంది. ఎవరితోనూ సంప్రదించకుండా సీఎం రేవంత్ రెడ్డి%ొ% తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చే ఒక దుస్సాహసం చేస్తున్నాడని ఆక్షేపిస్తోంది.

## ఒకరిపై ఒకరు కాల్పులు.. ఉదంపూర్‌లో ఇద్దరు పోలీసులు మృతి..!



**హైదరాబాద్:** జమ్మూకశ్మీర్‌లోని ఉదంపూర్‌లో ఇద్దరు పోలీసులను కాల్చివేశారు. ఈ ఘటనలో మరో పోలీస్ గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆదివారం ఉదంపూర్ జిల్లా కేంద్రంలోని కాళీమాత ఆలయం వెలుపల పోలీస్ వ్యాన్‌లో బుల్లెట్ గాయాలతో మృతి చెందిన పోలీసుల మృతదేహాలు కనిపించాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు బృందం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు.ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకోవడంతోనే ఇద్దరు మరణించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఇద్దరి మధ్య కలహాలే కారణమని అనుమానిస్తున్నారు. రహమ్‌బాల్ ప్రాంతంలో వాగ్వాదం జరిగిందని.. ఆ తర్వాత ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకోవడం ఇద్దరు మృతి చెందారని.. మరొకరు గాయపడ్డారని ఎస్ఎస్పీ అమోద్ నాగ్‌పురే పేర్కొన్నారు. డిపార్ట్‌మెంట్ వాహనంలో సోపోర్‌లోని ఎస్‌టీసీ తల్వారాకు వెళుండగా ఈ ఘటన జరిగిందన్నారు. ఈ ఘటన వెనుక నిజానిజాలను తెలుసుకునేందుకు విచారణ జరుపుతున్నట్లు వివరించారు. ప్రాథమిక విచారణలో %ూఖ%-47 రైఫిల్ ఉపయోగించినట్లు తేలింది. గాయపడ్డ వ్యక్తి సురక్షితంగా ఉన్నారని.. పోస్టుమార్టం కోసం ఉదంపూర్ జీఎంసీకి తరలించినట్లు చెప్పారు.

## డిపాజిట్‌పై పన్ను విధించినందుకు.. బ్యాంక్ మేనేజర్‌ను కొట్టిన వ్యక్తి



**అహ్మదాబాద్:** ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై పన్ను విధించి మినహాయించినందుకు బ్యాంక్ మేనేజర్‌పై ఒక వ్యక్తి ఆగ్రహం వ్యక్తం చేశాడు. వారి మధ్య వాగ్వాదం ఘర్షణకు దారితీసింది. దీంతో బ్యాంక్ మేనేజర్‌ను అతడు కొట్టాడు. అతడి తల్లితో పాటు అక్కడున్న వారు వారిని విడిపించేందుకు ప్రయత్నించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం వస్త్రాపూర్ ప్రాంతంలోని యూనియన్ బ్యాంక్ బ్రాంచ్‌కు కస్టమర్ జైమన్ రావల్ వెళ్లాడు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై పెరిగిన పన్ను మినహాయింపుపై ఆగ్రహం చెందాడు. దీని గురించి బ్యాంక్ మేనేజర్, అతడి మధ్య వాగ్వాదం జరిగింది. ఇది తీవ్ర ఘర్షణకు దారితీసింది. దీంతో వారిద్దరూ ఒకరినొకరు చొక్కా కాలర్ పట్టుకుకున్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగి తలపై జైమన్ రావల్ కొట్టాడు.
కాగా, తన కుమారుడ్ని నిలువరించేందుకు అతడి తల్లి ప్రయత్నించింది. అలాగే బ్యాంకులోని మిగతా సిబ్బంది కూడా కస్టమర్ జైమన్ రావల్‌ను ప్రతిఘటించేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో మరో బ్యాంకు సిబ్బందితో కూడా అతడు ఘర్షణపడ్డాడు.మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ బ్యాంకులోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది

## రోడ్డుప్రమాదంలో ఇద్దరు మృతి.. మరొకరి పరిస్థితి విషమం





**భద్రాద్రి, కొత్తగూడెం :** తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. జిల్లాలోని అశ్వారావుపేట సమీపంలో లారీ , ద్విచక్రవాహనం ఢీకొనగా ఏలూరు జిల్లాకు చెందిన ఇద్దరు మనోజ్(27), వెంకటేశ్వర రావు(58) ఇద్దరు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడడంతో అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.లారీ డ్రైవర్‌ను అశ్వారావుపేట పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.
కేసు నమోదు చేసుకుని దరా ్యప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

## చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై ఫిర్యాదు



**అమరావతి :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డిపై టీడీపీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీడీపీ నాయకుడు బుద్ధా వెంకన్న ఆధ్వర్యంలో విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబును కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వెంకన్న మీడియాతో మాట్లాడుతూ విజయసాయి రెడ్డి గ్యాంగ్ రేషన్ బియ్యాన్ని ఇతర దేశాలకు తరలించి వేలాది కోట్లను సంపాదించుకునేందుకు కాకినాడ పోర్టును బలవంతంగా లాక్కున్నారని ఆరోపించారు. పోర్టు బాధితుడు ఫిర్యాదు చేస్తే కులాన్ని అంటగడతారా అంటూ ప్రశ్నించారు. 2019-24 వరకు వైసీపీ నాయకుల దారుణాలు కోకొల్లలని ఆరోపించారు.కాకినాడ పోర్టు వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకే మైండ్ గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. చంద్రబాబుపై ఇష్టమున్నట్లు వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఎంపీ విజయసాయి రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఈ నెల 17న ఏపీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన



**అమరావతి :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17న ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. గుంటూరులోని మంగళగిరి ఎయిమ్స్ వైద్యకళాశాల స్నాతకోత్సవానికి ఆమె రానున్నారు. రాష్ట్రపతి రాక సందర్భంగా జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎయిమ్స్‌లో సంబంధిత వైద్యాధికారులతో పాటు నగరపాలక, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.రాష్ట్రపతి మంగళగిరికి చేరుకుని ఎయిమ్స్‌లోకి వచ్చే మార్గం, తిరిగి వెళ్లే మార్గంలో అధికారికంగా చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను సంబంధిత అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్రపతి పాల్గొనే సదస్సు ప్రధాన ఆడిటోరియాన్ని పరిశీలించి కార్యక్రమంలో పాల్గొనే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు .
కార్యక్రమానికి అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్ఈడీలను ముందుగానే ఏర్పాటే చేసి వాటి పనితీరును సరి చూసుకోవాలని ఆదేశించారు. వీఐపీలు, అధికారులు, ప్రముఖుల వాహన పార్కింగ్ ఏర్పాట్లపై సూచనలు చేశారు.

## కాంగ్రెస్ మాత విగ్రహాన్ని సెక్రటేరియట్‌లో కాదు.. గాంధీభవన్‌లో పెట్టుకోండి.. సీఎం రేవంత్‌పై జగదీశ్ రెడ్డి ధ్వజం



**హైదరాబాద్:** నిత్యం కేసీఆర్ నామస్మరణ చేస్తున్నదే సీఎం రేవంత్ రెడ్డి అని జగదీశ్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రజల మనసుల్లో ఉన్నారని తెలిపారు. నరసింహస్వామిలాగా ఎప్పుడూ కేసీఆర్ బయటకు వస్తారో అని రేవంత్ రెడ్డి భయపడుతున్నారని పేర్కొన్నారు. నల్గొండలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి రూపు రేఖలు మార్చడంపైనా విమర్శలు గుప్పించారు. అది తెలంగాణ తల్లి విగ్రహం కాదని.. కాంగ్రెస్ మాత విగ్రహమని అన్నారు. కాంగ్రెస్ మాత విగ్రహాన్ని సెక్రటేరియట్‌లో పెట్టడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. కావాలంటే ఆ విగ్రహాన్ని గాంధీ భవన్‌లో పెట్టుకోవాలని సూచించారు.దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వెనుకబడిందని జగదీశ్ రెడ్డి తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో జిల్లాను సస్యశ్యామలం చేసినందుకు గర్వపడుతున్నానని అన్నారు. 2014లో ఉన్న 7వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని 24వేల మెగావాట్లకు పెంచిన ఘనత కేసీఆర్‌దే అని కొనియాడారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను అడ్డుకుంటామని ఆనాడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రగల్భాలు పలికారని గుర్తుచేశారు. నిన్న జరిగిన ఆ ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని ఎక్కడ అడ్డుకుంటాడో అని భయపడ్డానని తెలిపారు. పవర్ ప్లాంట్‌ను అడ్డుకోనందుకు కోమటిరెడ్డికి ధన్యవాదాలు అని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీ, బ్రాహ్మణవెల్లంల లకు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే నిధులు మంజూరు చేసినట్లు జగదీశ్ రెడ్డి తెలిపారు. .కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలకు ఏం లాభం జరగలేదని.. మంత్రుల జేబులు మాత్రం నిండాయని జగదీశ్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో 5 లక్షలకు పైగా బోరుబావులు ఉన్నాయని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన ఉచిత కరెంటుతో అధికంగా లాభపడ్డది నల్లగొండ జిల్లానే అని చెప్పారు. అదే కాంగ్రెస్ ఏడాది కాలంలో రైతుబంధు, బీమా, రుణమాఫీలో నల్గొండ తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. రాష్ట్రంలో రైతులకు ఎగ్గొట్టింది 30 వేల కోట్లు అయితే.. ఇచ్చింది కేవలం 12 వేల కోట్లు మాత్రమే అని తెలిపారు. ఎక్కడా పూర్తిగా రుణమాఫీ జరగలేదని అన్నారు. దీన్ని లెక్కలతో సహా బయటపెడతానని స్పష్టం చేశారు. నల్గొండలో సీఎం పర్యటనలో మూడు బూతులు ఆరు ఏతులు తప్పా ఇంకోటి లేదని జగదీశ్ రెడ్డి ఎద్దేవా చేశారు. తమ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గతేడాది ట్రయల్ రన్ చేసిన దాన్నే.. సీఎం రేవంత్ రెడ్డి నిన్న మళ్లీ ట్రయల్ రన్ చేశారని తెలిపారు.కేసీఆర్ హయాంలో చేపట్టి పూర్తికావచ్చిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, మెడికల్ కాలేజీ, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. తాము శంకుస్థాపన చేసిన పథకాలనే కాంగ్రెస్ నాయకులు ఓపెన్ చేస్తున్నారని జగదీశ్ రెడ్డి తెలిపారు. కొత్తగా ఒక్క పని చేసే సత్తా కాంగ్రెస్ నాయకులకు లేదని అన్నారు. దమ్ముంటే శంకుస్థాపనలు చేసి.. పనులు పూర్తి చేయాలని సవాలు విసిరారు. దీనిపై మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వేటాడుతానని అన్నారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని తెలిపారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ నాయకుల జేబులు మాత్రమే నిండాయని విమర్శించారు.

## ఏయే పండ్లను ఏయే ఆహారాలతో కలిపి తినాలో తెలుసా..?



**హైదరాబాద్:** మనం ఆరోగ్యంగా ఉండేందుకు పండ్లు ఎంతో దోహదపడతాయి. కొన్ని రకాల పండ్లు సీజన్లలోనే లభిస్తాయి. ఇక కొన్ని పండ్లు మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. అయితే ఏ పండు అయినా సరే మనకు వివిధ రకాల పోషకాలను అందిస్తుంది. మనకు కలిగే అనారోగ్య సమస్యలను నయం చేస్తుంది. ఈ క్రమంలోనే భిన్న రకాల పండ్లు మనకు విభిన్నమైన లాభాలను అందిస్తాయి. అయితే మీకు తెలుసా.. పండ్లను భిన్న రకాల ఆహారాలతో కలిపి తింటే ఇంకా ఎక్కువ ఫలితం ఉంటుంది. కొన్ని రకాల ఆహారాలు, పండ్ల కాంబినేషన్ మనకు ఎంతో మేలు చేస్తుంది. ఇక ఏయే పండ్లతో ఏయే ఆహారాలను కలిపి తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.యాపిల్..రోజుకు ఒక యాపిల్‌ను తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదన్న సంగతి తెలిసిందే. ఎందుకంటే యాపిల్ పండ్లలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే చాలా మంది రోగాల బారిన పడినప్పుడు యాపిల్ పండ్లను తినమని వైద్యులు సైతం చెబుతుంటారు. అయితే యాపిల్ పండ్లను తినే వారు వాటిని ఏవైనా నట్స్‌తో కలిపి తింటే ఇంకా మేలు చేస్తాయి. నట్స్‌ను 8 గంటలపాటు నీటిలో నానబెట్టాలి. తరువాత వాటిని యాపిల్స్‌తో కలిపి తినాలి. ఈ ఆహారాలను సాయంత్రం స్నాక్స్ సమయంలో తింటే ఎంతో మేలు చేస్తాయి. మనకు అధిక శక్తిని, పోషకాలను అందిస్తాయి. అయితే డయాబెటిస్ ఉన్నవారు మాత్రం ఈ ఆహారాలను తినే ముందు ఒకసారి డాక్టర్ సలహా పాటిస్తే మంచిది.పుచ్చకాయలు..ఇక పుచ్చకాయలను కూడా మనం ఇతర ఆహారాలతో కలిపి తింటే ఇంకా ఎక్కువ మేలు పొందవచ్చు. వేసవిలో మాత్రమే కాదు, మనకు పుచ్చకాయలు ఇప్పుడు ఎప్పుడు కావాలంటే అప్పుడు లభిస్తున్నాయి. కనుక పుచ్చకాయలను కూడా మనం కావాలనుకున్నప్పుడు తినవచ్చు. వీటిని రోజుకు ఒక కప్పు తింటే మంచిది. పుచ్చకాయలను పెరుగు లేదా నట్స్‌తో కలిపి తింటే మంచిది. ఇంకా ఎక్కువ ప్రయోజనాలను పొందవచ్చు. అలాగే ద్రాక్ష పండ్లను చీజ్ వంటి ఆహారాలతో కలిపి తింటే మంచిది. దీంతో మనకు ఎక్కువ పోషణ లభిస్తుంది. ఆరోగ్యంగా ఉంటాం.దానిమ్మ పండ్లు..మామిడి పండ్లు మనకు వేసవి సీజన్‌లోనే లభిస్తాయి. అయితే వీటిని చియా సీడ్స్ లేదా నట్స్‌తో కలిపి తినాలి. దీంతో ఎక్కువ ఫలితం కలుగుతుంది. అలాగే పియర్స్ పండ్లను చికెన్ వంటి ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాలతో కలిపి తింటే ఎంతో మేలు జరుగుతుంది. దీంతో అనేక పోషకాలను పొందవచ్చు. అదేవిధంగా దానిమ్మ పండ్లను అవకాడోలు లేదా వాల్ నట్స్‌తో కలిపి తింటే మేలు జరుగుతుంది. వాల్ నట్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే దానిమ్మ పండ్లలో ఉండే విటమిన్ సి కూడా రోగ నిరోధక శక్తిని పెంచేందుకు సహాయపడుతుంది.పైనాపిల్..మనకు ఈ సీజన్‌లో పైనాపిల్స్ అధికంగా లభిస్తాయి. ఇవి కూడా మనకు ఏడాది పొడవునా అందుబాటులోనే ఉంటాయి. అయితే ఈ పండ్లను చీజ్‌తో కలిపి తింటే మంచిది. దీంతో ఎక్కువ పోషణను పొందవచ్చు. ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా ఉంటారు. అలాగే అంజీర్ పండ్లు మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో లభిస్తాయి. వీటిని ఓట్‌మీల్ వంటి ఆహారంతో తింటే మంచిది. ఇలా పలు భిన్న రకాల పండ్లను భిన్న రకాల ఆహారాలతో కలిపి తింటే రెట్టింపు మొత్తంలో ప్రయోజనాలను పొందవచ్చు.

## ఇకపై ఏది వాగినా మూల్యం చెల్లించక తప్పదు.. విజయసాయి రెడ్డికి బుద్ధా వెంకన్న వార్నింగ్



**హైదరాబాద్:** వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న సూచించారు. సిగ్గు శరం ఏ మాత్రం ఉన్నా.. మనిషిగా మాట్లాడాలని హితవు పలికారు. వైసీపీ అధికారంలోకి వచ్చేసరికి చంద్రబాబు బతికి ఉంటే.. ఆయన్ను జైల్లో వేస్తాం అంటావా అని మండిపడ్డారు. బెదిరించి, బ్లాక్‌మెయిల్ చేస్తే భయపడిపోతామని అనుకుంటున్నావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ విజయవాడ పోలీసు కమిషరేట్ కార్యాలయంలో విజయసాయి రెడ్డిపై ఫిర్యాదు చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబును బెదిరించినందుకు విజయసాయి రెడ్డిని అరెస్టు చేయాలని పోలీసు కమిషనర్‌ను కోరామని తెలిపారు. విజయసాయి రెడ్డిపై చర్యలు తీసుకోవాలని.. లేదంటే తాను న్యాయస్థానానికి వెళ్లి అయినా పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. ఇక నుంచి విజయసాయి రెడ్డి ఏది వాగినా తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు.పరువు నష్టం దావా వేయడానికి అసలు విజయసాయి రెడ్డికి పరువు ఉందా అని బుద్ధా వెంకన్న ఎద్దేవా చేశారు. కాకినాడ పోర్టు అంశాన్ని పక్కదారి పట్టించేందుకు మైండ్ గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. బాధితులే ముందుకొచ్చి జగన్, వైసీపీ నాయకులపై కేసులు పెడుతున్నారని తెలిపారు. ఆ ఫిర్యాదుల మేరకు చట్టపరంగా చర్యలు తీసుకుంటే సహించలేక నోరు పారేసుకుంటున్నారని విమర్శించారు.కాకినాడ పోర్టును జగన్ బలవంతంగా లాక్కున్నారనేది వాస్తవం కాదా అని బుద్ధా వెంకన్న ప్రశ్నించారు. ఆదాయం వచ్చే ఆస్తులు ఎవరు అమ్మరని.. కేవీ దగ్గర అతి తక్కువ ధరకు భూమిని ఎలా తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. 2019-24 మధ్యకాలంలో వైసీపీ నాయకులు చేసిన దాడులు, దారుణాలు అన్నీ ఇన్నీ కావని అన్నారు. వైసీపీ నాయకుల అరాచకాలపై ఎంతోమంది బాధితులు ఇప్పుడు పోలీసులు, కలెక్టర్లకు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. కేవీ రావు కూడా ఇదేవిధంగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. దానికి కులాన్ని అంటగడతారా అని మండిపడ్డారు.కాకినాడ సెజ్ భూముల విషయంలో జగన్ తప్పు చేయ లేదని నిరూపించే దమ్ము ఉందా అని విజయసాయి రెడ్డిని బుద్ధా వెంకన్న ప్రశ్నించారు. వైసీపీ తప్పులు, పాపాలను ఎత్తి చూపితే కులం పేరుతో కుట్రలు చేస్తారా అని మండిపడ్డారు.

## చేనేత కార్మికులకు శుభవార్త.. త్వరలో అకౌంట్లలోకి డబ్బులు! 7 ముఖ్యమైన అంశాలు



**హైదరాబాద్:** సెప్టెంబరు 9న హైదరాబాద్‌లో జాతీయ చేనేత సాంకేతిక సంస్థ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. దీంతో నేతన్నలు ఆశగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు సీఎం ఆదేశాలతో అధికారులు కదిలారు. చేనేత శాఖ రుణమాఫీపై కసరత్తు చేపట్టింది. దీనికి సంబంధించిన 7 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.1.నేతన్నలకు రుణమాఫీ అమలుకు రూ.58 కోట్లు అవసరమని ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు చేనేత శాఖ ప్రతిపాదనలు రూపొందించి నిధుల విడుదల కోసం ఆర్థికశాఖకు దస్త్రం పంపింది.2.గత ప్రభుత్వం 2017 మార్చి 31 వరకు రుణమాఫీ అమలు చేసింది. దీంతో 2017 ఏప్రిల్ నుంచి 2024 మార్చి 31 వరకు ఉన్న రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. 3.తెలంగాణలోని బ్యాంకులు, చేనేత కార్మికులు, సంఘాలు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల సమాచారాన్ని.. జిల్లాల నుంచి ప్రభుత్వం సేకరించింది.4.ఆ వివరాల ప్రకారం.. 7,250 మంది కార్మికులకు రూ.40.10 కోట్ల వ్యక్తిగత రుణాలు, 91 చేనేత సహకార సంఘాలపై రూ.18 కోట్ల మేరకు అప్పులున్నట్లు తేలింది.5.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో.. రుణ మాఫీకి రూ.58.10 కోట్లు అవసరమని చేనేత శాఖ ప్రతిపాదనలు పంపింది. కార్మికులు, సంఘాల వారీగా రుణ జాబితాను ఆర్థికశాఖకు అందజే సింది.6.ఆర్థిక శాఖ నుంచి ఆమోదం లభిస్తే.. రుణమాఫీ ప్రక్రియను చేపట్టేందుకు చేనేత శాఖ సిద్ధంగా ఉంది.7.చేనేత రుణమాఫీ కార్యక్రమాన్ని కార్మికులతో భారీఎత్తున నిర్వహి ంచాలని రేవంత్ సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ కార్యక్ర మంలోనే రేవంత్ రుణ మాఫీ నిధులను విడుదల చేస్తారని సమాచాం.తెలంగాణలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది చేనేత రంగంలో జీవనోపాధి పొందుతున్నారని.. అధికారులు చెబుతున్నారు. కారణంగా..ఎదుర్కొంటున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ అందించడమే లక్ష్యం, టీఫైబర్ సేవలు ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్:**రాష్ట్రంలో ఇంటర్నెట్ సేవలను విస్తరించేందుకు టీ-ఫైబర్ రెడీ అయ్యింది. ఇంటింటికీ ఇంటర్నెట్ అందించాలనే లక్ష్యంతో టీఫైబర్ సేవలను మంత్రి శ్రీధర్ బాబు ఆదివారం ప్రారంభించారు. దీంతో తక్కువ ధరకే ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్ లో నిర్వహించిన ప్రజా విజయోత్సవాల్లో ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. టీఫైబర్ ద్వారా టీవీ, మొబైల్, కంప్యూటర్ వినియోగించవచ్చని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సేవలను మరింత విస్తరిస్తామన్నారు. దీంతోపాటు మీసేవ మొబైల్ యాప్‌ను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ యాప్ లో కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. రైతులకు రుణమాఫీ, బోనస్ కోసం యాప్ ప్రారంభించినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో టీ ఫైబర్ సేవలను ఇవాళ ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల్లో కేవలం రూ.300కే ఇంటర్నెట్ కనెక్షన్ అందించనున్నట్లు తెలుస్తోంది. దశల వారీగా ఇంటర్నెట్ సేవలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించనున్నారు. టీ ఫైబర్ ఇంటర్నెట్ వైఫై కనెక్షన్ మాదిరిగా పనిచేస్తుంది. ఈ కనెక్షన్ తీసుకుంటే టీవీతో పాటు ఫోన్, ఓటీటీలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తారు. టీఫైబర్ తొలిదశంలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 గ్రామ పంచాయతీల్లో అమలు చేయనున్నారు. అనంతరం ఇతర గ్రామాలకు విస్తరించనున్నారు.రూ.300 లకే ఇంటర్నెట్ సేవలు! దేశంలోని అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం భారత్ నెట్ పేరిట ఓ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి రూ.2,500 కోట్లు అందించింది. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు ఫైబర్ నెట్ కనెక్షన్ అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు టీ ఫైబర్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. టీఫైబర్ ద్వారా కేవలం రూ. 300 లకే ఇంటర్నెట్ సౌకర్యం కల్పించనున్నట్లు సమాచారం. రేట్లపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ ఫైబర్ కనెక్షన్ తీసుకుంటే టీవీని కంప్యూటర్ గా ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది.



30 వేల ప్రభుత్వ సంస్థల అనుసంధానం20 ఎంబీపీఎస్ స్పీడ్ తో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించనున్నారు. దీంతోపాటు గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లకు సైతం ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులోకి రానుంది. గ్రామాల్లో సీసీటీవీలు ఏర్పాటు చేసి ఫైబర్ నెట్ తో అనుసంధానం చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సీసీకెమెరాలను వారి పరిధిలోని పోలీస్ స్టేషన్ లోని కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించనున్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందించడమే టీ ఫైబర్ లక్ష్యమని ఆ సంస్థ ఎండీ వేణు ప్రసాద్ తెలిపారు. ఇప్పటికే 94 మండలాలు, 2,096 గ్రామ పంచాయతీల్లో టీఫైబర్ సేవలు అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు తొలిదశలో భాగంగా 30 వేల తెలిపారు.

# కరీంనగర్ ఎస్‌యూలో జాబ్ మేళాకు విశేష స్పందన.. 427 మందికి ఉద్యోగాలు

**హైదరాబాద్:**శాతవాహన యూనివర్సిటీ ఏర్పడి 16 ఏళ్లు అవుతుంది. యూనివర్సిటీ ఏర్పడ్డాక తొలిసారి నిర్వహించిన జాబ్ మేళాకు మంచి స్పందన లభించింది. మెగా జాబ్ మేళాను రిటైర్డ్ వీసీ చిరంజీవులు ప్రారంభించారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన జాబ్ మేళాకు భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు.డిగ్రీ, బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులతోపాటు.. పీజీ, ఎంటెక్ చేస్తున్న విద్యార్థులు హాజరయ్యారు. 2,659 మంది హాజరు కాగా.. హెచ్ఆర్ కంపెనీ ఆధ్వర్యంలో 50 కంపెనీలు పాల్గొని 427 మందిని ఎంపిక చేసుకున్నాయి. మరో 845 మందిని షార్ట్ లిస్ట్ చేశారు.త్వరలో మరో జాబ్ మేళా..యూనివర్సిటీలో తొలిసారి ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాకు మంచి స్పందన లభించిందని.. త్వరలోనే మరో జాబ్ మేళా నిర్వహిస్తామని ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ చెప్పారు. ఏటా రెండు మూడు జాబ్ మేళాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని వివరించారు.జాబ్ మేళాలో అధిక సంఖ్యలో విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యేలా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ



కార్యక్రమం ప్రారంభించామని చెప్పారు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారితో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. విశ్వవిద్యాలయంలో లా కోర్స్ తోపాటు.. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించే కోర్సులు ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు.ప్రముఖ కంపెనీలు..శాతవాహన విశ్వవిద్యాలయం లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో.. జెన్ ఫ్యాక్ట్, కాగ్నిజెంట్, టెలి పెర్ఫార్మెన్స్, సదర్ ల్యాండ్, ఎమ్మెస్ ఎన్ లాబరేటరీ ల్యాబ్స్, అపోలో ఫార్మసీ, ఎంఆర్ఎఫ్ టైర్స్, హెచ్‌డీబీ ఫైనాన్స్ సర్వీసెస్, ఐడీబీఐ, యాక్సిస్ బ్యాంక్, ఎయిర్టెల్ బ్యాంక్ లిమిటెడ్, పార్లే అగ్రో ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ లైఫ్ ఇండస్ట్రీస్ లాంటి కంపెనీలు పాల్గొన్నాయి. యూనివర్సిటీలో మెగా జాబ్ మేళా నిర్వహించడం పట్ల విద్యార్థులతో పాటు పేరెంట్స్ హర్షం

# ఐఐసీటీ హైదరాబాద్ లో 31 ఖాళీలు రూ. లక్షకుపైగా జీతం

**హైదరాబాద్:**ట్కదరాబాద్ లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ కాంట్రాక్ట్ పద్ధతిలో 31 పోస్టులను భర్తీ చేయనున్నారు. మొత్తం 31 సైంటిస్ట్ పోస్టులు ఉన్నాయి. అర్హులైన వారి నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇందుకు సంబంధించిన గడువు కూడా దగ్గరపడింది. ఆర్గానిక్ కెమిస్ట్రీ, అగ్రో కెమిస్ట్రీ, ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీ, సైన్స్ అండ్ టెక్నాలజీ, అర్గానిక్ కోటింగ్, పాలిమర్స్, కెమికల్ బయాలజీతో పాటు డిజైన్ ఇంజినీరింగ్ విభాగాల్లో ఈ ఖాళీలు ఉన్నాయి. ఎంపికైన వారికి నెలకు రూ. 1,34,907 జీతం చెల్లిస్తారు. అభ్యర్థుల వయసు 32 ఏళ్ల లోపు ఉండాలి.ముఖ్య వివరాలు :ఉద్యోగ ప్రకటన - ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, హైదరాబాద్.ఉద్యోగాలు - సైంటిస్ట్‌మొత్తం ఖాళీలు - 31కాంట్రాక్ట్ పద్ధతిలో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు.అర్హతలు - అప్లికేషన్ చేసుకునే అభ్యర్థులు ఆయా విభాగాల్లో ఎంఈ, ఎంటెక్, పీహెచ్డీ చేసి ఉండాలి. అంతేకాకుండా పని చేసిన అనుభవం ఉండాలి.
దరఖాస్తు విధానం - ఆన్ లైన్ లో చేసుకోవాలి.దరఖాస్తులకు చివరి తేదీ - 09, డిసెంబర్ 2024.ఆఫ్ లైన్ లో అప్లికేషన్లను స్వీకరించరు.ఫీజు చెల్లించే లింక్ ఎంపిక విధానం - అభ్యర్థుల షార్ట్ లిస్టింగ్ తర్వాత ఇంటర్వ్యూ ఆధారంగా తుది జాబితాను ప్రకటిస్తారు. దరఖాస్తు రుసుం కింద రూ.500 చెల్లించాలి.అప్లికేషన్ లింక్ అధికారిక వెబ్




సైట్%వరంగల్ నిట్ లో 56 ఖాళీలు:నాన్ టీచింగ్ ఖాళీల భర్తీకి వరంగల్‌లోని 'నిట్'ఉద్యోగ ప్రకటన జారీ చేసింది. మొత్తం 56 ఉద్యోగాలను భర్తీ చేయనుంది. ఇందులో అత్యధికంగా ఆఫీస్ అటెండెంట్, ల్యాబ్ అసిస్టెంట్ ఖాళీలు ఉన్నాయి. డైరెక్ట్, డిప్యూటేషన్ ప్రాతిపదికన ఈ పోస్టులను రిక్రూట్ చేయనున్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. లింక్ పై క్లిక్ చేసి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు.ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు జనరల్ అభ్యర్థులు రూ. 1000 చెల్లించాలి. కొన్ని పోస్టులకు అయితే రూ. 500గా నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ, మహిళా అభ్యర్థులకు అయితే ఎలాంటి ఫీజు లేదు. గ్రూప్ ఏ, బీ, సీ కేటగిరీలుగా పోస్టులున్నాయి.జనవరి 7 చివరి తేదీఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలి. నవంబర్ 30వ తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ గడువు జనవరి 07, 2025వ తేదీతో పూర్తి అవుతుంది.

# జగిత్యాల జిల్లాలో కల్తీ పాల బాగోతం

**హైదరాబాద్:**జగిత్యాల జిల్లాలో కల్తీ ఆహార పదార్థాలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇటీవల ఓ హోటల్ లో ఇడ్లీ లో జెర్రిరాగ తాజాగా కల్తీ పాలు వెలుగులోకి వచ్చింది. జగిత్యాల బృందావనం కాలనీలో కర్బూజ లావణ్య కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలు కావడంతో ఏ డాక్టర్ వద్దకు వెళ్ళిన నయం కాలేదు. వాడే పాల వల్ల అలా అవుతుందని అనుమానించారు.అందుకు అనుగుణంగా పాలు డెటాల్ వాసన రావడంతోపాటు పాల అడుగుబాగంలో పిండిలా



ఉండడంతో పాలు పోసే మేడిపల్లి మండలం వెంకట్రావుపేట్ కు చెందిన మైదం మల్లయ్య ను నిలదీశారు. పాలు పగిలిపోకుండా ఉండేందుకు బేగింగ్ సోడా కలిపానని స్పష్టం చేశాడు. వెంటనే స్థానికులు ఆయన పోసే పాలను టెస్ట్ చేయడంతో పది శాతం పాలు కూడా లేవని తేలింది. మల్లయ్యను పట్టుకుని పోలీసులకు అప్పగించగా పాలను మున్సిపల్ అధికారులు సీజ్ చేసి ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు.తనిఖీలు చేసి కేసు నమోదు.

# బీజేపీ తీరు దేశాన్ని ఇబ్బందుల్లో పడేసేలా ఉంది : శశిథరూర్



**హైదరాబాద్:**అమెరికా ప్రధాని మోదీని, వ్యాపారవేత్త గౌతమ్ అదానీని లక్ష్యంగా చేసుకుని భారత్‌ను అస్థిరపరిచేందుకు ప్రయత్ని స్తోం దని బీజేపీ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ స్పందించారు. అమెరికాపై బీజేపీ చేసిన ఆరోపణలు ఆ పార్టీ నేతల కుటిల మనస్తత్వాలను తెలి యజేస్తున్నాయని ఆయన విమర్శించారు. బీజేపీ ప్రవర్తన భారత్‌కు ఇబ్బందికరంగా మారే ప్రమాదం ఉందన్నారు.బీజేపీకి ప్రజాస్వామ్యం, దౌత్యం అంటే ఏమిటో అర్థం కావడ ంలేదనే సంగతి స్పష్టమవుతోందని, వారు పూర్తిగా చిల్లర రాజకీయాల్లో కూరుకుపోయారని శశిథరూర్ మండిపడ్డారు. బీజేపీ నేతల దగ్గర ఇతర దేశాలతో సత్సంబంధాలను కొనసాగించే లక్షణాలు లేవని విమర్శించారు. బీజేపీ నేతలు తమ బాధ్యతలను విస్మరిస్తున్నారని, కీలక దేశాలతో బీజేపీ అనుసరిస్తున్న వైఖరి మన దేశానికి ఇబ్బందికరమని చెప్పారు.భారత దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు అమెరికాలోని కొన్ని శక్తులు కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీతో కుమ్మక్కయ్యాయని ఇటీవల బీజేపీ ఆరోపించింది. దీనిపై అమెరికా రాయబార కార్యాలయం స్పందిస్తూ.. బీజేపీ నుంచి ఇలాంటి ఆరోపణలు రావడం శోచనీయమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా మీడియా స్వేచ్ఛగా తమ దేశం మారుపేరుగా ఉందని తెలిపింది.

# ప్రతిపక్షాలు ప్రజాతీర్పును స్వాగతించాలి : ఏక్‌నాథ్ షిండే



**హైదరాబాద్:**మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి గెలుపుపై ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తుండటాన్ని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే స్పందించారు. ఓడినప్పుడల్లా ఈవీఎం లను తప్పుపట్టడం వారికి అలవాటుగా మారి ందని విమర్శించారు. మహారాష్ట్ర ప్రజలు ఇచ్చిన స్పష్టమైన మెజారిటీని ప్రతిపక్షాలు స్వాగ తించాలని ఆయన సూచించారు.గడిచిన రెం డేళ్ల మహాయుతి కూటమి పాలనలో ఎన్నో పనులు చేశామని, ఎన్నో సంక్షేమ పథకాలను అ మలు చేశామని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. దాని ఫలితమే ఈ ఎన్నికల్లో తమ విజయమని అన్నారు. ఇటీవల మహారాష్ట్రతోపాటు జార?ండ్ అసెంబ్లీకి, వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కూడా ఎన్నికలు జరిగాయని, అక్కడ వాళ్లే (ప్రతిపక్షాలు) గెలిచారని, కాబట్టి అక్కడ ఈవీఎంలు బాగున్నట్లని షిండే విమర్శించారు.లోక్‌సభ ఎన్నికల్లో తమకు 43.55 శాతం ఓట్లు రాగా, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమికి 43.71 శాతం ఓట్లు పోలయ్యాయని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. కేవలం 0.16 శాతం ఓట్ల తేడావల్ల వాళ్లు 31 స్థానాల్లో గెలిస్తే.. తాము 17 స్థానాల్లో మాత్రమే గెలిచామని తెలిపారు. అప్పుడు వాళ్లు ఈవీఎంలపై ఎందుకు వ్యతిరేకత వ్యక్తం చేయలేదని ప్రశ్నించారు. ఈవీఎంల స్కామ్‌ను సాకుగా చూపి ఆదివారం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయలేదని, కానీ ఇవాళ చేశారని, అంటే ఒకరోజులో ఈవీఎంల స్కామ్ ముగిసిపోయిందా..? అని ఆయన నిలదీశారు.

# రైతుల 'ఛలో ఢిల్లీ' ఉద్రిక్తం.. లాఠీ చార్జ్, టియర్‌గ్యాస్ ప్రయోగం



**హైదరాబాద్:**రైతుల 'ఢిల్లీ చలో' ఆందోళన కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. తమ సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు బార్డర్ నుంచి ర్యాలీగా ఢిల్లీలోకి ప్రవేశించేందుకు ప్రయత్ని ంచిన రైతు లను పోలీసులు అడ్డుకు న్నారు. ఆందో ళనకారులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. లాఠీ చార్జ్ చేశారు.అయితే తమ ఢిల్లీ ఛలో యాత్రకు ముందే పోలీసుల అను మతి తీసుకున్నామని, ముందుగా అనుమతి ఇచ్చి,
ఇప్పుడు అడ్డుకుంటున్నారని రైతులు ఆరో పిస్తున్నారు. కాగా ఢిల్లీ ఛలో ర్యాలీలో భాగంగా ఢిల్లీలోకి 101 మంది రైతులం వస్తామని అనువ ుతి తీసుకున్నారని, ఆ 101 మంది జాబితా ప్రకారం అనుమతి ఉన్న రైతులనే లోపలికి అనువ ుతిస్తామని పోలీసులు చెబుతున్నారు. అందరూ గుంపుగా వస్తే అనుమతించేది లేదని తెగేసి చెప్పారు.

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ.. సర్వదర్శనానికి 13 గంటల సమయం



**అమరావతి :** తిరుమలలోభక్తుల రద్దీ పెరిగింది. వారంతపు సెలవు దినం కావడంతో కొండపై భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 24 కంపార్టుమెంట్లు నిండి పోయాయి. టోకెన్లు లేని భక్తులకు 13 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని వివరించారు. నిన్న స్వామివారిని 78,569 మంది దర్శించుకోగా 28,193 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ.3.54 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.ఈనెల 12న తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి
తిరుమలలో పవిత్రమైన కార్తీక మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగలలో ఒకటైన చక్రతీర్థ ముక్కోటిని డిసెంబర్ 12న నిర్వహించనున్నారు.

# మహారాష్ట్ర స్పీకర్ పదవికి బీజేపీ నేత రాహుల్ నర్వేకర్ నామినేషన్..

**హైదరాబాద్:**మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పదవికి బీజేపీ నేత రాహుల్ నర్వేకర్ నామినేషన్ దాఖలు చేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్న వీస్, ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర´శేఖర్ బవాంకులే, చంద్రకాంత్ పాటిల్ సమక్షం లో నర్వేకర్ రిటర్నింగ్ అధికారికి తన నామి నేషన్ పత్రాలను సమర్పించారు.షెడ్యూల్ ప్రకారం మహారాష్ట్ర అసెంబ్లీలో రేపు స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. రేపు మధ్యాహ్నం స్పీకర్ ఎన్నిక జరిగే అవకాశం ఉంది. కాగా ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీలతో కూడిన మహాయుతి కూటమి విజయం సాధించింది.



## ఫ్యాషన్ షో అదుర్స్

**ఆమె రన్.. అదిరెన్**



మహిళల్లో వచ్చే కేన్సర్లు చాలా వరకు నయం చేయగలిగేనని క్యూర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, అపోలో కేన్సర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో కేన్సర్‌పై అవగాహన కల్పిస్తూ 'మైరా' పేరిట ఓ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సమాజంలో మహిళల విశిష్ట పాత్ర నేపథ్యంగా నిర్వహించిన కార్యక్రమంలో కేన్సర్‌ను జయించిన పిల్లలతో సెలబ్రిటీలు ర్యాంప్‌వాక్ చేశారు. కార్యక్రమంలో ఐటీ సెక్రటరీ జయేశ్‌రంజన్, డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి, గగన్ నారంగ్, పుల్లెల గోపీచంద్, మాజీ మంత్రి డీకే అరుణ, శిఖా గోయల్, సినీనటి ప్రగ్యా జైస్వాల్, మధుశాలిని, పద్మశ్రీ అవార్డు గ్రహీత దీపారెడ్డి పాల్గొన్నారు.

ఆమె రన్.. అదిరెన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా వేదికగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో 5కే, 2కే రన్‌ను నిర్వహించారు. మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, షీ టీమ్స్ ఐజీ స్వాతిలక్రా తదితరులు జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఉమెన్స్ డే సందర్భంగా తొలిసారి ఓ మహిళను లా అండ్ ఆర్డర్‌లో ఎస్‌హెచ్‌ఓగా నియమిస్తామని తెలిపారు. పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభమైన రన్ ట్యాంక్‌బండ్ పైనున్న లేపాక్షి వరకు సాగి తిరిగి పీపుల్స్ ప్లాజాకు చేరింది. రన్‌లో కళాశాలల విద్యార్థినులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆ గ్రామం.. కోట్ల ఏళ్లుగా సజీవం

**బిర్లా సైన్స్‌సెంటర్‌లోని రాక్షసబల్లి శిలాజం డైనోసార్ల ఆనవాళ్ల నుంచి రాజవంశాల జాడలదాకా.. మంచిర్యాల జిల్లాలోని రాజారాం గ్రామ ప్రత్యేకతలెన్నో..**

ఆ ప్రాంతంలో.. కోట్ల ఏళ్ల క్రితం డైనోసార్లు వేటాడాయి.. లక్షల ఏళ్ల నాడు రకరకాల జీవజాతులు విహరించాయి.. వేల ఏళ్ల నాడు ఆది మానవుల సమూహాలు మసిలాయి.. వందల ఏళ్ల కింద వివిధ సామ్రాజ్యాల పాలనలో కళాసృష్టి కొత్తపుంతలు తొక్కింది.. ఒకేచోట కోట్ల ఏళ్ల జీవ పరిణామక్రమం జాడలు పదిలంగా ఉండటం అద్భుతం. ఆ ప్రాంతమే.. మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలంలోని రాజారాం గ్రామం.

**చాళుక్యుల హయాంలో రూపొందిన భారీ శిల్పం**

హైదరాబాద్ ఆదర్శనగర్‌లోని బిర్లా సైన్స్ సెంటర్‌కు వెళ్తే.. ఓ భారీ





రాక్షసబల్లి అస్థి పంజరం కనిపిస్తుంది. దాదాపు 16 కోట్ల ఏళ్లకిందటి ఆ డైనోసార్ శిలాజాన్ని రాజారాం గ్రామ శివార్లలోని అడవిలోనే గుర్తించారు. 1970%--%1988 ఏళ్ల మధ్య జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) శాస్త్రవేత్త యాదగిరి ఈ ప్రాంతంలో పరిశోధనలు చేశారు. ఆ సమయంలో 'కోటసారస్'గా పిలిచే డైనోసార్ల శిలాజాలను గుర్తించారు. వాటన్నింటినీ ఒకచోటికి చేర్చి పూర్తిస్థాయి రాక్షస బల్లి అస్థిపంజరానికి రూపమిచ్చారు. ఆ తర్వాత దండకోసారస్ థెరోపాడ్ జాతి రాక్షసబల్లి శిలాజాలను కూడా ఈ అడవిలో గుర్తించారు.

**చేప శిలాజం**

డైనోసార్ల తదుపరి కాలానికి చెందిన కొన్నిరకాల చేపజాతుల శిలాజాలను కూడా రాజారాం అటవీ ప్రాంతంలో గుర్తించారు. ప్రస్తుతం అవి కరీంనగర్ పురావస్తు పరిశోధనశాలలో ఉన్నాయి. ఆరున్నర కోట్ల ఏళ్లనాటి వృక్షాల శిలాజాలు కూడా ఈ అడవిలో గుర్తించారు.

**ఆదిమానవుల పనిముట్లు**

తర్వాత మానవ పరిణామక్రమానికి సంబంధించిన జాడలు ఈ ఊరి చుట్టూ లభించాయి. వివిధ కాలాలకు చెందిన ఆదిమానవులు వినియోగించిన రాతి పనిముట్లు పెద్ద సంఖ్యలో దొరికాయి.

**శాతవాహనకాలం నాటి ఇటుకలు**

రాజారాం నుంచి వేమనపల్లి వెళ్లేదారిలో ప్రభుత్వ పాఠశాల పక్కన ఉన్న పొలాల్లో.. శాతవాహన కాలానికి చెందిన కాల్చిన రాతి ఇటుకలు, మట్టి పాత్రలు వెలుగుచూశాయి. అవి రెండో శతాబ్దం నాటివిగా అంచనా వేశారు. ఇక గ్రామ శివార్లలో పోచమ్మ ఆలయంగా భావిస్తున్న మందిరం సమీపంలో పెద్దపెద్ద దేవతాశిల్పాలు పడి ఉన్నాయి. అవి చాళుక్యుల కాలానివిగా గుర్తించారు. ఇవే కాదు.. మరెన్నో పురాతన, చారిత్రక ఆనవాళ్లు ఈ గ్రామం చుట్టూ బయటపడ్డాయి. దీంతో చరిత్ర పరిశోధకులకు ఈ ప్రాంతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**పురాతన శిలాజాలకు నిలయం**

'ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పల్లెటూర్లు, వాటి చుట్టూ ఉన్న దట్టమైన అడవులు.. ఎన్నో చారిత్రక ప్రత్యేకతలకు నిలయాలు. అందులో వేమనపల్లి ప్రాంతం పురాతన శిలాజాలకు నిలయంగా ఉంది. రాక్షస బల్లులు ఈ ప్రాంతంలో సంచరించిన ఆనవాళ్లు ఎన్నో లభించాయి. వాటితోపాటు ఆదిమానవుల నుంచి శాతవాహనులు, చాళుక్యులు, ఇటీవలి రాజవంశాల దాకా ఎన్నో ఆనవాళ్లకు రాజారాం నిలయంగా మారింది'

సముద్రాల సునీల్, ఔత్సాహిక పరిశోధకుడు

## మొదటిసారి సిజేరియన్... రెండోసారీ తప్పదా?

మొదటిసారి సిజేరియన్ చేసి బిడ్డను తీస్తే... అదే మహిళకు రెండోసారి ప్రసవంలోనూ సిజేరియన్ తప్పదనే అపోహ చాలామందిలో ఉంటుంది. కానీ అది సరికాదు. రెండోసారి నార్మల్ డెలివరీకి అవకాశం ఉందా లేక సిజేరియనే అవసరమా అనే అంశం చాలా విషయాలపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు మొదటి ప్రెగ్నెన్సీలో సిజేరియన్ ఎందుకు చేయాల్సి వచ్చింది, ఎన్నో నెలలో చేశారు వంటివి. ఎందుకు... అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటే... మొదటిసారి బిడ్డ ఎదురుకాళ్లతో ఉందనుకుందాం. కానీ... ఈసారి డెలివరీ టైమ్‌కు ఒకవేళ బిడ్డ తల కిందివైపునకు తిరిగి ఉంటే సిజేరియన్ తప్పనిసరి కాకపోవచ్చు. మొదటిసారి బిడ్డ చాలా బరువు ఉండి... ఆ బిడ్డ ప్రసవం అయ్యే మార్గంలో సాఫీగా వెళ్లే అవకాశం లేదనీ, తత్ఫలితంగా మామూలుగా ప్రసవం అయ్యే పరిస్థితి లేదని డాక్టర్ నిర్ధారణ చేస్తే మొదటిసారి సిజేరియన్ చేస్తారు. అదే ఈసారి బిడ్డ బరువు సాధారణంగా ఉండి, ప్యాసేజ్ నుంచి మామూలుగానే వెళ్తుందనే అంచనా ఉంటే మామూలు డెలివరీ కోసం ప్రయత్నించవచ్చు. అయితే కొందరిలో బిడ్డ బయటకు వచ్చే ఈ దారి చాలా సన్నగా (కాంట్రాక్టెడ్ పెల్విస్) ఉంటే మాత్రం సిజేరియన్ తప్పదు. తల్లి ఎత్తు 135 సెం.మీ. కంటే తక్కువ ఉన్నప్పుడు, ఆమె బిడ్డ బయటకు వచ్చే దారి అయిన 'పెల్విక్ బోనీ క్యావిటీ' సన్నగా ఉండే అవకాశాలు ఎక్కువ. ఇలాంటివారిలో చాలాసార్లు సిజేరియన్ ద్వారానే బిడ్డను బయటకు తీయాల్సి రావచ్చు. ఈ అంశాలను బట్టి మనకు తెలిసేదేమంటే... మొదటిసారి సిజేరియన్ అయినంత మాత్రాన రెండోసారి కూడా తప్పనిసరిగా సిజేరియనే అవ్వాల్సిన నియమం లేదు .మొదటి గర్భధారణకూ, రెండో గర్భధారణకూ మధ్య వ్యవధి తప్పనిసరిగా 18 నెలలు ఉండాలి. ఎందుకంటే మొదటిసారి గర్భధారణ తర్వాత ప్రసవం జరిగాక దానికి వేసిన కుట్లు పూర్తిగా మానిపోయి, మామూలుగా మారడానికి 18 నెలల వ్యవధి అవసరం. ఒకవేళ ఈలోపే రెండోసారి గర్భం ధరిస్తే మొదటి కుట్లు అంతగా మానవు కాబట్టి అవి చిట్లే ప్రమా దం ఉంది. అలా జరిగితే బిడ్డకే కాదు... తల్లి ప్రాణానికీ ప్రమాదం.



## సైకిల్ డైరీస్.. నీకు జీతం ఎంత ఇస్తారు?

**'లెర్న్ ఫ్రమ్ ది మాసెస్...' అనే మావో మాట అంకిత్ విన్నాడో లేదో తెలియదుగానీ ఆచరణ లో అలాగే చేశాడు. 'నువ్వు చదవాలనుకుంటే ఈ ప్రపంచమే ఒక పుస్తకం. నువ్వు నేర్చుకోవాలనుకుంటే ఈ ప్రపంచమే ఒక మహా విశ్వవిద్యాలయం' అనే మంచి మాట నచ్చి కొత్త బాట పట్టాడు...**

ప్రపంచం సంగతి సరే, ముందు దేశాన్ని చుట్టిరావాలని, ప్రజల దగ్గర ఏదో ఒకటి నేర్చుకోవాలనే బలమైన కోరిక జైపూర్ (రాజస్థాన్) కు చెందిన అంకిత్ అరోరాకు కలిగింది. అలా అని విమానం ఎక్కే ఆర్థిక పరిస్థితి తనకు లేదు. ఎదురుగా సైకిల్ కనిపించింది.'అవును. సైకిల్ మీద దేశం చుట్టి వస్తే ఎలా ఉంటుంది?' అనే ఆలోచన వచ్చింది. 'చాలా కష్టమేమో' అన్నది తనలోని మరో వెర్షన్.'కాలినడకన దేశాలు తిరిగే వాళ్లు ఉన్నారు. సైకిల్‌పై వెళ్లడం అసాధ్యమేమీ కాదు' అని తనకు తాను చెప్పుకున్నాడు. అతడు బయలుదేరాడు....



నాలుగు సంవత్సరాల పాటు సాగిన తన యాత్రలో ఎన్నో రాష్ట్రాలు, ఎన్నో పట్టణాలు, ఎన్నో పల్లెలు చూశాడు. మహారాష్ట్రలో దారుశిల్పాలు, తంజావూరులో ఆదివాసి కళలు, తమిళనాడులో సంగీతవాద్య పరికరాల తయారీ... ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో రాష్ట్రాలలో ఎన్నో విషయాలు నేర్చుకున్నాడు. ఇప్పుడంటే సేంద్రియ వ్యవసాయం గురించి ఘనంగా ెప్పుకుంటున్నాంగానీ, దేశంలోని ఎన్నో ప్రాంతాల్లో చా...లా ఏళ్ల క్రితమే ఈ ఆదర్శనీయ వ్యవసాయ విధానం అమలులో ఉంది. వాటిని దగ్గరగా గమనించిన అంకిత్ ఇతర ప్రాంతాలకు ప్రయాణమైనప్పుడు, వ్యవసాయక్షేత్రాలకు వెళ్లి ఆ విషయాలను చెప్పేవాడు. 'మీరు మాత్రం ఇలా ఎందుకు చేయకూడదు' అనేవాడు. ఉత్తమ వ్యవసాయ విధానాలు, చెట్లు, నీటిసంరక్షణ... ఇలా తాను తెలుసుకున్న ఎన్నో విషయాలను ప్రచారం చేస్తూ వెళ్లాడు. (చదవండి: సేంద్రియ కర్బనమే పంటకు ప్రాణం!)




'నువ్వు సర్కార్ తరపున వచ్చావా? నీకు జీతం ఎంత ఇస్తారు?' ఇలాంటి ప్రశ్నలెన్నో అడిగే వాళ్లు రైతులు. 'లేదు' అనే మాట వారిని ఆశ్చర్యానికి గురి చేసేది. కళ్లతోనే అభినందించి, ఆదరించి తిండి పెట్టేవారు. కొందరు ఎంతో కొంత డబ్బు చేతిలో పెట్టేవారు. అయితే కొన్ని ప్రాంతాలలో చేదు అనుభవాలు దురయ్యాయి. శ్రీనగర్‌లో తనను దొంగగా ానించారు. మరోచోట స్మగ్లర్ అనుకొని వెంబడించారు. అయితే అది కొద్దిసేపు. నిజం తెలుసుకున్నాక అనుమానించినవారే హృదయపూర్వకంగా అభినందించారు. ప్రఖ్యాత కవి విలియమ్ బట్లర్ ఈట్స్ 'ది లేక్ అయాల్ ఆఫ్ ఇన్నిస్‌ఫ్రీ' కవితలో కనిపించే ఆదర్శ, ప్రశాంత, కళాత్మక వ్యవసాయక్షేత్రం ఒకటి ప్రారంభించాలనేది తన కల. బెంగళూరుకు చెందిన శ్రీదేవి, అంకిత్ ఊహలకు రెక్కలు ఇచ్చారు. క్రిష్ణగిరి దగ్గర శ్రీదేవి కుటుంబ సహాయ సహకారాలతో 'ఇన్నిస్ ఫ్రీ' వ్యవసాయ క్షేత్రం ఏర్పాటు చేశాడు. రసాయనాలు ఉపయోగించకుండా కూరగాయలు ఎలా పండించాలి? ఎకో-టాయిలెట్స్ ఎలా నిర్మించుకోవాలి? పశువులకు బలమైన మేత.. ఇలా ఎన్నో విషయాలు నేర్చుకోవడానికి ఇదొక బడిగా మారింది. తాను తిరగాల్సిన ప్రదేశాలు ఇంకా మిగిలే ఉన్నాయి. అందులో మొదటిది ఈశాన్య ప్రాంతాలు. అక్కడకు వెళ్లాలని, అక్కడ నేర్చుకున్న మంచి విషయాలను ఇతర చోట్ల ప్రచారం చేయాలనుకుంటున్నాడు అంకిత్. అంకితభావం ఉన్నవారి కలలు నెరవేరడానికి అట్టే సమయం పట్టదు కదా!

## లైఫ్ స్టైల్ మార్చుకో గురూ!

**యువతను చుట్టుముడుతున్న జీవనశైలి జబ్బులు**

**మరింతగా పెరిగిన మానసిక రుగ్మతలు**

**ఐదు నెలల్లో 51వేల మందికి పైగా మానసిక ఆందోళనతో బోధనాస్పత్రులకు**

**వ్యక్తిగత నడవడికపైనే ఈ జబ్బులు ఆధారపడి ఉంటాయంటున్న నిపుణులు**

**బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ స్ట్రోక్ బాధితుల్లో 40 ఏళ్ల లోపువారు**

**లైఫ్‌స్టైల్ మార్చుకోకపోతే ప్రమాదమని వైద్యుల హెచ్చరిక**

**ఆహారంలోనూ మార్పులు అవసరమని సూచన**

*జీవనశైలి జబ్బులను నుంచి తమను తాము కాపాడుకోవాల్సిన అవసరం యువతకు ఏర్పడిందని నిపుణులు చెబుతున్నారు. తాజా గణాంకాలను బట్టి చూస్తే మధుమేహం, హైపర్ టెన్షన్, క్యాన్సర్, పెరాలసిస్, గుండె జబ్బులు వంటివి ఎక్కువగా నమోదవుతున్నాయి. అన్నిటికంటే మానసిక జబ్బులు యువతపై ముప్పేట దాడి చేస్తున్నాయి. గతంతో పోలిస్తే.. ఇలాంటి జీవనశైలి జబ్బులకు బోధనాస్పత్రుల్లో మెరుగైన వైద్యం లభిస్తున్నా.. కేసులు పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది.*

2021 జనవరి నుంచి బోధనాస్పత్రుల్లో నమోదవుతున్న ఔట్ పేషెంట్ సేవల తీరును ఎప్పటికప్పుడు హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం (హెచ్ఎంఐఎస్) పోర్టల్‌కు అనుసంధానిస్తున్నారు. దీనివల్ల ఏ ప్రాంతంలో ఎంతమేరకు జీవనశైలి జబ్బులు నమోదవుతున్నాయనేది తెలుస్తుంది. అలా మన రాష్ట్రంలో గడచిన 5 నెలల్లోనే (ఏప్రిల్ నుంచి ఆగస్ట్ వరకూ) 1.30 లక్షల మందికి పైగా ఔట్ పేషెంట్లు జీవనశైలి జబ్బులతో చికిత్సకు వచ్చారని తేలింది. ఇవి కేవలం 11 బోధనాస్పత్రుల్లో నమోదైన కేసులు మాత్రమే. పీహెచ్‌సీలు మొదలుకొని జిల్లా ఆస్పత్రుల వరకూ నమోదైన కేసులు అదనం.

### ఒత్తిడితో చిత్తవుతున్నారు

ఉద్యోగాలు, చదువుల్లో గతంతో పోలిస్తే యువతలో ఎక్కువ మంది ఒత్తిడికి లోనవుతున్నారు. ఏప్రిల్ నుంచి ఆగస్ట్ వరకూ అత్యధికంగా 51 వేల మందికి పైగా బాధితులు మానసిక జబ్బుల కారణంగా ఔట్ పేషెంట్ సేవల కోసం ప్రభుత్వ పెద్దాస్పత్రులకు వచ్చినట్టు హెచ్ఎంఐఎస్‌లో నమోదైంది. కొంతవరకూ కోవిడ్ కూడా ఒత్తిడికి కారణమని నిపుణులు చెబుతున్నారు. గుండె జబ్బులు, మధుమేహం, హైపర్ టెన్షన్ వంటి ప్రధాన జబ్బులు రాకుండా కాపాడుకోవడమనేది ఆ వ్యక్తుల చేతుల్లోనే ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. రోజువారీ కార్యక్రమాలను బట్టే ఇవి ఆధారపడి ఉంటాయని పేర్కొంటున్నారు. వ్యాయామం లేకపోవడం, ఒత్తిడి వల్ల 35 ఏళ్లలోపు యువకులకు కూడా హార్ట్ స్ట్రోక్‌లు పెరిగినట్టు స్పష్టమవుతోంది. డయాబెటిక్ బాధితుల సంఖ్య పెరగడానికి కూడా వ్యాయామం లేకపోవడమే కారణమని వెల్లడైంది.

### ఎన్సీడీ జబ్బులపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర ప్రభుత్వం జీవనశైలి జబ్బులపై దృష్టి సారించింది. 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. మధుమేహం, గుండెపోటు వంటి జబ్బులను ప్రాథమిక దశలో కనుక్కునేందుకు స్పెషలిస్టు డాక్టర్లను నియమిస్తున్నారు. మానసిక జబ్బులకు మన రాష్ట్రంలో విశాఖపట్నంలో మాత్రమే ఆస్పత్రి ఉంది. కొత్తగా కడపలో 100 పడకలతో మానసిక ఆస్పత్రిని నిర్మిస్తున్నారు. ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ చేసి వారికి అవగాహన కల్పించేందుకు కసరత్తు జరుగుతోంది.

### కోరికలు పెద్దవి.. ఆదాయం చిన్నది

చిన్న వయసులోనే కోరికలు చాలా పెద్దవిగా ఉండటం.. దానికి తగ్గట్టు ఆదాయం లేకపోవడం వల్ల చాలామంది మానసిక ఆందోళనకు గురవుతున్నారు. ఇక చదువుల్లో ఒత్తిడి ఎక్కువవుతోంది. మా దగ్గరకు ఎక్కువగా 35 ఏళ్లలోపు వారే ఈ జబ్బులతో వస్తున్నారు. యువకుల్లో వచ్చే మానసిక రుగ్మతలకు తల్లిదండ్రుల పెంపకం కూడా ప్రభావం చూపిస్తుంది.

డాక్టర్ వెంకటరాముడు, మానసిక వైద్య నిపుణులు, ప్రభుత్వ ఆస్పత్రి, కడప

### పట్టణీకరణ ప్రమాదంగా మారింది

జనజీవనంలో పట్టణీకరణ ప్రతికూల మార్పులు తెస్తోంది. ముఖ్యంగా ఆహారంలో తీవ్రమైన మార్పులు తెచ్చింది. దీనికితోడు వారిని ఒత్తిడి గుండెజబ్బుల వైపు నెడుతోంది. శారీరక వ్యాయామం, కూరగాయలతో కూడిన మంచి ఆహారం ద్వారా గుండెపోటును నివారించుకోవచ్చు. ముఖ్యంగా యువతలో మార్పు రావాలి. 90 శాతం మంది యువత వ్యాయామం లేక సతమతమవుతున్నారు. లైఫ్ స్టైల్ మార్చుకోకపోతే నష్టం కొనితెచ్చుకున్నట్టే.

డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, హృద్రోగ నిపుణులు, కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రి





న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సంపాదకీయం

## 30 ఏళ్లలో 4 లక్షల రైతు ఆత్మహత్యలు

సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఇటీవల సమర్పించిన మధ్యంతర నివేదిక దేశం లో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని కళ్ళకు కట్టినట్టు చూపింది. సమస్యల వలయంలో చిక్కుకు న్న అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యల బాట పడుతున్న తీరును ఈ నివేదిక సోదా హరణంగా వివరించింది. అన్నదాతలే గోసతీస్తుంటే వారి మీద ఆధారపడ్డ వ్యవసాయ కార్మికుల కుటుంబాల పరిస్థితి ఎలా బావుంటుందని ప్రశ్నించింది. దేశ వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మి కుల బలవన్మరణాలు పెరిగిపోతుండటానికి ఇదొక ముఖ్య కారణమని ఆ నివేదిక కుండ బద్దలు కొట్టింది. ఈ పరిస్థితిని తక్షణమే మార్చాలని పేర్కొనడంతో పాటు, దానికి అవసరమైన కనీస చర్యలనూ సూచించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పించడంతో పాటు, దేశ వ్యాప్తంగా తక్షణమే రైతులకు రుణమాఫీ అమలు చేయడం ఈ కమిటీ చేసిన సూచనల్లో అత్యంత కీలకమైనవి. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపరచడం, సేంద్రీయ వ్యవసాయాన్ని, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయ కార్మికుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని చెప్పింది. ఇంత కీలకమైన ఈ సిఫార్సులకు మీడియాలో పెద్దగా ప్రాధాన్యత లభించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. గత నెల రెండవ తేదీన పంజాబ్-హర్యానా హైకోర్టుకు చెందిన రిటైర్డ్ న్యాయమూర్తి నవాబ్‌సింగ్ అధ్యక్షతన ఈ ఉన్నత స్థాయి కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. వ్యవసాయ రంగాన్ని అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా నివేదికను సమర్పించాలని ఈ కమిటీని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీం ఆదేశాల మేరకు పక్షం రోజుల్లోనే ప్రాథమిక పరిశీలనను పూర్తిచేసిన ఈ కమిటీ నవంబర్ 21వ తేదీన మధ్యంతర నివేదికను సమర్పించింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన మూడు దశాబ్దాల దేశ వ్యాప్త నివేదికలు, గణాంకాలను ఈ కమిటీ పరిశీలించింది. పంజాబ్-హర్యానా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి రూపొందించిన ఈ నివేదికలో అనేక షాకింగ్ విషయాలను పేర్కొంది. ముప్పయి సంవత్సరాలలో దేశ వ్యాప్తంగా నాలుగు లక్షల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ కమిటీ తేల్చింది. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో డేటా ఆధారంగా ఈ నిర్ధారణకు కమిటీ వచ్చింది. ఇవి అధికారిక లెక్కలే కావడంతో వాస్తవంలో ఈ బలవన్మరణాలు మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వ్యవసాయం మీదనే ఆధారపడిన రైతులు రోజుకు 27 రూపాయలు మాత్రమే సంపాదిస్తున్నట్లు కమిటీ తేల్చింది. జాతీయ సర్వేతో పాటు నాబార్డు నివేదికలు, గ్రామీణ భారతంలోని వ్యవసాయ కమతాలు, పశుసంపదకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ రికార్డులను పరిశీలించి రైతుల ఆదాయంపై ఈ నిర్ధారణకు వచ్చిన కమిటీ 'ఇంత తక్కువ ఆదాయంతో జీవనాన్ని కొనసాగించడం అసాధ్యం. ఇదే వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది' అని పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం కార్మికుల్లో 46 శాతం మంది ఇప్పటికీ వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారని, ఆదాయంలో వారి వాటా కేవలం 15 శాతమేనని తెలిపింది. వ్యవసాయ కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులుగా ఉన్న వారు, జీతం లేకుండానే కుటుంబం తరపున రెక్కలు ముక్కలు చేసుకుంటున్న వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉందని కమిటీ పేర్కొనడం గమనార్హం. ఇది ఏదో రూపంలో కొనసాగుతున్న
వెట్టిచాకిరీకి నిదర్శనం.మ సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాంగం దేశ వ్యాప్త ఆందోళనకు తిరిగి సిద్ధమౌతున్న నేపథ్యంలో ఈ నివేదిక వెలువడటం ప్రాధాన్యత సంతరించుకుంది.

కొన్ని సంవత్సరాలుగా రైతాంగం ఏదైతే చెబుతుందో దాదాపుగా అవే అంశాలు అంతే తీవ్రతతో ఈ నివేదికలోనూ కనిపించడం క్షేత్రస్థాయిలో నెలకొన్న దుస్థితికి దర్పణం పడుతోంది. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణం రైతుల సమస్యలను
పరిష్కరించడంపై దృష్టి సారించాలి. సుప్రీంకోర్టు ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు చేసిన, రైతాంగం ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్న కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, రుణ మాఫీ వంటి చర్యలకు తక్షణం శ్రీకారం చుట్టాలి.

# సంగారెడ్డి వరకు మెట్రో రైలు వేయాలి

**సంగారెడ్డి :**
రాష్ట్ర ప్రభుత్వం సంగారెడ్డికి మెట్రో రైలు ను వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు.ఆదివారం సిపిఎం రాష్ట్ర 4 వ మహాసభల విజయవంతం కోసం ఇంటి ఇంటికి సిపియం పేరుతో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి నుండి జరిగే రాష్ట్ర శాసన సభ సమావేశాలలో సంగారెడ్డి కి మెట్రో రైలు వేయాలని ప్రభుత్వం ను కొరారు. అదేవిదంగా కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని అన్నారు.ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుండి మంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయడానికి అందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సంగారెడ్డి అన్ని విధాలుగా విస్తరిస్తున్న ఐ టి హబ్ లేక పోవటం తో వెనుక పడిందన్నారు. సంగారెడ్డి అభివృద్ధికి నిధులు కేటాయించాలని అన్నారు. సంగారెడ్డి వరకు మెట్రో రైలు వేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణ,అశోక్,భూషణం విఠల్,ప్రసన్న, యాదగిరి ప్రభాకర్ మహేష్, దత్తు,సాయిలు తదితరులు పాల్గొన్నారు.




# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**సంగారెడ్డి :** పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని చౌటాకూర్ మండలం శివంపేట జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. 1997-98 సంవత్సర బ్యాచ్ చెందిన విద్యార్థిని విద్యార్థులు ఆ రోజులను గుర్తు చేసుకుంటూ కొంత సమయాన్ని గడిపారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానకార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రపంచాన్ని పట్టి పీడుస్తున్న అవినీతి చెదలు

# యువతే దాని నిర్మూలనకు జవాబు

**(09 డిసెంబర్ "అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినం" సందర్భంగా)**

నేటి ప్రపంచ మానవాళి పలు సవాళ్లు, అసమానతలు, అన్యాయాలు, విషాదాలు, మారణహోమాలు, అపరిమిత అవినీతి చేష్టలు లాంటి సమస్యలతో సతమతం అవుతున్నది. ప్రపంచ యువత అనేక రంగుల కలలు, ఎదగాలనే ఆకాంక్షలతో ముందుకు సాగడానికి ప్రయత్నాలు చేస్తున్న వేళ అవినీతి, లంచగొండితనం లాంటి చెదలు వారిని ఎదుగుదలను/ఉద్యోగ ఉపాధులను/విద్యా అవకాశాలను/నైపుణ్య ప్రదర్శనలను/వైద్య ఆరోగ్య సంరక్షణను అడ్డుకోవడం, యువతలో అశాంతికి ఆజ్యం పోయడం జరుగుతున్నది. దీనికి తోడుగా అవినీతి చెదలు విస్తరిస్తూ పర్యావరణ విధ్వంసం, ప్రతికూల వాతావరణ మార్పులకు కారణం అవుతున్నది. ప్రపంచవ్యాప్త 1.9 బిలియన్ల యువత అవినీతికి వ్యతిరేకంగా ప్రమాణం చేసి, బలీయ శక్తిగా ఎదిగి, నైతికతకు పట్టం కట్టి, అక్రమాల కట్టడికి నడుం బిగిస్తేనే ఉజ్వల భవిత దర్శనమిస్తుందని తెలుసు కోవాలి. ప్రపంచ యువత నైతిక ప్రవర్తన, పారదర్శకత, జవాబుదారీతనాన్ని డిమాండ్ చేస్తూ అవినీతి నిర్మూలనకు పూనుకోవాలని, ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ప్రపంచమే ఒక యుద్ధ క్షేత్రంగా మారి మానవత్వం మసకబారుతుందని గుర్తుంచుకోవాలి.

### అవినీతి నిర్మూలన యజ్ఞంలో ప్రపంచ యువత ఏకం కావాలి

ఆధునిక పౌర సమాజంలో వేళ్లూనుకుపోయిన అవినీతి చెదలు, లంచాల పీడలను పెకిలించడానికి యువశక్తి మాత్రమే చొరవ చూపాలి. యువతలో అవినీతి నిర్మూలన పోరాటాగ్నిని రగల్చడానికి ఐరాస నేతృత్వంలో 2004 నుంచి ప్రతి ఏట 09 డిసెంబర్ రోజున ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినం(ఇంటర్నేషనల్ ఆంటీ-కరప్షన్ డే)" పాటించుట జరుగుతోంది. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం-2024 థీమ్‌గా "అవినీతి నిర్మూలనకు యువతను ఏకం చేయడం: రేపటి సమాజ నైతిక ప్రవర్తనకు పునాదులు వేయడం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. అవినీతి నిర్మూలనకు యువ యోధుల్లో నైతిక ప్రవర్తన, నీతివంతమైన సమాజ స్థాపన, లంచగొండి గుణాలను పాతరేయడం, నీతి నిజాయితీల ప్రాధాన్యాన్ని పలు వేదికల్లో చర్చించడం, అక్రమార్కుల భరతం పట్టడం, లంచావతారులను అవినీతి నిరోధక శాఖ ద్వారా పట్టించడం, నీతిమంతులను సన్మానించడం, పారదర్శక పాలన ప్రయోజనాలను అవగాహన పర్చడం, అవినీతికి వ్యతిరేకంగా ప్రదర్శనలు ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా ప్రచారం చేస్తున్నారు. ఈ ఏడాది హాష్‌ట్యాగ్‌గా 'యునైటెడ్‌అగెనిస్ట్‌కరప్షన్' అనే నినాదాన్ని తీసుకున్నారు.

### భారత్‌లో పెచ్చరిల్లుతున్న ? అవినీతి చీడపీడలు :

భారత్‌లో అవినీతి, లంచగొండితనం నిత్య నినాదంగా, సర్వవ్యాప్తం అయ్యింది. వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు, సర్పంచ్ నుంచి కేంద్ర మంత్రి వరకు ఎవ్వరి చరిత్ర చూసినా అవినీతి, అక్రమార్జనల కంపు కొడుతున్నది. లంచం ఇవ్వనిదే చిన్న చీమైనా కుట్టడం లేదు. అవినీతి చేయని అధికారి కనిపించడం అసాధ్యంగా తోస్తున్నది. నిత్యం అవినీతి నిరోధక శాఖ పన్నిన వలలో అవినీతి తిమింగలాలు పడుతూనే ఉన్నాయి. అనివీతి నిర్మూలనకు చేసిన చట్టాలకు లంచాల కోరల్లో చిక్కి విలవిలలాడుతున్నాయి. మన దేశంలో అవినీతి నిర్మూలన చట్టం-1988, భారతీయ న్యాయ సన్‌హిత-2023, లోక్‌పాల్, లోకాయుక్త, విజిల్ బ్లోయర్స్ ప్రొటెక్షన్ ఆక్ట్-2014, సివీసీ, సిబిఐ, రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ లాంటివి భారత్‌లో అమలు అవుతున్నాయి. ప్రపంచ దేశాల్లో అవినీతిని కొలిచే సూచికలను 'ట్రాన్స్‌ఫరెన్సీ ఇంటర్నేషనల్' అధ్యయనం చేసి వివిధ దేశాల జాబితాను తయారు చేస్తున్నది. 2023లో విడుదలైన "గ్లోబల్ కరప్షన్ పర్‌సెప్షన్ ఇండెక్స్ ప్రకారం 180 దేశాల జాబితాలో భారత్‌కు 93వ స్థానం దక్కింది.

ప్రపంచవ్యాప్తంగా అవినీతిని అంతం చేయడానికి యువతను ఏకం చేస్తూ శక్తివంతం చేయడం, ప్రపంచవ్యాప్తంగా సంఘీభావం ప్రకటించడం, చట్టాల అమలు, ప్రభుత్వ పని తీరును మెరుగు పరచడం లాంటి చర్యలు నిరంతరం ఉద్యమంగా కొనసాగాలి. ప్రతి ఒక్కరు "అవినీతికి నో" చెప్పాలి. అవినీతి, అక్రమార్జన, అధికార దుర్వినియోగం, మోసాలు, లంచాలు లాంటి దురాలోచనలు పృపంచాభివృద్ధికి ప్రతిబంధకాలని తెలుసు కోవాలి. అవినీతి శృంఖలాలను ఛేదిద్దాం, అక్రమార్జన పరుల భరతం పడదాం, నైతిక ప్రవర్తన ఆయుధాలను సిద్దం చేద్దాం. మనందరం ఏకమైతే, లంచగొండితనం తోక ముడుస్తుంది. అవినీతి ఆలోచన మానవాళి అభివృద్ధికి గొడ్డలి పెట్టు, దేశభక్తి గొడ్డలితో అవినీతి విష వృక్షాన్ని నిర్దయగా నరికేద్దాం. అవినీతి అంతమే యువత నినాదం కావాలి.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

# ప్రజల ఆశీర్వాదంతోనే ప్రభుత్వం ఏర్పాటు

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ (పెద్ద శంకరంపేట) డిసెంబర్ 9,** రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజల ఆకాంక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు ఆదివారంశంకారంపేట్ మండలానికి సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 42 చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు లబ్ధిదారులు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తామన్నారు, ప్రజా ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రభుత్వం కొనక ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల వరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ వారు అని తెలిస్తే చాలు వారికి చెక్కులను ఇవ్వకుండా వారికి ఇబ్బందుల కలిగించేవారు,గత బిఆర్ఎస్ నాయకుల లాగా వ్యవహరించకుండా అలా కాకుండా మ ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి వివాహం జరిగిన 5 నెలలు లేదా 6 నెలల లోపు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు చేసే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు

ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకొని దీవించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారుఅధికారం వచ్చిన వెంటనే గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నామన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మధుసూధన్ మండల అధ్యక్షులు, నరగౌడ్, పేరిమల్ గౌడ్,సంగమేశ్వర సెట్,సత్యనారాయణ,సంతు సెట్, నరేష్,విఠల్,దమ్మ సాయిలు,రవీందర్,నర్సింలు, చందర్,అనంత రావు,భాస్కర్,ఆంజి రెడ్డి,రాజా గౌడ్ విగ్రం, దేవేందర్,జనార్ధన్,మాజీ సర్పంచ్లు.కుంట్ల శీను,రోమాల సాయిలు,రాజు ,దండు మల్లేశం,మహేష్ గౌడ్, శీను,గోవింద్ రావు ,దత్తు గౌడ్, ,తదితర మండల %ఆ% గ్రామ నాయకులు పాల్గొన్నారు

## డీఎస్సీ ఫలితాల లో విజయం సాధించిన అభ్యర్థులకు ఘన సన్మానం



**నారాయణఖేడ్ (పెద్ద శంకరంపేట) డిసెంబర్ 9** నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొద్ది నెలల క్రితం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన అభ్యర్థులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఘనంగా సన్మానించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా డీఎస్సీ ఫలితాలు విజయం సాధించిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు సంగారెడ్డి జిల్లాలోనే అత్యధికంగా డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన అభ్యర్థులు నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులే ఎక్కువమంది ఉన్నారు అలాగే ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా గొప్పది అని వారు అన్నారు గత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి కూడా ఉద్యోగ అవకాశం కల్పించలేదు కానీ మా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలోనే 5%శి% వెయిలకు పైగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు అలాగే నారాయణఖేడ్ గ్రంథాలయంలో అనేకమంది విద్యార్థులు చదివి ఉద్యోగం సాధించారు అనంతరం గ్రంథాలయంలో చదివి జాబ్ పొందిన విద్యార్థులు గ్రంథాలయంలో ఎమ్మెల్యేను సన్మానించారు

## భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే పి రామ్ మోహన్ రెడ్డి

**పూడూరు మండల ప్రతినిధి డిసెంబర్ 9:** పరిగి మండలం కుదవన్పూర్ గ్రామంలో ప్రపంచ మేధావి,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా కుల మతాలకు అతీతంగా ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మరియు వివిధ ప్రజాసంఘాల నాయకుల చేత ప్రారంభించడం జరిగింది. ఈ సభకు బాలరాజ్, నర్సింలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మరియు లాల్ కృష్ణ, హనుమంతు ముదిరాజ్ ఎర్రగడ్డ పల్లి కృష్ణ, దామగుండం జె ఎస్ సి చైర్మన్ దేవనోనిగూడా వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య,అంబేద్కర్ విజ్ఞాన వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంచన్పల్లి శ్రీనివాస్, ముత్యప్ప, స్వేరో ఇంటర్నేషనల్ లక్ష్మాపూర్ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, ఎల్




హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద నాయక్, గట్టానాయక్కు, మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛ, సమానత్వం,సమన్యాయం, అందరూ కలిసిమెలిసి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని వర్గాల ప్రజలు సమ సమాజ నిర్మాణం వైపు అడుగులు వేసే భారత రాజ్యాంగం నీకు అనుగుణంగా జీవించాలని, రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాలు, వివిధ రాజకీయ పదవులు పొందిన వారందరూ క్రింది స్థాయిలో ఉన్న మూలాలను మర్చిపోకుండా పేద ప్రజలకు, విద్యార్థులకు మనమందరం పే బ్యాక్ టు ది సొసైటీలో భాగంగా టైము, టాలెంట్ ట్రెజర్ ప్రతి ఒక్కరు అందించాలని పలువురు మాట్లాడడం జరిగింది. అదేవిధంగా ఈ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి వచ్చిన వివిధ సంఘాల ప్రతినిధులకు, భక్తులకు మేమెంటో, శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు రంగారెడ్డిపల్లి వెంకటయ్య, అంబేద్కర్ విజ్ఞాన వేదిక నియోజకవర్గం అధ్యక్షులు నర్సింలు,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుల్తాన్పూర్ వెంకటయ్య, ఉస్మాన్ అలీ, సుబ్బారెడ్డి,రాజన్న,సయ్యద్పల్లి రాములు, సాలెటి వెంకట్,వెంకటేష్, అంబేద్కర్ సంఘాలు, యువజన సంఘాలు, ఆ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ





**వికారాబాద్ డిసెంబర్ 9 పరిగి :** బడుగు, బలహీన వర్గాలకే కాకుండా యావత్ సమాజనికి అంబేద్కర్ ఆదర్శనీయు డని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాలు, జేఏసీ నాయకులు, దళిత సంఘాల నాయకులు నాయకులు వివిధ పార్టీల నాయ కులు తెలిపారు.ఆదివారం వికారాబాద్ జిల్లా పరిగి మండలం కుదావంద్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.– ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జేఏసీ చైర్మన్ దేవనోని గూడా వెంకటయ్య మాట్లాడుతూ...బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నేడు బడుగు,బలహీన వర్గాలకు,మహిళలకు సమాన అవకాశాలు కల్పించబడ్డాయని,ఆ ఘనత అంబేద్కర్,కే దక్కుతుందని ఆయన అన్నారు.– బి.ఎంపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఘట్య నాయక్ మాట్లాడుతూ.. తనలాంటి ఎందరో బలహీన వర్గాలకు అంబేద్కర్ దేవుడని,మనం ఇంత స్వేచ్ఛగా ఉండడానికి ఆయనే కారణమని తెలిపారు.– వ్యవసాయ కార్మిక సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి కార్యదర్శి ఎం వెంకటయ్య మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని కొంతమంది అగ్రకుల నాయకులు ఒక కులానికి అంకితం చేస్తున్నారు. అంబేద్కర్ ఓ కులానికో వర్గానికో రాజ్యాంగం రాయలేదు అన్ని కులాలకు అన్ని మతాలకు సమానంగా రాజ్యాంగం రాశారని ఆయన కొనియాడారు.ల– స్వేరో ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు లక్మాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాలలో విగ్రహాలను ఏర్పాటు చేయడమే కాకుండా ఆయన ఆశయ సాధనాలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తెలియని వారికి అంబేద్కర్ అంటే ఏంటో అర్థమయ్యే విధంగా తెలియజేయాలి. అదేవిధంగా ఈ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంలో ఎంతోమంది కృషి చేశారని,వారందరికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నాను అన్నారు.– అనంతరం విగ్రహావిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులకు శాలువలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు రంగారెడ్డిపల్లి వెంకటయ్య అంబేద్కర్ విజ్ఞాన వేదిక నియోజకవర్గం అధ్యక్షులు నర్సింలు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుల్తాన్పూర్ వెంకటయ్య, ఉస్మాన్ అలీ సుభాన్ రెడ్డి రాజన్న, సయ్యద్ పల్లి రాములు, సాలేటి వెంకట్, వివిధ మండలాల గ్రామాల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ కాల్ మోసనికి ఆత్మహత్య చేసుకున్న యువకుడు

**పాత 5 రూపాయల నాణేల పేరుతో వ్యాపారం**

**పాత 5 రూపాయల నాణేల ఇస్తే లక్షల్లో డబ్బులు ఇస్తామంటూ**

**యువకుడి దగ్గర డబ్బులు నొక్కేసిన ఓ ప్రైవేట్ సంస్థ**



**వికారాబాద్ డిసెంబర్ 9** ఫేక్ కాల్స్ కు ఓ యువకుడు బలి ఈ ఘటన వికారాబాద్ మండలం వీరంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పాతవి ఐదు రూపాయల నాణేలు తెస్తే 5 లక్షలు ఇస్తామంటూ వీరంపల్లి గ్రామానికి చెందిన పోశిరెడ్డికి ఓ ఫేక్ ఫోన్ కాల్ రావడంతో నిజమే అని నమ్మిన మృతుడు పోసి రెడ్డి, చిల్లర నాణేలు సేకరించి మళ్లీ వారి ఫోన్ కాల్ కోసం ఎదురు చూశాడు అంతలోనే ఆ ఫేక్ కాల్ చేసి. నువ్వు సేకరించిన ఆ పాత ఐదు రూపాయల నాణేలు తీసుకోవాలంటే మా కంపెనీ ప్రతినిధులను రూ.35 వేలు చెల్లించాలని సూచించారు. ఆతర్వాత 5 లక్షలు ఇస్తామని చెప్పిన మాటలు నమ్మిన పోచిరెడ్డి. అప్పు చేసి 30000 వారికి చెల్లించాడు అయినప్పటికీ తన దగ్గర ఉన్న పాత నాణేలను తీసుకోకపోవడంతో ఎన్నిసార్లు కాల్ చేసినా వాళ్లు సమాధానం ఇవ్వకుండా గుడ్ ఆన్లైన్ సమస్య వారు పోచిరెడ్డికి ఫోన్ చేసి మరికొంత డబ్బు చెల్లిస్తేనే నాణేలు తీసుకుంటామని చెప్పడంతో మరోసారి కొంత మొత్తం చెల్లించాడు.ఆ తర్వాత వారి నుండి ఎలాంటి ఫోన్ లు రాకపోవడంతో మోసపోయానని తను మోసపోయిన అని తెలుసుకొని బయట ఎవరికైనా చెప్పుకుంటే నా పరువు పోతుందని మనస్తాపానికి గురై శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు సాయంత్రం పొలం నుంచి ఇంటికి వచ్చిన తల్లి విగత జీవిగా పడి ఉన్న కొడుకుని చూసి కుటుంబ సభ్యులు స్థానికుల సహాయంతో వికారాబాద్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు.ఆసుపత్రిలో అవుతున్న ఖర్చులను భరించలేక ఆర్థిక స్తోమత లేకపోవడంతో తిరిగి వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువస్తుండగా మార్గమధ్యలో పోచిరెడ్డి, మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.చేతికి అందివచ్చిన కొడుకు మృతిచెందడంతో నన్ను అనాధను చేసి వెళ్ళిపోయా వెళ్ళిపోయావా అంటూ తల్లి బోరున విలపించడంతో గ్రామంలో విషాదం అలుముకుంది.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**నారాయణఖేడ్( పెద్ద శంకరంపేట) డిసెంబర్ 9,**

నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని సిర్గాపూర్ మనూరు మండలం చెందిన పలువురు సీఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి ఆదివారం చెక్కులను పంపిణీ చేశారుసిర్గాపూర్ మండలం పరిధిలోని సిర్గాపూర్ గ్రామ రైతు వేదికలో సిర్గాపూర్ మండల పరిధిలోని పలు గ్రామలకు చెందిన మొత్తం కళ్యాణ లక్ష్మి %ఆ% షాదీ ముబారక్ మొత్తం 41 చెక్కులు సీఎంఆర్ఎఫ్ 35 చెక్కులను మన్నూర మండలానికి చెందిన 32 లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు 25 సీఎంఆర్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తామన్నారు, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల వరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ వారు అని తెలిస్తే చాలు వారికి చెక్కులను ఇవ్వకుండా వారికి ఇబ్బందుల కలిగించేవారు,గత బిఆర్ఎస్ నాయకుల లాగా వ్యవహరించకుండా అలా




కాకుండా మ ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి వివాహం జరిగిన 5 నెలలు లేదా 6 నెలల లోపు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అంద చేసే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు ప్రతి ఒక్కరికి మా ఈ ప్రజా ప్రభుత్వంలో పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి ప్రతి పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు యాదవ రెడ్డి,కృష్ణ, తేజ రావు,జామిల్,జైరాజ్, జ్ఞానేశ్వర్ పాటిల్,మధు,భూమ్ గొండ,రమేష్, దేవదాస్,మోహన్ రెడ్డి,శ్యామ్ ముదిరాజ్,విఠల్,నరేందర్,జంగం రాములు,వీర చర, లక్ష్మయ్య,కృష్ణ మూర్తి,యేసప్ప,ప్రజా రావు,మాణిక్,సల్మాన్, మనూరు మండలం మాజీ సర్పంచులు బ్రహ్మానంద రెడ్డి దిగంబర్ రెడ్డి దొండెరావు సంగన్న న్యాయవాది దీపక్ రెడ్డి వెంకట్ రెడ్డి ఆకాశరావు విజయకుమార్ దత్తు నాయకులు,తదితర మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు

## వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**నారాయణఖేడ్ పెద్ద శంకరంపేట డిసెంబర్ 9..** పెద్ద శంకరంపేట లోని వంశీ కృష్ణ స్వామి పడిపూజ స్థానిక రామాలయ ఆవరణలో స్వామి అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు.. అయ్యప్ప పడిని అరటి బోదలతో వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరి ంచారు.. 18 మెట్లపై ప్రత్యేకంగా అలంకరణలు చేసి జ్యోతులను వెలిగించారు.. గురు స్వామి రామచంద్ర చారి ఆధ్వర్యంలో స్వామివారికి మహా పడిపూజ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా.. ఆ ప్రాంతం పరిసరాలు మొత్తం అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మోగింది... స్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు భజనలు కీర్తనలతో నిర్వహించారు.. ఈ సందర్భంగా రామచంద్ర చారి గురుస్వామి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు కఠిన దీక్ష చేసిన స్వాములు ఇరుముడి కట్టుకొని స్వామివారికి భక్తితో నీతిని సమర్పిస్తారని అన్నారు అయ్యప్ప మాల ధరించిన భక్తులు సమాజానికి ఈ తోడికంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ అన్ని రంగాల్లో కూడా తోడు ఉండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గురుస్వాములు స్వాములు.. మురళి పంతులు.. జంగం శ్రీనివాస్.. బాయికాడి రామన్న.. రాములు పరంధాం.. రాజు శ్రీహరి.. సుధీర్ చంద్ర.. సురేంద్ర సాయిరాం.. నరేష్.. అధిక సంఖ్యలో స్వాములు తదితరులు పాల్గొన్నారు..

## కొడుకు తో సహా బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న మహిళ

**నన్ను బావిలో తొయ్యకు అమ్మ అంటూ ఏడిస్తే – నన్ను వదిలేసింది కన్నీళ్లు తెప్పిస్తున్న కూతురు మాటలు**

**వికారాబాద్ డిసెంబర్ 9 పరిగి :** కష్టాలు, కన్నీళ్లు వీటన్నింటిని దాటుకు ంటూ పోతే చక్కని జీవితం. కానీ వీటిని జయించడంలో ఎంతో మంది విఫలం అవుతున్నారు. చిన్న చిన్న విషయాలకే ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయంతో కుటుంబం అల్లకల్లోలం అవుతుంది.ఆ ఒక్క క్షణం ఆగి ఆలోచిస్తే ఎలాంటి విషాదం జరగదు. కానీ అలా ఆలోచించే వారే కరువవుతున్నారు. ఏదో జరిగిపోయింది... ఇక నేను ఈ లోకంలో జీవించలేను.. నాకు చావే శరణం అంటూ నిర్ణయం తీసుకుని కన్న బిడ్డలకు, కని పెంచిన తల్లిదండ్రులకు, కట్టుకున్న వారికి కన్నీళ్లు మిగులుస్తున్నారు. ఇలాంటి ఘటనే వికారాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది వికారాబాద్ జిల్లా నవాబ్ పేట మండలం గేటువనంపల్లి గ్రామంలో దారుణం జరిగింది. అరుంధ అనే వివాహిత మేకలకు మేత వేద్దామని కూతురు ప్రజ్వల, కుమారుడు రిత్విక్తో పొలం వద్దకు తీసుకెళ్లింది. అనంతరం ఆమె ముందు కూతురుని బావిలో తొయ్యడానికి ప్రయత్నించింది.కానీ అందులో కూతురు ప్రజ్వల అమ్మ నన్ను బావిలో పడేయకు అంటూ వేడుకోవడంతో తనను వెళ్లిపోప్పని కొడుకుని బావిలో తోసి అరుంధ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఇక ఇంటి కొచ్చిన ఆ బిడ్డ జరిగిన విషయం చెప్పడంతో అంతా కన్నీరు మున్నీరవుతున్నారు. ఇప్పుడీ ఘటన వికారాబాద్ జిల్లాలో సంచలనంగా మారింది.ఇక ఇంటికి చేరుకున్న మృతిరాలు కూతురు ప్రజ్వల జరిగిన సమాచారాన్ని కుటుంబ సభ్యులకు చెప్పడంతో అంతా షాక్ అయ్యారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చిన్నారి ప్రజ్వలను ఏం జరిగిందని అడిగి తెలుసుకున్నారు.ఆ చిన్నారి ప్రజ్వల జరిగింతా చెప్పింది. శేఖర్ అనే వ్యక్తి తన తల్లికి కాల్ చేసి ఏడిపించాడని.. చనిపోయే ముందు తన తల్లి శేఖర్కు కాల్ చేసి చనిపోతున్నా,గుడ్ బై అంటూ ఏడుస్తూ చెప్పిందని కూతురు ప్రజ్వల పోలీసులకు చెప్పింది. అంతేకాకుండా ఆమె ఏడుస్తూ చెప్పున్న మాటలు అందరినీ కలచివేశాయి.



## 4000 ఎకరాలకు నేటి విడుదల

**నారాయణఖేడ్( పెద్ద శంకరంపేట) డిసెంబర్ 9**

సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టు నుండి కుడి ఎడమ కాలువల పరిధిలోని 4,వెయిల ఎకరాలకు ఆదివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ రెడ్డి సాగునీరు విడుదల చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్ల వాగు ప్రాజెక్ట్ ద్వారా కుడి ఎడమ కాలవల కు దాదాపు 4వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు అలాగే నల్లవాగు ప్రాజెక్టును మరింత అభివృద్ధి చేసి ఇంకా ఎక్కువ ఎకరాలకు నీరు అందించే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు నల్లవాగు ప్రాజెక్టు మరియు అభివృద్ధి చేసి సెక్టార్ పథకం ద్వారా 100% రాయితీ పై చేప పిల్లలను గత కొన్ని రోజుల క్రితమే విడుదల చేశాం అన్నారు గత పాలకులు 10 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ నాయకులు నల్లవాగు ప్రాజెక్టును పట్టించుకున్న పాపాన పోలేదు కేవలం వారి సొంత లాభం కోసమే వారి పంటల కోసమే నీటిని విడుదల చేసేవారు పేద ప్రజల కోసం ఏ మాత్రం పట్టించు కోలేదు అని ఎమ్మెల్యే గారు అన్నారుకార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు యాదవ్ రెడ్డి,గుండు నరేందర్, గుండు మోహన్,బండారి సాయిలు,శ్యామ్ ముదిరాజ్,జీవందర్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి తుకారం, వీర చరి, లక్ష్మయ్య, జైరాజ్,మోహన్ రెడ్డి, రాజేందర్ పాటిల్,ఉగ మొగులయ్య, జ్ఞానేశ్వర్ పాటిల్,మధు, నరస గౌడ్,గైని హనుమంతు, భూమ్ గొండ,రమేష్,నారాయణ, దేవాదాస్,వంచరి,కృష్ణ,తేజ రావు, మాసన్ పల్లి కృష్ణ, హన్మ%శి%డ్డు కురుమ,రామ కిషన్, ఇరిగేషన్ డిఈఈ పవన్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# టి వి టి ఏ యూనియన్ ఆర్థిక సహాయం అందజేత



:-మహబూబాబాద్ :సూర్యాపేట జిల్లా తిప్పర్తి మోడల్ స్కూల్ లో ఒకేషనల్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న, బానోత్ రమేష్ కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ టి వి టి ఏ నేతలు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, సంతాపం వ్యక్తపరిచి, టీచర్స్ అందరి తరపున వసూలు చేసిన 30,000/- ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రఘు మోహన్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగరాజు, స్టేట్ మీడియా అడ్వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బంగారు మైసమ్మ తల్లి పండుగ నిర్వహించారు బోడ రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



:-మరిపెడ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ బంగారు మైసమ్మ తల్లి మాకుల తండా ప్రజలలో వెలుగు నింపాలని మాకులతండ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అనుకున్న ప్రతి పనిలో విజయం సాధించాలని వ్యవసాయ పంటలు మంచిగా పండాలని మాకులతండా అభివృద్ధిలో ముందంజలో ఉండాలని విద్యార్థులు మంచిగా చదువుకోవాలని ఉద్యోగాలు సంపాదించాలని వ్యాపారస్తులకు మంచి లాభాలు రావాలని బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని బోడ రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాకులతండా మరిపెడ మున్సిపాలిటీ మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ రోజు మాకులతండా ప్రజలందరూ బంగారు మైసమ్మ తల్లి పండుగ ఘనంగా చేసుకున్నారు ఈ కార్యక్రమంలో బోడ బావుసింగ్ నాయక్, వాంకుడుత్ హతిరం నాయక్, ఇస్లావత్ ఈరోజీ, బోడ రమేష్ నాయక్,గుగులోతు చందు నాయక్,బోడ వీరన్న నాయక్, ఇస్లావత్ నరేష్ నాయక్,భానోత్ ప్రకాష్ నాయక్, ఇస్లావత్ సూర నాయక్,బాదావత్ దరియాసింగ్, బానోతు విజయ్,బానోతు హేమ, బాదావత్ బావుసింగ్,బోడ రవి,తదితరులు పాల్గొన్నారు.

## అహంకారమా.. కండకావరమా బడుగు వర్గాల ఎమ్మెల్యే పై బలిసిన మాటలు

**ఇది కులాహంకారం కాదా**
**కుక్కతో పోలుస్తూ పత్రికల్లో వార్తలు**
**ఎమ్మెల్యే పిఏకు ఫోన్లలో బెదిరింపులు**



**షాద్ నగర్ డిసెంబర్08:**ఎ మ్మెల్యేను అంతు చూస్తామంటూ హుంకరింపులు మీరు చేస్తే సంసారం.. వాళ్లు చేస్తే వ్యభిచా రమా.మీ భాషా జ్ఞానంఏమైనట్లు.మనోభావాలు మీ ఒక్కరికే తగలడ్డాయా.ఇతరులకు ఉండవా. మండిపడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభిమానులు.నేను చెప్పిన మాటలను కత్తిరించి తప్పు గా చూపారు.. అయినప్పటికీ వారి మనసు నొప్పించినందుకు బాధపడుతున్నాను.. నా వ్యా ఖ్యలను వెనక్కి తీసుకుంటున్నాను.. నిన్న షాద్ నగర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మె ల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టంగా చెప్పిన మాటలు ఇవి..

వివాదం ముగుస్తుంది అని భావించే లోపే రాజకీయంగా రంగు పులుముకున్న ఈ వివాదంలో మరోవైపు ఎదవ వేషాలు..! వివా దా స్పద వ్యాఖ్యలు ఉపసంహరించుకున్న తరుణంలో, అయినప్పటికీ మరికొందరిలో కులగజ్జి తగ్గలేదు.. అహంకారం పోలేదు.. కండకావరం స్పష్టంగా కనిపించింది.. ఒక బడుగు వర్గానికి చెం దిన ఎమ్మెల్యే పై ఉన్న అక్కస్సు తన్నుకుంటూ బయటకు వచ్చింది.. పచ్చి బూతులు తిడుతూ ఫోన్లో కొందరు.

## రాష్ట్రంలో దుర్భర పరిస్థితులపై శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్

తెలంగాణలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని.. ప్రజా సమస్యల పరిష్కారంపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆదివారం ఎర్రవెల్లిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. అనంతరం కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తప్పకుండా ప్రభుత్వాన్ని నిలదీయాలని.. రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందుల విషయంలో బలంగా వాణిని వినిపించాలని కేసీఆర్ సూచించారని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యంగా వ్యవసాయరంగంలో దుర్భర పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలు నెరవేర్చక, నిలబెట్టుకోకపోయిందన్నారు.అరకొరగా రుణమాఫీ చేసి.. రైతుబ



రోసా అనేది ఇంత వరకు లేకుండా చేసి.. కొనుగోలు కేంద్రాలు సరిగా నడపలేని పరిస్థితిపై, బోనస్ ఇవ్వకుండానే ఏదో చేసినట్లుగా నటిస్తూ.. ఇవాళ రైతులను దగా చేసి విజయోత్సవాల పేరిట మరొకసారి వారిని అవమానం పాలు చేస్తున్న వైనంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని రైతులందరికీ బీఆర్ఎస్ తరఫున మేం చెప్పేది ఒక్కటేనని.. మీ గొంతుగా శాసనసభలో, మండలిలో ప్రభుత్వాన్ని అన్ని విషయాల్లో నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశా రు. రైతుబంధు, రుణమాఫీ, బోనస్‌తో పాటు రైతు కూలీలకు ఇచ్చిన హామీలపై ప్రభు త్వాన్ని నిలదీస్తామని మీకు హామీ ఇస్తున్నామన్నారు.గురుకులాల ఎదుకు నీరుగారి పోతు న్నయ్..రాష్ట్రంలోని గురుకులాల్లో ఈ రోజు అధ్వాన్న పరిస్థితులు నెలకొన్నాయి. దాంతో రాష్ట్ర వ్యాప్తంగా బలహీన వర్గాల పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు కావొచ్చు. ఆ పిల్లలందరినీ ప్రభుత్వమే తల్లీ తండ్రి అయి వారి ఆలనపాలన చూసుకుంటుందని ఆ తల్లిదండ్రులు భావిస్తారు. ఈ రోజు హాస్టల్స్‌లో నెలకొన్న దుర్భరమైన తీసుకువచ్చింది.

# జమాతే ఇస్లామి హింద్ ప్రజాసేవకే అంకితం

**పేదలకు వైద్య విద్య అందాలన్నదే లక్ష్యం**
**రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఖాలీద్ జాఫర్**







**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**జమాతే ఇస్లామి హింద్ ప్రజాసేవకే అంకితమని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఖాలీద్ జాఫర్ తెలిపారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలో ఉన్న జమాతే ఇస్లామి హింద్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జమాఅత్ ఏ ఇస్లామీ హింద్ గత 75 సంవత్సరాలుగా ప్రజాసేవలో నిమగ్నమై ముందుకు వెళుతుం దని స్పష్టం చేశారు. నిరుపేదలు అవసరార్థులకు సహాయం చేయడం బాధితులకు ఉపశమనం అందించడమే లక్ష్యమ న్నారు. వితంతువులకు ఆర్థిక సహాయం అనాథలు నిరాశ్ర యులైన పిల్లల చదువులకు సహాయపడడం వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యకలాపాలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో క్లినిక్లు మల్టీ స్పెషాలిటీ నడుపుతుందన్నారు. ఈ ఆసుపత్రుల్లో పేదలకు ఉచితంగా చికిత్స అందించడం జరుగుతుందని వివరి ంచారు. సాంకేతిక విద్యాభ్యాసం చేయాలనుకుంటున్న నిరుపేద విద్యార్థులకు సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. తెలంగా ణలోని వివిధ ప్రదేశాలలో కంప్యూటర్ కేంద్రాలు నడుపు తుందని చెప్పారు. ఇక్కడ విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఉచి తంగా లభిస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమ కార్యక్ర మాలతో పాటు జమాఅత్ ఎ ఇస్లామీ హింద్ సమాజం నుండి చెడులను నిర్మూలించడానికి సన్మార్గాన్ని మంచి పనులను ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుందని చెప్పారు. సమాజంలో శాంతిని ప్రశాంత వాతావరణాన్ని కాపాడడానికి కృషి చేస్తుందని వివరించారు. మానవాళికి సరైన మార్గం చూపించడానికి బల హీన వర్గాలు వెనుకబడిన తర గతు ల సామాజిక సమానత్వం కోసం ప్రయత్నిస్తుందని చెప్పారు. మెరుగైన పరిపాలన కోసం ప్రజలకు మేలు చేసే విధానాల కోసం తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని జమాఅతె ఇస్లామీ హింద్ గుర్తు చేస్తుందని చెప్పారు. ఈ ప్రభుత్వం న్యాయం చేస్తుందని మైనారిటీలు ఆశిస్తున్నారని తమకే కాదు ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలందరికీ న్యాయం చేస్తుందని తమకు నమ్మకం ఉందన్నారు.ప్రభుత్వసంస్థల్లో ముస్లింలకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడం దిగజారుతున్న శాంతిభద్రతల పరిస్థితి పెరుగుతున్న నిరుద్యోగం వంటి సమస్యలు తక్షణం పరిష్కరించవలసిన అవసరం ఉందన్నారు. ఖమ్మం వరదలు భారీ ప్రాణ ఆస్తి నష్టాలకు కారణమయ్యాయని జమాఅతె ఇస్లామీ హింద్ నాయకత్వం ఖమ్మం కార్యకర్తలు సకాలంలో స్పందించి వరద బాధితులకు సహాయం అందించడం జరిగిందన్నారు. పునరావాస కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నట్లు వివరించారు. జమాఅత్ బృందం 5 వేల కన్నా ఎక్కువ మంది బాధితులను గుర్తించి రేషన్ కిట్లు ఆహార ప్యాకెట్లు పాత్రలు గృహోపకరణాలను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. అంతేకాదు ఇళ్లు ధ్వంసమైన కొందరికి ఆశ్రయం కల్పించడం జరిగిందన్నారు. వరదల వల్ల నష్టపోయిన వ్యాపారస్తులకు సహాయసహకారాలు అందించినట్లు చెప్పారు. బాధితులలో అవసరమైన వారికి వీల్ చైర్లు ఈ-రిక్షాలను అందించే ఆలోచనలు కూడా ఉన్నామని స్పష్టం చేశారు. హైదరాబాదులో జలాశయాల పరిసరాలలో చట్టవిరుద్ధంగా కట్టిన నిర్మాణాలు భవనాల కూల్చివేత కార్యక్రమం హైడ్రా చేపట్టింది కానీ ఈ కూల్చివేతల పట్ల ప్రజల్లో ముఖ్యంగా కూల్చివేతలకు గురయిన ప్రాంతాల్లో నివాసాలను కోల్పోయిన వారిలో వ్యతిరేకత ఆగ్రహావేశాలు ఆందోళనలు ఉన్నాయన్నారు. చెరువులు నాలాలు ప్రభుత్వ ఆస్తులను కాపాడే బాధ్యత అధికారాలు ప్రభుత్వానికి ఉన్నాయని అయితే పేద ప్రజల పట్ల సానుభూతితో వ్యవహరించాలని జమాఅతె ఇస్లామీ హింద్ విజ్ఞప్తి చేస్తుందని చెప్పారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిస్థితి దిగజారడం ఆందోళన కలిగిస్తుందన్నారు. మెదక్‌లో ఉద్రిక్తతల తరువాత విద్వేష శక్తులు ఆసిఫాబాద్ జిల్లా జైనూర్‌లో మస్జిదులపై దాడులకు పాల్పడ్డాయని ముస్లింల వ్యాపారాలు ఆస్తులను ధ్వంసం చేశారన్నారు. ఈ విద్వేష శక్తులు సికింద్రాబాద్ జహీరాబాద్‌లో కూడా సమస్యలను సృష్టిస్తున్నాయని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించాలన్నారు. గత ప్రభుత్వకా లంలో ఇలాంటి సంఘటనలు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. తెలంగాణ పోలీసులు శాంతిభద్రతలు కాపాడ్డానికి సత్వర చర్యలు తీసుకొని సమాజంలో శాంతి సామరస్యాలు కాపా డాలని పేర్కొన్నారు. వక్ఫ్(సవరణ) బిల్లు 2024 విషయంలో జమాఅతె ఇస్లామీ హింద్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంద న్నారు. ప్రతిపాదిత సవరణలు వక్ఫ్ ఆస్తులకు నష్టం కలిగిస్తా యని వక్ఫ్ ఆస్తుల నిర్వహణను దెబ్బతీస్తాయని జమాఅత్ భావిస్తుందని పేర్కొన్నారు. ఈ బిల్లు మైనార్టీలకు రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులకు దెబ్బ తీస్తుందని చెప్పారు. దేశవ్యా ప్తంగా వక్ఫ్ సంస్థల స్వేచ్ఛా స్వతంత్రాలకు విరుద్ధమైనదని కాంగ్రెస్ ఈ బిల్లును వ్యతిరేకించడాన్ని జమాఅత్ ప్రశ్నిస్తుం దన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల దురాక్రమణలు తొలగించి దుర్వినియోగాన్ని అరి కట్టి వక్ఫ్ ఆస్తులను కాపాడాలని కోరుతుం దన్నారు. తెలం గాణ ప్రభు త్వం ఈ సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసు కోవాలని అలాగే మెరుగైన సమాజనిర్మాణంలో జర్నలిస్టులు తమ పూర్తి పాత్ర పోషించాలని సామరస్యాన్ని భంగపరిచే ఫేక్ వార్తలు వదంతులు వ్యాప్తి చెందకుండా చూడాలని కోరుతు ందని పేర్కొన్నారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను హైలైట్ చేయడం ద్వారా ప్రజా సంక్షేమం కోసం పని చేయాలని విజ్ఞప్తి చేస్తుందని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర సెక్ర టరీడాక్టర్ ఫసీవుల్లాహ్ షారుఖ్ యజ్దానీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ బా సిత్ పట్టణ అధ్యక్షులు షేక్ జహంగీర్ తది తరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల పురవీధుల్లో ద్విచక్ర వాహనాల్లో ర్యాలీ.అట్టహాసంగా ప్రారంభమైన పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**గురువులకు పూర్వ విద్యార్థుల ఘనసన్మానం**



**కళ్యాణదుర్గం :**ఆనాటి మరువని మదర స్మృతులు మరి ఎన్నెన్నో అని ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థులును పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కుందుర్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-87 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా కొనసాగింది. అంతకు మునుపు రామస్వామి దేవాలయంలో పూజలు చేసినంతరం, బ్యానర్ చేతబూని కారు, ద్విచక్ర వాహనాలలో పూర్వ విద్యార్థులు ర్యాలీ ప్రధాన వీధుల గుండా వినూత్న రీతిలో చేపట్టడం గ్రామ ప్రజలను ఆలోచింపజేసింది. తొలత సరస్వతీ దేవికి పూజలు చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, ఆలూరు, సత్యనారాయణ శాస్త్రి, బీసీ తిమ్మప్ప, అనిల్, తదితరులు విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడారు. పూర్వ విద్యార్థుల కలయిక అపూర్వమన్నారు. ప్రతి ఒక్కరూ సమాజసేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. పూర్వ విద్యార్థులు సమాజ సేవకు కొంత ఏమైనా సేవలందించడానికి మనమందరం ముందుకు రావాలని కోరారు. నాటి జ్ఞాపకాలను నేడు తీపి గుర్తుగా నెమరు వేసుకున్నారు అందరు స్నేహితులు. అనతి కాలంలోనే 38 ఏళ్ల అనంతరం ఒకే వేదికపై కలవడం సంతోషానికి అవధులు లేవన్నారు. అందరి కళ్ళలోనూ చెప్పలేని ఆనందం చిన్ననాటి మిత్రులు కలుసుకొని వారి ఆనందానికి హద్దులు లేవన్నారు. అందుకు కుటుంబ సమస్యలు ఇతర ఇబ్బందులును అప్యయంగా పలకరించారు. ఒకరి నొకరు గురించి చిన్ననాటి మధుర స్మృతలను, ఆనాటి చిలిపి చేష్టాలను గుర్తు చేసుకున్నారు. ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు పాఠశాలలో కలుసుకొని చిన్ననాటి సంబరాల్లో ఎంతో ఆనంద ఉత్సవాల మధ్యన రోజంతా ఆత్మీయ కలయిక గడిపారు. ప్రతి ఏటా స్నేహితులకు కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఒకరి కష్టాల్లో ఒకరు పాలు పంచుకొని విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకున్నారు. ఇలా చిన్ననాటి స్నేహితులంతా కలుసుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. వివిధ ప్రాంతాలలో వివిధ వృత్తులలో వివిధ వ్యాపారాల్లో ఉద్యోగాల్లో ఉన్నటువంటి అప్పటి విద్యార్థులంతా ఏకమై ఉపాధ్యాయులు సమక్షంలో అపూర్వ కలయికని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యా బోధన చేరవేసిన గురువులు కు విద్యార్థులు ఆరాధించారు. వీరికి పూర్వ విద్యార్థులు దృశ్యాల కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. కాగా 38 సంవత్సరాల తర్వాత తమ పాఠశాలలో పూర్వ విద్యార్థుల కలయిక జరగడం అభినందనీయమన్నారు. విద్యను అందించిన విద్యార్థులు ఒకే చోటికి చేరడం గత మధురస్మృతులను నెమరు వేసుకోవడం ఆనందించదగ్గ విషయమన్నారు. అందరూ ఒకే చోట కలవడమే కాకుండా సమాజానికి తమ వంతుగా విచ్చేసి సహాయాన్ని చేరవసి సేవా సేవకులుగా గుర్తింపు పొందాలని కోరారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ నిర్వహణ కార్యక్రమం అంటే ఎంతో కష్టంతో కూడుకున్న పని అని అలాంటి పనిని పూర్వ విద్యార్థులు ఎంతో సమయాన్ని వెచ్చించి అందర్నీ కలపాలని ఆకాంక్షతో ఆత్మీయ కార్యక్రమం నిర్వహించడం చాలా గర్వంగా ఉందన్నారు. పూర విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడం పట్ల విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. మేము విద్యను నేర్పిన విద్యార్థులు తమ కళ్ళముందే ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడడం మాకు ఎంతో ఆనందపరిచే విషయం అన్నారు. విద్యార్థులందరూ కలిసి మీ బ్యాచ్ లో అత్యంత ఆర్థికంగా ఆరోగ్యంగా ఇబ్బంది పడుతున్న మిత్రులకు సహాయ సహకారాలు అందించాలని, తమ పాఠశాల అభివృద్ధికి ఏంతో సాయం చేసేలా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

నాటికి నేటికి ఏనా టికి ఉన్నత స్థాయికి అంతేగాని పొందేలా మంచి ఆణి ముత్యా లును అందించిన గొప్ప కుందుర్పి విద్యాలయం అనడంలో సందేహం లేదు. ఈ కార్యక్రమంలో రాధాకృష, పణి, కోదం దరాములు, సోమశేఖర, మోహన్ బాబు, రామాంజనేయులు, నాగేంద్ర, సరస్వతి, లక్ష్మి, శ్రీవాణి, 37 మంది పూర్వవిద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో జెడి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

**ఉచిత హెల్త్ క్యాంప్ కి విశేష ఆదరణ**

**భద్రాచలం :**జెడి ఫౌండేషన్ అంబికా మొబైల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో స్థానిక నన్నపనేని హై స్కూల్లో ,ఖమ్మం శ్రీ సాయి ఈఎన్టి హాస్పిటల్ వారిచే హెల్త్ క్యాంప్ కి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ హెల్త్ క్యాంప్ ని చాం బర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కంభంపాటి సురేంష్ మరియు, ధనికొండ శ్రీనివాస్, ప్రముఖ వ్యాపారస్తులుహార్లిక్స్ సుబ్బారా వుప్రా రంభించారు. ఉదయం నుండే పలువురు ప్రజలు ఈ క్యాంప్ నందు పేర్లను నమోదుచేసుకొని, వివిధ రకాల సమస్యలకి డాక్టర్లకి వివరించి, ఈ క్యాంప్ నందే ఉన్న ఉచిత పరీక్షలు, ఎండోస్కోపి, షుగర్ టెస్ట్ లు చేయించుకొని ,ఉచితంగా మందు లు కూడా తీసుకున్నారు. 250 మంది కి పైగా ప్రజలు ఇక్కడ పరీక్షలు చేయించుకొని మందులు తీసుకొన్నట్లు జేడీ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ క్యాంప్ నందు



శ్రీ సాయి ఈ ఎన్ టి అధినేత డా. సామల అమరనాథ్, స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డా. అమరనాథ్ మాట్లాడుతూ.. ఈ మెడికల్ క్యాంప్ విజయవంతం కావడానికి సహకారాన్ని అందించిన జేడీ ఫౌండేషన్ కి జేడీ ఫౌండేషన్ కన్వీనర్ మురళీమోహన్ కుమార్ కి, అంబికా మొబైల్స్ వారికి కృతజ్ఞతలు తెలి పారు. ప్రతి గ్రామానికి ఇటువంటి మెడికల్ క్యాంప్ లు అవసరం ఉందని, వివిధ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబికా మొబైల్స్ అధినేత గొం ప సురేష్, జేడీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలుసుకున్న కొందుర్గు మండలం యువ నాయకుడు నరేందర్

**రంగారెడ్డి జిల్లా, యువజన కాంగ్రెస్ సెక్రటరీ గా నియమితులైన కొందుర్గు మండలం నరేందర్**



**షాద్ నగర్ డిసెంబర్08:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కోందుర్గు మండలనికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నరేందర్ కి రంగారెడ్డి జిల్లా, యువజన కాంగ్రెస్ సెక్రటరీ గా నియమితులై సందర్భంగా కొందూర్గు మండల నాయకులు, ప్రజలు కొనియాడారు.ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొన్నారు. నరేందర్ ని అభినందిస్తూ శాలువాతోఎమ్మెల్యే సన్మానించారు. గెలుపొందడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తన గెలుపు కారణమైన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన జనరల్ సెక్రెటరీ అందె మోహన్,కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు అందరికీ నరేందర్ ధన్యవాదాలు తెలిపారు.

# అదుపు తప్పి గుంత లోకి దూసుకెళ్లిన మాంటిస్సోరి స్కూల్ బస్సు ఫిట్నెస్ లేని బస్సు, మద్యం మత్తులో డ్రైవర్

**గాయలపాలైన విద్యార్థులు**



**షాద్ నగర్ డిసెంబర్08:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం విజయ్ నగర్ కాలనీలో ఉన్న మాంటిస్సోరి స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు రోజు లాగే శనివారం సాయంత్రం స్కూల్ వదిలాక స్కూల్ బస్సులో తిరిగి ఇళ్లకు వెళ్తుండగా, బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంత లోకి దూసుకెళ్లింది. దీంతో బస్సు లో ఉన్న విద్యార్థులు ఒక్కసారిగా అరుపులు కేకలు వేయడంతో.గమనించిన స్థానికులు విద్యార్థులను కాపాడే ప్రయత్నం చేశారు. 10 మంది విద్యార్థులకు గాయాలవ్వగా,7 వ తరగతి చదువుతున్న విద్యార్థి పోతుల నందీశ్వర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రస్తుతం నందిశ్వర్ షాద్ నగర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. డ్రైవర్ మద్యం మత్తులో ఉండటమే ప్రమాదానికి కారణమని తెలుస్తుంది. విద్యార్థుల తల్లితండ్రుల ఫిర్యాదు మేరకు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.షాద్ నగర్ మాంటిస్సోరి పాఠశాల స్కూల్ బస్సు ప్రమాదంలో తీవ్ర గాయాలతో వివ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న 7 వ తరగతి నందిశ్వర్ ను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి.

# సహజ వనరులైన మట్టి, సున్నం, సిమెంట్ కలిపి ఇటుకలు తయారీ చేసుకొని గృహాలు నిర్మించుకోండి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**భద్రాచలం :**మన గ్రామంలో దొరికే సహజ వనరులతో మట్టి, సున్నం, సిమెంటు కలిపి తయారుచేసిన ఇటుకలతో మనకు కావలసిన హంగులతో ఇంటిని మొదలుకొని వివిధ కట్టడాలు నిర్మించుకొని గాలి వెలుతురు సక్రమంగా వచ్చే విధంగా ఏర్పాటు చేసుకుంటే ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాక తక్కువ పెట్టుబడితో అందమైన నివాస గృహాలు కట్టుకోవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో మట్టితో సాంప్రదాయ కట్టడాలు, గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో, పర్యావరణానికి అనుకూలంగా మంచి మన్నిక కలిగిన నిర్మాణాల కొరకు తయారు చేస్తున్న మట్టి ఇటుకులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలో ఇంటి నిర్మాణాలు కూడా పాతకాలపు కట్టడాలు తక్కువ పెట్టుబడితో పర్యావరణానికి హాని కలిగించకుండా మట్టితో అందమైన నివాస గృహాలు నిర్మించుకొని జీవనాధారం సాగిస్తే ఎటువంటి అనారోగ్యాలు దరిచేరకుండా ఆరోగ్యంగా పది కాలాలపాటు జీవించవచ్చని అన్నారు. మట్టితో తయారు చేసిన ఇండ్లు, టాయిలెట్లు బాత్రూములు మరియు అంగన్వాడి సెంటర్లు ప్రతిదీ మనకు ఇష్టమైన పద్ధతిలో నిర్మించుకోవచ్చని, వీటిని నిర్మాణానికి ఏమీ అంత ఖర్చు కాదని,



సహజంగా ప్రతి గ్రామంలో చెరువులు, వాగులు, సెలయేర్లు పరిసరాలలో రకరకాల రాళ్లు లభ్యమవుతాయని, మన పంట పొలాల్లోనే మనకు కావలసినంత మట్టి దొరుకుతుందని, ఇటికల తయారీకి 9 బొచ్చల మట్టి, ఒక బొచ్చే సిమెంటు, ఒక కేజీ తెల్ల సిమెంటును కలిపి కావలసిన సైజులో ఇటుకలు తయారు చేసుకొని వెదురు కర్రలతో మనకు కావలసిన రీతిలో అందమైన ఇంటి నిర్మాణాలు తక్కువ సమయంలో పూర్తి చేసుకోవచ్చని అన్నారు. మట్టి ఇటుకల తయారీ గురించి గతంలో కొంతమందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ తీసుకున్న గిరిజనులు వారి వారి గ్రామాలలో అవగాహన కల్పించి మట్టి ఇటుకలు తయారు చేయడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. స్వచ్ఛందంగా వారి వారి గ్రామాలలో మట్టి ఇటుకలు తయారు చేసుకుని జీవనోపాధి పెంపొందించుకోవడానికి ముందుకు వచ్చే గిరిజన నిరుద్యోగ యువకులకు ఇటుకలు తయారు చేసే యంత్రాన్ని అందించడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు. మట్టితో తయారుచేసిన ఇండ్ల వల్ల అన్ని కాలాలలో వాతావరణం అహ్లాదకరంగా ఉండి ఎటువంటి రుగ్మతలు దరిచేరకుండా మంచి ఆరోగ్యంగా జీవించవచ్చని, అలాగే ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏమైనా ప్రమాదం సంభవించిన ఇటువంటి గృహాలలో నివసించే గిరిజనులకు ఎటువంటి ప్రాణ నష్టం అనేది జరగదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వీరాపురం రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



**కరక గూడెం :**కరకగూడెం మండలం వీరాపురం క్రాస్ రోడ్ లో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడడంతో ఆళ్లపల్లి మండలం నడిగూడెం గ్రామానికి చెందిన పాయం రవితేజకు తీవ్ర గాయాలు అయిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గాయపడిన పాయం రవితేజను కరకగూడెం ఎస్సై రాజేందర్ 108 వాహనంలో మణుగూరుకు తరలించారు.

# 300 కే ఇంటింటికి ఇంటర్నెట్ సౌకర్యం



**మద్దూరు, ( డిసెంబర్ 8 ) :** రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రారం భించిన టి ఫైబర్ సేవలను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించగా ఈ కార్యక్రమాన్ని మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రారం భించారు. ఈ పథకం ద్వారా ఇంటింటికి 20 ఎంబీబీఎస్ వేగంతో నెలకు 300 రూపాయలకే కనెక్షన్ పొందవచ్చు అని,మొబైల్, కంప్యూటర్, టీవీ లకు కనెక్షన్ ఇచ్చుకోవచ్చని అన్నారు. ఈ పథకం ద్వారా 150 పౌర సేవలను కూడా పొందవచ్చు అని తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్ నరసింహ,మల్లికార్జున్, మహిపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శంకరన్న కి అండగా బీసీ సేన కేసీఆర్ కుటుంబం తెలంగాణ సమాజానికే క్షమాపణ చెప్పాలి.బర్క కృష్ణ

**తిట్టడం కాదు తరిమికొట్టే రోజే వొస్తది చూస్తూ ఉండు.పసుపుల ప్రశాంత్**

**బీసీ లకు ఒక న్యాయం మీకొక న్యాయమా**



**షాద్ నగర్ డిసెంబర్08:** ఆదివారం బీసీ సేన ఆధ్వర్యంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారిపై వెలమలు చేసిన వాక్యాలను ఖండిస్తూ మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సేన జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ గారు తిట్టాడేమో కానీ తరిమికొట్టే రోజే వొస్తది గుర్తుపెట్టుకోండి రజాకార్ల ను తరిమికొట్టిన గడ్డ తెలంగాణ, రాష్ట్రం ఏర్పాటు కోసం 1200 వందల మంది ప్రాణ త్యాగం చేసిన గడ్డ ఇది..మీరు రాష్ట్రంలో 10 ఏండ్ల పాటు ఎంత అరాచకం చేశారో తెల్సి ఆవేశంలో మాట్లాడిన మాట్లలని ఈరోజు కాంట్రవర్సి చేస్తారా? మేము వీర్లపల్లి శంకర్ గారి మాటలను సమర్థించలేదు కానీ ఆయనతో 24 గంటల్లో క్షమాపణ చెప్పించటాన్ని ఖండిస్తున్నాం ఎందుకంటే తెలంగాణ రాకముందు ఒచ్చిన తర్వాత 10 ఏండ్లలో బహిరంగ సభలలో, ప్రెస్ మీట్ లల్లో మీరు ఎన్ని భూతులు మాట్లాడిండో అందరూ చేసింద్రు అప్పుడు మనోభావాలు దెబ్బ తినలేవా?కుల వృత్తులను మర్చిపోయి మంచి కంప్యూటర్లు పట్టే రోజులు ఒచ్చిన తర్వాత గోర్లు,బర్లు,చేపలు,ఇస్త్రీ పెట్టెలు ఈతచెట్లు ఇచ్చి మా మనోభావాలు దెబ్బతినలేదా? పోలీసులను హరీష్ రావు, కేటీఆర్ లంజాకొడుక మక్యాలౌడే అంటే మనోభావాలు దెబ్బతినలేదా కెసిఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్ర ప్రజ లకు వాళ్లు చేసిన అన్యాయానికి కాళ్ళు మొక్కి క్షమాపణ చెప్పిన తక్కువే అని అన్నారు మా బీసీ ఎమ్మెల్యే శంకరన్న దుర్భాషలు ఆడిన వాడితో వెంటనే క్షమాపణ చెప్పించాలి వాడిపై క్రిమినల్ కేసు నమోదు చెయ్యాలి లేని యెడల బీసీ సేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం ఈ కార్యక్రమలో బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు నరేష్ గారు,
పారుఖ్ నగర్ మండల అధ్యక్షులు కుమ్మరి మల్లేష్ నందిగామ కుమ్మరి కృష్ణ (కిట్టు)బీసీ నాయకులు లక్ష్మణ్,సత్యం ,శేఖరప్ప,రాజేందర్,బుద్ధ నర్సింహ, అశోక్ గౌడ్,రాజమోని రాజు, లింగం యాదవ్,అభిలాష్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# చౌదరిగూడ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**చౌదరిగూడ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా - ఎమ్మెల్యే**



**షాద్ నగర్ డిసెంబర్08:**రంగారెడ్డి జిల్లా చౌదరిగూడ మండలం కేంద్రంలో 5 వ సీజన్ చౌదరిగూడ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించారు. ఈ కార్యమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.గతంలో అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం అయ్యిందని, ప్రణాళిక బద్దంగా అభివృద్ధి జరగలేదు అని పేర్కొన్నారు. కానీ నేడు ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తున్నాను అని తెలిపారు. అతి త్వరలో అన్ని కార్యాలయాలు నిర్మించి మండల వాసుల కష్టాలను తీరుస్తాను అని తెలిపారు. ఉమ్మడి కొందుర్గ్ మండలం ను నియోజకవర్గంలో ఒక గొప్ప,అభివృద్ధి చెందిన మండలాలు గా తీర్చిదిద్దుతాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు,కొందుర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పీ.ఏ.సి.ఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి,మాజీ ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, బీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు చంద్రశేఖర్,మాజీ వైస్ ఎంపీపీ ఇజాజ్,మాజీ వైస్ ఎంపీపీ చంద్ర బాబు,మాజీ సర్పంచులు బాలరాజు, సలీం,నాయకులు ఖదీర్, పాపయ్య,గోపాల్, శివ,గోపాల్ రెడ్డి,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ మండలం ఖాన్ దొడ్డి గ్రామ దేవత అయిన తాయమ్మ అమ్మ వారి జాతర కు హాజరైన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**8/12/2024/ నారాయణపేట జిల్లా :**లితెలంగాణ రాష్ట్ర మక్తల్ తొలి శాసనసభ్యులు గా"శ్రీ.చిట్టెం రామోహన్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు,మాజీ సర్పంచ్ జయ లక్ష్మి తిప్పయ్య, శివప్ప, నర్సిం హారెడ్డి,ఈశ్వర్ యాదవ్,అశోక్ గౌడ్,జె.సాగర్,బండారి ఆనంద్.రాజు.తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల సర్టిఫికెట్ కోసం రెండు సంవత్సరాల పోరాటం

**ఎమ్మెల్యే అమిలినేని చొరవతో. సర్టిఫికెట్ జారీ కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం**



**కళ్యాణదుర్గం :**కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన అక్కులప్ప గారి కురుబ రామాంజినేయులు జనవరి 2022 సంవత్సరం లో యాక్స్ డెంట్ జరిగి కుడు కాలు పూర్తిగా డ్యామేజ్ అయింది. నడవలేని స్థితిలో ఉన్నాడు. సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఎన్ని సార్లు అస్పత్రి, సచివాలయాలు చుట్టూ తిరిగిన ఫలితం రాలేదు. ప్రజావేదిక వద్ద అప్పట్లో దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్ పెట్టి ఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్ర బాబు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సదరం సర్టిఫికెట్ జారి అయ్యేలా చూసారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అదేశలతో.. స్థానిక గ్రామ టిడిపి నాయకులు ఉప సర్పంచ్ కురుబ మల్లికార్జున, మారెప్ప, రంగారెడ్డి, యూ.రామాంజినేయులు,గ్రామ అధ్యక్షులు చాకలి వెంకటేశులు, ముదేప్ప ఉమేష్, పెద్దరామప్ప రమేష్, తదితరులు వారి ఇంటి వద్దకు వెళ్లి సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది.

# క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి తొర్రూరు ఎస్సై ఉపేందర్



**తొర్రూరు :**క్రికెట్ క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని తొర్రూరు ఎస్సై జి.ఉపేందర్ అన్నారు.క్రిస్మస్ వేడుకల సందర్భంగా మండలంలోని హరిపిరాల గ్రామంలో గత 14 సంవత్సరాలుగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్స వాలను ఆదివారం ఎస్సై ఉపేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్స వాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.క్రీడలతో స్నేహభావం పెంపొందిస్తాయన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని,ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని కోరారు. క్రికెట్ నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకల సందర్భంగా రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడలు నిర్వహించుకుంటున్నామని, ఈనెల 8న ప్రారంభమైన క్రికెట్ పోటీలు ఈనెల 25న ముగిస్తుందన్నారు. ప్రథమ బహుమతిగా
రూ. 30,016, ద్వితీయ బహుమతిగా రూ.20, 016, తృతీయ బహుమతిగా రూ.10, 016, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా రూ.5016, మ్యా న్ ఆఫ్ ది మ్యాచ్ కు రూ.3016, బెస్ట్ వికెట్ కీపర్ కు రూ.2516, బెస్ట్ బౌలర్ కు రూ. 516 బహుమతులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా అం దిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల కిషన్ రెడ్డి, భైరుపాక వెంకన్న, యువజన నాయకులు పరుశు రాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా



**తేదీ, డిసెంబర్, 08, 2024 నిర్మల్ జిల్లా :** తానూర్ మండలంలోని
ఆదివారం ఈరోజున తానూర్ మండలంలోని దౌల్తాబాద్ లో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ గారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు కాంగ్రెస్ పార్టీ ఏది అయితే ఎలక్షన్ సమయంలో హామీలు ఇవ్వడం జరిగిందో వాటికి అమలు పరుస్తున్న విషయాన్ని వివరంగా చెప్పడం జరిగింది ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా ఇచ్చిన హామీలు అమలు చేసేది ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ చేస్తున్న పనులు బిజెపి పాలిత రాష్ట్రాలలో లేవు అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఫరూక్, దిగంబర్ పటేల్, నా రాయణ రావు, చంద్రశేఖర్, సంజు పటేల్, డైరెక్టర్ రామనాథ్, మౌలాల ఖాన్ సబ్, పాల్గొన్నారు

# ఇన్ స్పైర్ మేళాలో సత్తా చాటిన భైంసా కేజీబీవీ విద్యార్థులు




**రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల రూపొందించిన ప్రాజెక్టు ఎంపిక జిల్లాలోని 18 కేజీబీవీల్లో భైంసా కేజీబీవీకి దక్కిన ఘనత**

**తేదీ, డిసెంబర్, 08, 2024**
**నిర్మల్ జిల్లా :**భైంసా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రభుత్వం, విద్యాశాఖ సంయుక్తంగా రెండు రోజుల పాటు నిర్మల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్ స్పైర్ మేళాలో భైంసా కేజీబీవీ విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలలోని 10వ తర గతికి చెందిన విద్యార్థులు జె.అంకిత, ఎల్.శ్వేతలు రూపొందించిన అవిష్కరణ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యింది. ఆకస్మికంగా వర్షాలు కురిసిన సమయంలో చాప ద్వారా వరి ధాన్యాన్ని కాపాడుకునే విధానం పై విద్యార్థుల చేపట్టిన అవిష్కరణ అం దరి మన్ననలను పొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యింది . భైంసా కేజీబీవీ ప్రిన్సిపల్ అప్పాల జ్యోతి సారధ్యంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు సీహెచ్ శైలజ గైడ్ టీచర్ గా పాఠశాల విద్యార్థు లు ఇన్ స్పైర్ మేళా లో పాల్గొని అందరూ ఆలోచింపచేసేలా ప్రదర్శన చేపట్టారు. జి ల్లా స్థాయి ఇన్ స్పైర్ మేళాకు మొత్తం 128 ప్రదర్శనలు రాగా వీటిల్లో నుంచి 13 ప్రదర్శనలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. ఇందులో భైంసా కేజీబీవీ విద్యార్థులు చేపట్టిన ప్రదర్శన ఉండటం విశేషం. జిల్లాలో 18 కేజీబీవీ పాఠశాలలు ఉండగా రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ మేళాకు భైంసా కేజీబీవీ పాఠశాల ఒకటే ఎంపిక కావడం గమనార్హం.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శివతత్త్వం: నిత్యం.. సత్యం.. అనంతం

పరమశివుడు అర్ధనారీశ్వరుడు. ఆదిభిక్షువు. భక్త వత్సలుడు. బోళాశంకరుడు. నిర్వికారుడు, నిరాకారుడు, నిరాడంబరుడు. ఇన్ని వేదాంత లక్షణాలున్న ఈశ్వరుడు ఏ శివక్షేత్రంలో చూసినా లింగాకారంలోనే కనపడతాడు కాని శరీరాకృతిలో దర్శనమివ్వడు. అదెలాగంటే ఒక వృత్తం తన ఆకారంలో చాలా గొప్పది. అది అనంతమైన మోతాదులో పెరుగుతూ వెళ్లినా దాని కేంద్రం ఒక్కటే. పరిపూర్ణ తత్త్వమనేది ఒక గోళానికి చెందింది. పరిపూర్ణమైన దానిలోని భాగాలన్నీ పరిపూర్ణాలే అని తెలుసుకోగలగడమే ఆధ్యాత్మిక సాధన! అందుకే పౌరాణికవేత్తలు సృష్టి యావత్తూ శివలింగమేనంటారు. అన్ని స్పందనలూ, చేతనలూ ఈశ్వరుడిలోనే, ఈశ్వరుడి వల్లనే అంటారు! అందుకే అటు అనంతం ఇటు అనంతం, పైన అనంతం, కింద అనంతం చుట్టూ తిరిగి చూస్తే సర్వం లింగాకారమే... అదే శివతత్త్వం.



మహేశ్వరుని వంటి నిరాడంబరుడు మనకెక్కడా దర్శనమివ్వడు. గజచర్మం కట్టుకుంటాడు. చేతిలో కపాలం పట్టుకుని బిచ్చమెత్తుకుంటాడు. కాష్టాలవాడలో కాపురముంటాడు. విషపు నాగులను మెడనిండా మాలలుగా ధరిస్తాడు. రుద్రాక్షపూసల్ని వంటినిండా అలంకరించుకుంటాడు. ఆయన సిగలో చంద్రుడున్నాడని గొప్పలు పోదామంటే అదీ కుదరదు. ఆ శిరస్సున ఉండే చంద్రుడు వెన్నెల సోనలు కురిపించే నిండు చందురుడేమీ కాదు. సన్నని చంద్రరేఖ. పోనీ, సరైన వాహనమైనా ఉందా అంటే లేదు. ముసలి ఎద్దునెక్కి ఊరేగుతాడు. ఆయనని సేవించే పరిజనం ఏమైనా పెద్దవాళ్లా అంటే ప్రమద గణాలు, భూతగణాలే. అయితేనేం, వారితోనే ఆయన జగత్ ప్రసిద్ధుడయ్యాడు.

### మహా విరాగి

ఎంత పేదవారయినా సరే, పెళ్లికి పట్టుబట్టలు కట్టుకుంటారు, వంటికి చందనాలు అద్దుకుంటారు. సుగంధ పరిమళాలతో కూడిన పూదండలను అలంకరించుకుంటారు. వేగంగా సంచరించే పక్షినో, జంతువునో వాహనంగా చేసుకుంటారు. పెళ్లికి అందరూ రాగలిగేందుకు అనువైన ముహూర్తాన్ని చూసి పగలు లేదా సాయంత్రం పెళ్లి పెట్టుకుంటారు. కానీ, పరమ విరాగి అయిన శివుడేమో పెళ్లికి కూడా గజచర్మమే కట్టుకు తిరుగుతాడు. ముసలి ఎద్దునెక్కి వూరేగుతాడు. ఏ వాసనా లేని తుమ్మిపూలు చాలంటాడు. బూడిద పూసుకు తిరుగుతాడు. ఒక విందూ లేదూ, వినోదమూ లేదు. తన భక్తులు తనకు నవకాయ పిండివంటలు వండి నివేదించనక్కరలేదు. కటిక ఉపవాసముంటే చాలంటాడు. తనకోసం ఒక పూట మేలుకుని ఉంటే మంచిదంటాడు.

### ప్రతి చర్యలోనూ అంతులేనంతటి అంతరార్థం

శివుణ్ణి దిగంబరుడంటారు. దిగంబరుడంటే దిక్కులే వస్త్రాలుగా కలిగినవాడని అర్థం. అందుకే ఆయన సర్వాంతర్యామి అయ్యాడు. లోకంలో ప్రతివారు కీడును పోగొట్టుకోవడానికి, సంపదలు పొందడానికి మంగళకర ద్రవ్యాలైన సుగంధ చందనాదులను ధరిస్తారు. ఇవి మళ్లీ కోరికలు పుట్టిస్తాయి. కోరికలు లేనివాడయిన శివునికి వీటితో పనిలేదు. అందుకే అన్నింటికీ దూరంగా ఉంటాడు. భాగ్యవంతుడు కాకున్నా కోరిన వారికి సకల సంపదలను ప్రసాదిస్తాడు. సంచరించేది శ్మశానంలోనే అయినా, లోకాన్నిటినీ శాసించగలడు. తనకే సంపదలూ లేకపోతేనేం, ఆయన అనుగ్రహమే గొప్ప సంపద. అంటే మనకు ఏమీ లేకపోయినా, అవతలి వారికి ఇవ్వాలన్న మనసు ఉంటే చాలనీ, పైపై ఆడంబరాలు లేకున్నా, గొప్ప కార్యాలు సాధించడానికి అదేమీ అడ్డం కాదన్నది ఆయన రూపంలోని, చర్యలలోని అంతరార్థంగా భావించాలి.

### అర్ధనారీశ్వరత్వం

శివుడెలా ఉంటాడో, ఆయన భార్య పార్వతి అందుకు పూర్తి విరుద్ధంగా ఉంటుంది. ఆయన గజచర్మమే చుట్టుకున్నా, ఆవిడ మాత్రం పట్టుబట్టలు కట్టుకుంటుంది. ఒంటినిండా నగలు ధరిస్తుంది. శరీరానికి చందనం అద్దుకుంటుంది. సింహాన్ని వాహనంగా చేసుకుని నవరత్న ఖచిత సింహాసనంపై ఆసీనురాలవుతుంది. తనకు లేవు కదా అని ఆయన తన దేవేరి అయిన పార్వతిని పట్టుబట్టలు కట్టుకోవద్దనలేదు. ఆభరణాలు ధరించవద్దని కానీ, అలంకారాలు చేసుకోవద్దని కానీ శాసించలేదు. ఆమెను ఆమెగా ప్రేమించాడు. తన శరీరంలో సగభాగాన్ని ఆమెకు ఇచ్చేశాడు.



శివతత్త్వాన్ని అలవాటు చేసుకోవడమంటే నిరాడంబర జీవితాన్ని ఎంచుకోవడమేనని వేదాంతులు, పండితులు చెబుతారు. ఎందుకంటే అది అనుభవంలోకి వస్తే తప్ప అర్థం కాదు. శివుడంటే ఒక వ్యక్తా? అతనికి ఒక ఆకారం ఉన్నదా? ఎక్కడో ఫలానా ప్రదేశంలో కూర్చుని ఉన్నవాడా? కాదు. సమస్త విశ్వమూ శివుడే. దేనిలో నుంచి అంతా వచ్చిందో, దేనిలో అంతా జీవిస్తున్నదో, తిరిగి దేనిలోనికి అంతా లయమైపోతున్నదో అదే శివతత్త్వం. దీని నుంచి బయటకు వెళ్లడానికి వీలుకాదు. ఎందుకంటే సృష్టి అంతా శివుడే. ఆయన విశ్వరూపుడు. అదే సమయంలో ఆయన రూపం లేనివాడు, నిరాకారుడు. ఒకవైపు రుద్రమూర్తి. మరోవైపు బోళాశంకరుడు. సుందరేశుడు ఆయన. సౌందర్యానికి అధిపతీ ఆయనే.అదే సమయంలో భయంకరమైన అఘోర రూపం కూడా ఆయనదే. ఆనంద తాండవంలో చైతన్య శీలతనూ, ధ్యానంలోని స్థిరత్వాన్నీ, చీకటినీ, వెలుగు నూ, అమా యకత్వాన్నీ, తార్కికబుద్ధినీ, దయాగుణాన్నీ.. అన్నింటినీ కలగలిపి ఒక్కటిగా పంచేదే శివతత్త్వం. ఇది ఒక లీల. విశ్వచైతన్యపు ప్రదర్శన. ఎలాగైతే నాట్యమూ, నాట్యకారుడూ విడివిడిగా ఉండ లేరో.. అలాగే సృష్టి, సృష్టికర్త వేర్వేరు విషయాలు కావు. ఈ సత్యమే నటరాజ స్వరూపంలో కనిపిస్తుంది. ఈ రూపంలో పంచభూతాలు గోచరిస్తాయి. నటరాజు స్వయంగా చైతన్య స్వరూపం. ఆయన ఆనం ద నర్తనమే ఈ విశ్వం. ఆ సత్యమే శివతత్త్వం. ఆ ఆనందాన్ని అనుభవించగలిగే పర్వదినమే మహా శివరాత్రి. భక్తులు ఉపవాస జాగరణలు చేసేది ఆ అలౌకిక ఆనందాన్ని ఆస్వాదిం చేందుకే!

### మృత్యుంజయం

అత్యంత పవిత్రమైన మంత్రాలలో శివుని మృత్యుంజయ మంత్రం ఒకటి. మృత్యుంజయ అంటే చావుపై గెలుపు. ఆత్మకు చావు లేదు. అది ఒక శరీరం నుంచి మరొక శరీరానికి ప్రయాణిస్తుంది. మృత్యుంజయత్వం అంటే ఈ అశాశ్వతమైన జీవనంపై గెలిచి, మనసు శాశ్వతత్వానికి చేరుకోవడం. నేను శాశ్వతం, ఎన్నటికీ మార్పు చెందనిదేదో అది నాలో ఉన్నదని మనసు గ్రహిస్తుంది. అప్పుడు భయం ఉండదు. భయం అనేది మృత్యువుకు గల సంకేతాలలో ఒకటి. భయాన్ని జయించినపుడు ఈ అశాశ్వతమైన విషయాలను గుర్తుంచుకోవడం మానేసి, ఎన్నటికీ నాశనం కాని దానికోసం కదులుతాం. మనం ఈ రెండింటి కలయికగా ఉన్నాం. ఆత్మ... నాశనం లేనిది. శరీరం నశించిపోయేది. చాలాసార్లు మన మనసు శరీరానికి అంటిపెట్టుకుని తాను చనిపోతున్నానని భావిస్తూ ఉంటుంది. మనసును ఈ పరిమితమైన గుర్తింపు నుంచి అపరిమితమైన విశ్వవ్యాప్తమైన గుర్తింపు దిశగా మృత్యుంజయ మంత్రం తీసుకెళ్తుంది. ఈ మంత్రంలో ఒక ప్రార్థన ఉంది. ఆకాశమే కేశాలుగా గల అమిత బలవంతుడైన శివుడు మనల్ని బలవంతునిగా చేయుగాక. ఏ బంధాలూ లేని ఆ పరమ శివుడు మనల్ని అన్ని బంధాల నుంచి విముక్తుణ్ని చేయుగాక అని అంతరార్థం.

### మారేడుతో ఎందుకు పూజిస్తారు?

మహాశివుడికి మారేడు దళాలంటే మహా ఇష్టం. అందుకే మారేడును 'శివేష్ట' అని అంటారు. మారేడు ను బిల్వం అని కూడా అంటారు. బిల్వం అంటే శ్రీఫలం. అంటే లక్ష్మీదేవికి ఇష్టమైన ఫలాలను ఇచ్చేదనీ, సిరిని తెచ్చే ఫలం కలది అని అర్థం. మారేడు మంగళకరమైనది. మారేడు పత్రాలు త్రిశిఖలా ఉంటాయి. మూడు ఆకులతో ఉన్నందున త్రిశూలానికి సంకేతంగా భావిస్తారు. బిల్వపత్రాలతో పూజించడం వెనుక శాస్త్రీయత దాగి ఉంది. గాలిని, నీటిని శుభ్రపరచడంలో మారేడు ఆకులను మించినవి లేవు. ఈ చెట్టు గాలి శరీరానికి సోకినా, ఈ గాలిని పీల్చినా జబ్బులు రావు. బాహ్య, అంతర కణాలను శుద్ధి చేసి, శరీరాన్ని శ్రేష్ఠంగా ఉంచుతుంది. దేవాలయం గర్భగుడిలో గాలి సోకదు, సూర్యకిరణాలు ప్రసరించవు కనుక స్వచ్ఛత కోల్పోయే అవకాశం వుంది. అలాంటి వాతావరణంలో మారేడు ఆకులు స్వచ్ఛతను కలుగచేస్తాయి. అది మారేడు విశిష్టత. సూర్యుడిలో ఉండే తేజస్సు మారేడులో ఉంటుంది. శరీరం లోపలి భాగాల్లో, బయట వాతావరణంలో ఎక్కడ చెడు ప్రభావం ఉన్నా, దాన్ని హరిత్తింది. మారేడు వల్ల తన భక్తులకు ఇన్ని ప్రయోజనాలున్నాయి కనుకనే మారేడంటే శివుడికి మహా ఇష్టం కా కాబోలు.

## తెమడ రంగును బట్టి జబ్బును ఊహించవచ్చు!



మనకు కొన్నిసార్లు దగ్గు వచ్చి తెమడ / కళ్లె / గల్ల పడుతుంటుందన్న విషయం తెలిసిందే. ఇలా తెమడ / కళ్లె / గల్ల పడటాన్ని తడి దగ్గు అంటుంటారు. ఇలా పడే తెమడ (కళ్లె) రంగును బట్టి రకరకాల వ్యాధులను కొంతవరకు అనుమానించి, వాటికి తగిన విధంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించవచ్చు.

ఉదాహరణకు తెమడ రంగు...

ఆకుపచ్చగా ఉంటే... దాన్ని సూడోమోనాడ్ అనే కుటుంబానికి చెందిన సూడోమొనాస్ అనే ఒక రకం బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ వల్ల దగ్గు వస్తుండవచ్చు.

పసుపుపచ్చగా ఉంటే... క్లెబ్సిల్లా నిమోనియా తరహా ఇన్ఫెక్షన్లు ఉన్నప్పుడు వచ్చే దగ్గుతో పాటు ఈ రంగులో తెమడ (కళ్లె) పడవచ్చు.

ఎర్రగా ఉంటే... సూడోమొనాలీ, నీమోకోకల్ వంటి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు ఉన్నప్పుడు ఎర్రరంగులో కళ్లెపడవచ్చు. కొన్ని సందర్భాల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చినప్పుడు కూడా ఎర్రరంగు కళ్లె పడవచ్చు. అయితే ఇలా ఎర్రరంగు పడ్డప్పుడల్లా అది క్యాన్సర్‌కు సూచన అని అందోళన పడాల్సిన అవసరం లేదు. ఇలా కనిపించేవాళ్లలోనూ క్యాన్సర్ ఉండేవారి శాతం చాలా తక్కువ.

నల్లగా ఉంటే... కాలుష్యం బారిన పడటం, పొగతాగడం వంటివి జరిగి ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ వస్తే అప్పుడు దగ్గుతో పాటు వచ్చే కళ్లె నల్లగా ఉండవచ్చు.

# భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ విహారం.. ఖండాంతరాలు దాటి..

**భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ... మన పక్షి ప్రేమికుడు సలీం అలీ మానసపుత్రిక. పక్షులు... ఖండాలు దాటి వస్తాయి. పర్యాటకులు... దేశాలు దాటి వస్తారు. పిల్లలు... ఏకంగా బడినే తెచ్చేస్తారు.**

భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ రాజస్థాన్‌లో ఉంది. ఈ ప్రదేశం దేశరాజధాని ఢిల్లీకి ఆ రాష్ట్ర రాజధాని జైపూర్‌కు సమదూరంలో ఉంది. ఆగ్రాలో తాజ్‌మహల్ చూసిన తర్వాత పశ్చిమంగా యాభై కిలోమీటర్లు ప్రయాణిస్తే భరత్‌పూర్‌లో ఉంటాం. ఏటా ఇక్కడికి సైబీరియా పక్షులు వస్తాయి. ఇక్కడ ఉన్నవి, అతిథులుగా వచ్చినవి కలిపి మొత్తం 370 పక్షిజాతులను చూడవచ్చు. అందుకే ప్రపంచంలోని ఆర్నిథాలజిస్టులు భరత్‌పూర్‌కి క్యూ కడతారు. ఏడాదికి లక్ష మంది పర్యాటకులకు తగ్గరు, వారిలో యాభై వేల మంది విదేశీయులే. స్కూలు పిల్లలైతే ఆ పరిసరాల జిల్లాలే కాదు ఢిల్లీ నుంచి కూడా ఎక్స్‌కర్షన్‌కి భరత్‌పూర్‌కి వస్తారు. పిల్లలకు వంద పేజీల పుస్తకంతో కూడా చెప్పలేనన్ని సంగతులను ఒక్క టూర్‌తో చెప్పవచ్చు. అందుకే బడి అప్పుడప్పుడూ అడవిలోకి వచ్చేస్తుంటుంది.

### ఏనుగు అంబారీ!

భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీలో ఎలిఫెంట్ సఫారీ, జీప్ సఫారీతోపాటు రిక్షా సఫారీ కూడా ఉంటుంది. పక్షులు శబ్దాలకు బెదిరి ఎగిరిపోకుండా ఉండాలంటే ఏనుగు మీద కానీ రిక్షాలో కానీ వెళ్లాలి. రిక్షావాలానే గైడ్‌గా వ్యవహరిస్తాడు. దట్టమైన అటవీప్రదేశంలోకి వెళ్లడానికి మాత్రం జీప్ సఫారీనే మంచి ఆప్షన్. ఇక్కడ సఫారీ పగలు మాత్రమే. ఉదయం ఆరు నుంచి సాయంత్రం ఆరు గంటలకు ముగుస్తుంది. బర్డ్ శాంక్చురీ ప్రవేశ ద్వారం దగ్గరే జీప్ బుక్ చేసుకోవాలి. మితిమీరిన శబ్దాలను, హారన్‌లను అనుమతించరు. సొంత వాహనంలో వెళ్లినా సరే శాంక్చురీకి రెండు కిలోమీటర్ల దూరంలో ఆ వాహనాన్ని వదిలి టూరిజం శాఖ వాహనాల్లోనే లోపలికి వెళ్లాలి. ఇక్కడ ఫొటోగ్రఫీ, వీడియో షూటింగ్‌ను అనుమతిస్తారు. కానీ ఎంట్రీ టికెట్‌తోపాటు కెమెరాలకు చార్జ్ చెల్లించాలి.

### వేటాడే అడవి కాదిప్పుడు

ఇది ఒకప్పుడు భరత్‌పూర్ రాజుల వేటమైదానం. బ్రిటిష్ వైస్రాయ్‌లు కూడా ఏటా ఇక్కడ డక్‌షూట్ నిర్వహించేవారు.

ఒక ఏడాది వైస్రా య్ లార్డ్ లినిత్‌గౌ వేటలో వేలాది పక్షులు వేట ఆనందానికి బలయ్యాయి.

ప్రసిద్ధ పక్షి ప్రేమికుడు సలీం అలీ కృషితో నలభై ఏళ్ల కిందట ఈ ప్రదేశం పక్షి సంరక్షణ కేంద్రంగా మారింది.

1985లో ఇది వర ల్డ్ హెరిటేజ్ సైట్‌గా గుర్తింపు పొందింది.

అడవిలో నేల రాళ్ల మయం. నున్నటి కాలిబాట వంటి రోడ్డు కూడా ఉండదు. రాళ్లబాటలోనే నడవాలి. కాబట్టి ఈ టూర్‌లో మంచి షూస్ ధరించాలి.

ఆగ్రా, ఫతేపూర్ సిక్రీ, జైపూర్ టూర్ ప్లాన్‌లో భరత్‌పూర్ కూడా ఇమిడిపోతుంది.

ఇదే మంచికాలం!

ఖండాంతరాల నుంచి వచ్చే వలస పక్షులను చూడాలంటే అక్టోబర్ నుంచి ఫిబ్రవరి మధ్యలో వెళ్లాలి. ఆహ్లాదకరంగా వెకేషన్ కోసమే అయితే ఆగస్టు నుంచి నవంబర్ వరకు ఎప్పుడైనా వెళ్లవచ్చు. గడ్డకట్టే చల్లని వాతావరణం నుంచి సమశీతోష్ణమైన వాతావరణాన్ని వెతుక్కుంటూ వచ్చే ఈ పక్షులకు ఆరు నెలల పాటు మంచి విడిది భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ. ఏదైనా కారణం చేత ఒక ఏడాది నీటి నిల్వలు లేకపోయినట్లయితే ఈ పక్షులు నీళున్న వేరే ప్రాంతాలను వెతుక్కుంటూ వెళ్లిపోతాయి. ఒకసారి ఈ చక్రం గాడి తప్పితే మళ్లీ పక్షులు ఈ ప్రదేశానికి రావడానికి చాలా ఏళ్లు పడుతుంది.

ఈ బర్డ్ శాంక్చురీ అసలు పేరు కేలాదేవ్ నేషనల్ పార్క్. ఈ పక్షి సంరక్షణ కేంద్రం భరత్‌పూర్‌కి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. అందుకే భరత్‌పూర్ శాంక్చురీగా వాడుకలోకి వచ్చింది. ఆకాశంలో ఉండే ఇంద్రధనస్సు నేలకు దిగి పక్షుల రెక్కల్లో ఒదిగిపోయినట్లు ఉంటుంది. రంగురంగుల పక్షులు నీటిలో మునిగి చేపలు పట్టుకుని కడుపు నిండిన తర్వాత ఒడ్డుకు చేరతాయి. తడిసిన రెక్కలను విప్పార్చి సన్‌బాత్ చేస్తున్న దృశ్యం ఈ టూర్‌లో కనువిందు చేసే మరో ప్రత్యేకత.









# కెప్టెన్ రోహిత్ శర్మ చెత్త రికార్డ్.. డే/నైట్ టెస్టు ఓటమితో ధోనీ, కోహ్లీ సరసన హిట్‌మ్యాన్



కెప్టెన్‌గా రోహిత్ శర్మ చెత్త రికార్డ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో ఆదివారం ముగిసిన డే/నైట్ టెస్టులో రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు 10 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. పింక్ బాల్‌తో జరిగిన ఈ టెస్టులో ఆస్ట్రేలియాకు కేవలం 19 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే భారత్ నిర్దేశించింది. దాంతో వికెట్ నష్టోపోకుండా ఆస్ట్రేలియా ఛేదించేసింది. 19 పరుగులే టార్గెట్‌శుక్రవారం ప్రారంభమైన ఈ టెస్టు మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు చేయగా.. అతిథ్య ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 337 పరుగులు చేసింది. దాంతో ఆస్ట్రేలియాకు 157 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఆ తర్వాత భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 175 పరుగులకే ఆలౌటైంది. దాంతో కేవలం 19 పరుగుల టార్గెట్ మాత్రమే ఆస్ట్రేలియా ముందు నిలిచింది. 1-1తో సిరీస్ సమంఆస్ట్రేలియా గడ్డపై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ జట్టు ఆడుతుండగా.. అడిలైడ్ ఓటమితో సిరీస్ ప్రస్తుతం 1-1తో సమమైంది. పెర్త్ వేదికగా నవంబరు చివర్లో జరిగిన తొలి టెస్టులో జస్‌ప్రీత్ బుమ్రా సారథ్యంలోని భారత్ జట్టు 295 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. సింగిల్ డిజిట్‌కే రోహిత్‌రోహిత్ శర్మ భార్య రితిక రెండో బిడ్డకు జన్మనివ్వడంతో పెర్త్ టెస్టులో అతను ఆడలేకపోయాడు. అడిలైడ్ టెస్టుకు తిరిగి వచ్చిన రోహిత్ శర్మ.. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కనీసం డబుల్ డిజిట్ స్కోరు కూడా చేయలేకపోయాడు. ధోనీ, కోహ్లీ సరసన రోహిత్‌అడిలైడ్ టెస్టులో భారత్ జట్టు ఓడిపోగా.. రోహిత్ శర్మ కెప్టెన్సీలో భారత్ జట్టు వరుసగా నాలుగో టెస్టులో పరాజయాన్ని చవిచూసింది. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల్లోనూ వరుసగా టీమిండియా ఓడిపోయిన విషయం తెలిసిందే. దాంతో టెస్టుల్లో వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసిన మూడో కెప్టెన్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. ఇప్పటి వరకు ఈ రికార్డ్‌లో విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీ ఉన్నారు. టెస్టుల్లో వరుసగా అత్యధిక పరాజయాలు చవిచూసిన భారత కెప్టెన్ల జాబితాని ఓసారి పరిశీలిస్తే..

# చేతులెత్తేసిన బ్యాటర్లు - పింక్ బాల్ టెస్ట్‌లో టీమిండియా ఘోర పరాజయం



పింక్ బాల్ టెస్ట్‌లో టీమిండియా బ్యాట్స్‌మెన్స్ చేతులెత్తేశారు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 180 రన్స్ చేసిన టీమిండియా సెకండ్ ఇన్నింగ్స్‌లో 175 పరుగులకే కుప్పకూలింది. ఆస్ట్రేలియా ముందు 19 పరుగుల స్వల్ప టార్గెట్‌ను విధించింది. ఈ ఈజీ టార్గెట్‌ను మూడు ఓవర్లలోనే ఆస్ట్రేలియా ఛేదించింది. ఐదు వికెట్ల నష్టానికి 128 పరుగులతో మూడో రోజును మొదలుపెట్టిన టీమిండియా మరో నలభై ఏడు పరుగులు మాత్రమే జోడించి మిగిలిన వికెట్లను కోల్పోయింది. ఆరంభంలోనే పంత్ ఔట్... 128 పరుగులతో మూడో రోజును ప్రారంభించిన టీమిండియాకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓవర్ నైట్ స్కోరుకు ఒక్క పరుగు కూడా జోడించకుండానే రిషబ్ పంత్ వెనుదిరిగాడు. 31 బాల్స్‌లో ఐదు ఫోర్లతో 28 పరుగులు చేసి ఔటయ్యాడు. ఓ వైపు వికెట్లు పడుతోన్న ధాటిగా ఆడుతూ టీమిండియాను ఆదుకునే ప్రయత్నం చేశాడు నితీష్ రెడ్డి. కానీ అతడికి మిగిలిన బ్యాట్స్‌మెన్స్ నుంచి సరైన సహకారం లభించలేదు. టెయిలెండర్లు అలా వచ్చి ఇలా వెళ్లిపోయారు. అశ్విన్ (ఏడు రన్స్), హర్షిత్ రాణా (డకౌట్) , సిరాజ్ ఏడు పరుగులు మాత్రమే చేశారు. ఫోర్లు, సిక్సర్లతో జోరు మీదున్న నితీష్ తొమ్మిదో వికెట్ రూపంలో వెనుదిరిగాడు. 47 బాల్స్‌లో ఆరు ఫోర్లు, ఓ సిక్సర్‌తో నలభై రెండు పరుగులు చేశాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కూడా నితీష్ టాప్‌లో ఉండటం గమనార్హం. కోహ్లి రోహిత్ విఫలం...ఫస్ట్ ఇన్నింగ్స్‌తో పాటు సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ సీనియర్ ప్లేయర్లు కోహ్లి, రోహిత్ దారుణంగా నిరాశపరిచారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో కమిన్స్ ఐదు వికెట్లు తీసుకోగా...బోలాండ్ మూడు, స్టార్క్‌కు రెండు వికెట్లు దక్కాయి.. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 180 పరుగులు చేయగా..ఆస్ట్రేలియా 338 పరుగులు చేసింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తొలి టెస్ట్‌లో టీమిండియా విజయం సాధించింది.

# డిసెంబర్‌లో ఆఫర్‌తో కారు కొంటే ఈ నష్టాలు.. లక్షల డిస్కౌంట్ వచ్చినా ఈ సమస్యలు వస్తాయ్!



సంవత్సరం చివరిలో కస్టమర్‌లను ఆకర్షించడానికి ఆకర్షణీయమైన ఆఫర్‌లు, తగ్గింపులు ఉంటాయి. డీలర్లు తమ గోడౌన్‌లలో ఉన్న వాహనాలను విక్రయించడం ద్వారా లిక్విడేట్ చేయాలని టార్గెట్ పెట్టుకుంటారు. కంపెనీ నుంచి ఈ సమయంలో పలు కొత్త ఆఫర్లు వస్తాయి. రాబోయే ఏడాది కొత్త మోడళ్ల ఎంట్రీ కోసం ఇప్పటికే ఉన్న స్టాక్ క్లియర్ చేయాల్సి ఉంటుంది. వినియోగదారులు భారీ తగ్గింపుతో వివిధ కార్ మోడళ్లను కొనుగోలు చేయవచ్చు. నగదు తగ్గింపు, ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, కార్పొరేట్ డిస్కౌంట్‌లు, లాయల్టీ రివార్డ్‌లు, స్క్రాపేజ్ ప్రయోజనాల వంటి అనేక బెనిఫిట్స్ ఉంటాయి. కొన్ని కార్లు లక్షల వరకు తగ్గింపుతో దొరుకుతాయి. సంవత్సరం చివరి ఆఫర్లలో భాగంగా మహీంద్రా, ఫోక్స్‌వ్యాగన్, జీప్ వంటి బ్రాండెడ్ కంపెనీల పలు మోడల్‌లపై లక్షల తగ్గింపులను అందిస్తాయి. ఈ తగ్గింపుల కారణంగా వినియోగదారులు భారీ మొత్తాన్ని సేవ్ చేసుకోవచ్చు. కానీ ఏడాది చివరి ఆఫర్లలో కొనుగోలు చేస్తే.. కొన్ని సమస్యలు కూడా ఉంటాయి.

కార్ కంపెనీలు, డీలర్లు తక్కువ ధరలకు కార్లను విక్రయించడానికి కారణం మోడల్ ఇయర్ మారడమే. ఇది వాహనం విలువను ప్రభావితం చేస్తుంది. అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు వచ్చిన కార్లు మోడల్ ఇయర్ షిఫ్ట్ కారణంగా సాంకేతికంగా జనవరిలో ఒక సంవత్సరం పాతవిగా చూస్తారు. ఇది మునుపటి సంవత్సరం మోడల్‌ల మార్కెట్ విలువ, ఆకర్షణను తగ్గిస్తుంది. వాటి రీ సేల్ వాల్యూను ప్రభావితం చేస్తుంది. ఒకవేళ మీరు డిసెంబర్ 2024లో తయారు చేసిన కారు కొంటారు. నిజానికి ఇది కొత్తదే. కానీ జనవరి 2025లో ఒక సంవత్సరం పాతదిగా పరిగణిస్తారు. ఇది కారు రీ సేల్ మీద ప్రభావం చూపిస్తుంది. తక్కువ ధరకు అడుగుతారు. దాని విలువ గణనీయంగా తగ్గుతుంది. ఒక వ్యక్తి సంవత్సరం చివరిలో కొనుగోలు చేసిన కారును వచ్చే ఏడాది సంవత్సరాంతపు ఆఫర్‌పై విక్రయించాలని నిర్ణయించుకుంటే.. కారు ఒక సంవత్సరం కంటే తక్కువ అయినప్పటికీ, మరుసటి సంవత్సరం దానిని రెండేళ్లుగా పరిగణిస్తారు. ఫలితంగా దాని మళ్లీ అమ్మితే విలువ ఎక్కువగా పడిపోతుంది. ఒక్కోసారి రూ.2 లక్షల వరకు కూడా తగ్గింపు అడగవచ్చు. ఇయర్ ఎండ్‌లో భారీ తగ్గింపుతో కారు కొనడం భారీ లాభంగా అనిపించవచ్చు. కానీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చూస్తే ఎక్కువ నష్టాన్ని చూడాలి. వాహన గుర్తింపు సంఖ్య అనేది ప్రతి వాహనానికి కేటాయించే ప్రత్యేక కోడ్. వాహనం తయారు చేసిన సంవత్సరం, నెలతో సహా కీలకమైన సమాచారం ఇందులో ఉంటుంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని సంవత్సరాంతపు ఆఫర్‌ల లాభాలు, నష్టాలను బేరీజు వేసుకోవాలి. కారు తయారీ తేదీని %ఎ×చీ%తో తనిఖీ చేయడం ద్వారా సరైన నిర్ణయం తీసుకోవడానికి కస్టమర్‌లు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే మరుసటి ఏడాది కారు ధర తగ్గుతుంది. మారుతీ సుజుకీ, హ్యుందాయ్, మహీంద్రా, నిస్సాన్, ఎంజీ మోటార్, ఆడి ఇండియా, బీఎమ్‌డబ్ల్యూ ఇండియా, మెర్సిడెస్ బెంజ్ వంటి అనేక కార్ల తయారీదారులు జనవరి నుండి తమ కార్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించారు. ధరల పెంపు ప్రకటనతో ఏడాది ముగింపు ఆఫర్‌లో కారు కొనాలా వద్దా అనే నిర్ణయంపై సందిగ్ధత చాలా మందికి ఉంటుంది. ఏడాది చివరిలో కార్ల డిస్కౌంట్ ఆఫర్ల నుంచి వచ్చే ప్రయోజనాలు పొందాలా వద్దా అనేది వ్యక్తిగత ప్రాధాన్యతపై ఆధారపడి ఉంటుంది. జాగ్రత్తగా పరిశీలించి సరైన ప్రణాళికతో ఈ ఆఫర్‌లను ఉపయోగించుకోవచ్చు. కారు రీసేల్ వాల్యూ కాకుండా.. కచ్చితంగా మీరు ఎక్కువ రోజులు వాడుతారు అనుకుంటే ఆఫర్లను వాడుకోవచ్చు. నిర్ణయం ఏదైనా మీ జేబులో నుంచి ఎక్కువ డబ్బులు ఖర్చు కాకుండా చూసుకోండి.

# అడిలైడ్ టెస్ట్‌లో కుప్పకూలిన టీమిండియా.. 175 పరుగులకే రోహిత్ సేన ఆలౌట్..



బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా ఆలౌట్ అయ్యింది. తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకు ఆలౌట్ అయిన టీమిండియా.. రెండో ఇన్నింగ్స్‌లో 175 పరుగులకు రోహిత్ సేన కుప్పకూలింది. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ మరోసారి బాల్‌తో అద్భుత ప్రదర్శన చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఐదువికెట్ల కూల్చి టీమిండియాను హడలెత్తించాడు. ప్రస్తుతం టీమిండియా ప్రస్తుతం ఆస్ట్రేలియా ముందు కేవలం 18 పరుగులు విజయ లక్ష్యం నిర్దేశించింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 128 పరుగులకు ఐదు వికెట్లు కోల్పోయిన విషయం తెలిసిందే. మూడోరోజు ఆట మొదలయ్యే సరికి.. భారత జట్టు ఇంకా ఆస్ట్రేలియా కంటే 29 పరుగులు వెనుకబడి ఉంది. ఆట ముగిసే సమయానికి రిషబ్ పంత్ 28 పరుగులతో,ఉన్నారు.

# బజాజ్ సీఎన్జీ బైక్ మీద సూపర్ ఆఫర్.. ధర తగ్గింపు.. కొనేందుకు మంచి ఛాన్స్!

బజాజ్ ఆటో కంపెనీ ప్రపంచంలోనే మొట్టమొదటి సీఎన్‌జీ బైక్‌ను భారత్‌లో విడుదల చేసి చరిత్ర సృష్టించింది. బజాజ్ ఫ్రీడమ్ సీఎన్జీ బైక్ పర్యావరణ అనుకూలమైన ప్రత్యామ్నాయంగా పరిచయం చేశారు. ఈ హైబ్రిడ్ బైక్‌లో రెండు ట్యాంకులు ఉన్నాయి. ఇవి సీఎన్‌జీ 2 కిలోలు, పెట్రోల్ కోసం 2 లీటర్లు. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ బైక్‌ను రూపొందించారు. ఈ బైక్ విక్రయాలను పెంచేందుకు కంపెనీ ధరను తగ్గించినట్టుగా ప్రకటించింది. బజాజ్ ఈ బైక్‌ని విడుదల చేసిన ఆరు నెలల అవుతుంది. ఇప్పుడు తాజాగా బైక్ మీద తగ్గింపును ప్రకటించారు. ఇది కొనుగోలుదారులకు అందుబాటు ధరలో వస్తుంది. అసలు డ్రమ్ వేరియంట్ (బేస్ వేరియంట్) ఇప్పుడు రూ. 89,997 (ఎక్స్-షోరూమ్) వద్ద రూ. 5,000 తగ్గింపు తర్వాత అందుబాటులో ఉంటుంది .మీడియం డ్రమ్ ఎల్ఈడీ వేరియంట్(మిడ్ వేరియంట్) రూ. 10,000 తగ్గింపుతో రూ. 95,002 వద్ద కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటుంది. టాప్ స్పెక్ డిస్క్ ఎల్ఈడీ వేరియంట్ ధర రూ. 1.10 లక్షలుగా ఉంటుంది. దీనికి ధర తగ్గింపు లేదు. మార్కెట్‌లో ఫ్రీడమ్ సీఎన్‌జీ బైక్ అమ్మకాలను పెంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. అధిక మైలేజ్, ఆధునిక ఫీచర్లతో కూడిన బైక్‌ను కొనుగోలు చేసేందుకు చూస్తుంటే.. బజాజ్ సీఎన్‌జీ బైక్‌ను కొనుగోలు చేయవచ్చు ఇతర పెట్రోల్‌తో నడిచే బైక్‌లతో పోలిస్తే ఇది అధిక మైలేజీని, తక్కువ నిర్వహణ ఖర్చుతో ఉంటుంది. ఇది డిజైన్‌లో స్పోర్టీ లుక్‌తో వస్తుంది. కిలో సీఎన్జీతో 102 కి.మీ, లీటర్ పెట్రోల్‌తో 65 కి.మీ మైలేజీని ఇస్తుంది. అంటే రెండు ట్యాంక్‌లపై దాదాపు 330 కి.మీ వరకు మైలేజీని అందించనున్నట్లు కంపెనీ తెలిపింది. బైక్‌లో సీఎన్‌జీ అయిపోతే పెట్రోల్‌ను సహాయక ఇంధనంగా ఉపయోగించవచ్చు. ఈ బైక్ సీఎన్జీలో 200 కి.మీ మైలేజీతో ఉంటుంది. 2 లీటర్ల పెట్రోలుతో 130 కి.మీ మైలేజీని పొందవచ్చు. గమనిక : కంపెనీ అందించే డిస్కౌంట్‌ల గురించి తెలుసుకోవాలంటే సమీప డిలర్‌షిప్‌ను సంప్రదించండి. పైన చెప్పిన కంటెంట్‌కుఎలాంటి బాధ్యత వహించదు. కేవలం సమాచారం ఇవ్వడం మాత్రమే మా ఉద్దేశం.




# ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లలో మూడో స్థానానికి దిగజారిన టీమిండియా..!

ఆస్ట్రేలియాతో జరిగిన అడిలైడ్ టెస్టులో టీమిండియా ఘోర పరాజయం పాలైంది. దాంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (%ఔజ%) పాయింట్ల పట్టిక జట్టు మూడో స్థానానికి పడిపోయింది. పెర్త్ టెస్ట్‌లో విజయం అనంతరం టీమిండియా అగ్రస్థానంలో కొనసాగిన విషయం తెలిసిందే. ఓవల్ మైదానంలో జరిగిన టెస్ట్‌లో రోహిత్ సేన 10 వికెట్ల తేడాతో ఓటమిపాలై మూడో స్థానానికి చేరింది. పెర్త్ టెస్ట్‌లో ఓటమి తర్వాత ఆసిస్ అద్భుతంగా పునరాగమనం చేసింది. డే-నైట్ టెస్టులో భారత్‌ను ఓడించి ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్‌ను 1-1తో సమం చేసింది. రెండో టెస్టు మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 180 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 337 పరుగులు చేసి 157 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. భారత్ రెండో ఇన్నింగ్స్ 175 పరుగులకు కుప్పకూలిపోయింది. రోహిత్ సేన 18 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. 19 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా వికెట్ నష్టపోకుండా సాధించింది. ఆస్ట్రేలియాపై భారత్ ఓటమి తర్వాత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనరల్ రేసు ఆసక్తి కరంగా మారింది. ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ప్రారంభానికి ముందు.. న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 0-3తో సొంత గడ్డపై కోల్పోయింది. ఈ క్రమంలోనే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరాలంటే టీమిండియా 4-0 తేడాతో ఆస్ట్రేలియాను ఓడించాల్సిన అవసరం ఏర్పడింది. పెర్త్ టెస్ట్‌లో విజయంతో అవకాశాలు మెరుగయ్యాయి. రెండో మ్యాచ్‌లో ఘోర పరాజంతో సమీకరణాలు మొత్తం మారిపోయాయి. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న రెండు జట్లు మాత్రమే ఫైనల్ మ్యాచ్ ఆడుతాయి. ప్రస్తుతం భారత్ మూడో స్థానానికి చేరింది. ఆస్ట్రేలియాతో పాటు దక్షిణాఫ్రికా తొలి రెండుస్థానాల్లో ఉన్నాయి. రాబోయే మ్యాచుల్లో భారత్ విజయం సాధించకపోతే మరింత కష్టంగా మారడంతో పాటు రేసు నుంచి పూర్తిగా దూరమ్యే అవకాశం ఉంటుంది. భారత్‌పై విజయంతో ఆస్ట్రేలియా 60.71 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. దక్షిణాఫ్రికా జట్టు 59.26 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నది. 57.29 పాయింట్లతో భారత జట్టు మూడో స్థానంలో ఉన్నది. రాబోయే మూడు మ్యాచుల్లో పునరాగమనం చేస్తేనే భారత్ 4-1 సిరీస్‌ని గెలిస్తేనే అగ్రస్థానానికి చేరే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం భారత జట్టు ఇతర జట్ల ఫలితాలపైనే ఆధారపడాల్సి ఉంటుంది. భారత్‌కు ఇప్పటికీ అవకాశాలున్నాయి. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో టీమిండియా రెండు గెలిచి.. ఒకటి డ్రా చేసుకోగలిగినా.. 60.52 పాయింట్లకు చేరుకుంటుంది. మూడింట్లో విజయం సాధిస్తే 64.05 పాయింట్లు ఖాతాలో చేరుతాయి. అదే సమయంలో దక్షిణాఫ్రికాపై సైతం ఆధారపడాల్సిన పరిస్థితి ఉంటుంది. శ్రీలంక, పాక్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించకపోయినా.. ఆస్ట్రేలియాతో జరిగే మిగతా మూడు మ్యాచుల్లో భారత్ విజయం సాధించే.. అవకాశాలు మెరుగవుతాయి.



# అడిలైడ్ టెస్ట్‌లో 10 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం..

అడిలైడ్ టెస్ట్‌లో ఆతిథ్య జట్టు ఆస్ట్రేలియా పది వికెట్ల తేడాతో టీమిండియాపై ఘన విజయం సాధించింది. ఐదు టెస్ట్‌లో సిరీస్‌లో 1-1తో సమం చేసింది. తొలి టెస్ట్‌లో అద్భుతమైన ఆటతీరుతో గెలుపొందిన జట్టు.. రెండో డే-నైట్ టెస్ట్‌లో అటు బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోను టీమిండియా చేతులెత్తేసింది. అయితే, ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య కేవలం రికార్డు స్థాయిలో అత్యంత తక్కువ సమయంలోనే ఈ మ్యాచ్ ముగిసింది. ఈ టెస్ట్‌లో అటు బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌తోనూ అద్భుత ప్రదర్శన చేసిన ఆస్ట్రేలియా.. టెస్ట్ సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఇక మూడో టెస్ట్ డిసెంబర్ 14 నుంచి బ్రిస్బేన్‌లో జరగనుంది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 18 పరుగుల లక్ష్యం బరిలోకి దిగింది. వికెట్ నష్టపోకుండా 19 పరుగులు చేసి.. లక్ష్యాన్ని చేరుకున్నది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా (9), నాథన్ మెక్‌స్వీనీ (10) పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. ఇదిలా ఉండగా.. భారత్ రెండో ఇన్నింగ్స్ 175 పరుగులకే కుప్పకూలింది.



టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 180 పరుగులు చేయగా, ఆస్ట్రేలియా తన తొలి ఇన్నింగ్స్‌లో 337 పరుగులు చేసింది. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో 157 పరుగుల ఆధిక్యం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 175 పరుగులు చేసి ఆస్ట్రేలియాపై 18 పరుగుల ఆధిక్యం సంపాదించి కంగారూలకు 19 పరుగుల లక్ష్యాన్ని అందించింది. ఐదు వికెట్ల నష్టానికి 128 పరుగుల వద్ద ఆదివారం ఆట ప్రారంభించిన టీమిండియా 47 పరుగుకే ఐదు వికెట్లను కోల్పోయింది. రిషబ్ పంత్ రూపంలో టీమ్ ఇండియాకు తొలి దెబ్బ తగిలింది. 28 పరుగులు చేసి స్కార్క్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ఆ తర్వాత అశ్విన్ (7), హర్షిత్ రాణా (0), నితీశ్ రెడ్డి (42), సిరాజ్(7) స్కోర్ మాత్రమే చేయగలిగారు. టీమిండియా తరఫున అత్యధిక స్కోర్ చేసింది నితీశ్ కుమార్‌రెడ్డి మాత్రమే. అతను 47 బంతుల్లో 42 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా బౌర్లలో కెప్టెన్ కమిన్స్ ఐదు వికెట్లు తీయగా.. బోలాండ్‌కు మూడు వికెట్లు, స్టార్క్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీతో కదం తొక్కిన ట్రావిస్ హెడ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రాజమౌళి-మహేశ్ ప్రాజెక్ట్ సెట్స్ మీదకి వెళ్ళేది అప్పుడే.!

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. %యాంవీదీ%29 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. హాలీవుడ్ సినిమాను తలపించేలా ఈ సినిమా ఉండబోతుందని రాజమౌళి ఈ సినిమా గురించి ఇప్పటికే హింట్ ఇచ్చాడు. దీంతో మూవీ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. మరోవైపు ఈ సినిమాను రూ.1000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ మూవీ



షూటింగ్‌కు సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ మూవీ షూటింగ్‌ను వచ్చే ఏడాది ఏప్రిల్ మూడో వారం తర్వాత స్టార్ట్ చేయనున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం లొకేషన్లు, నటీనటుల ఎంపికలో రాజమౌళి బిజీగా ఉండడంతో షూటింగ్ మరింత ఆలస్యం అవుతుండడంతో మేకర్స్ ఏప్రిల్‌లో సెట్స్ మీదకి వెళ్లాలని ప్లాన్ చేసుకున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యాక్షన్ అడ్వెంచర్‌గా రూపొందనున్న ఈ చిత్రంలో ఇండోనేషియన్ బ్యూటీ చెల్సియా ఇస్లాన్ హీరోయిన్‌గా ఎంపికైనట్లు టాక్.

# ఓటీటీలోకి వచ్చేసిన సూర్య కంగువ.. ఎందులో చూడొచ్చంటే.!

తమిళ అగ్ర కథానాయకుడు సూర్య ప్రధాన పాత్రల్లో నటించిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ స్టూడియో గ్రీన్ అధినేత కేఈ జ్ఞానవేల్ ఈ సినిమాను నిర్మించగా.. సిరుత్తై శివ దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఫస్ట్ షో నుంచే ఈ మూవీకి మిక్స్‌డ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద ఘోర పరజయం అందుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం విడుదల నెల కూడా కాకుండానే ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. దిశా పటానీ, బాబీ డియోల్, యోగి బాబు కీలక పాత్రల్లో నటించగా..



దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించాడు. ఈ సినిమా కథ

విషయానికి వస్తే.. రష్యాకు చెందిన కొందరు శాస్త్రవేత్తలు కొందరు పిల్లలను బంధించి, వారిపై ప్రయోగాలు చేస్తుంటారు. వారి నుంచి ఓ పిల్లాడు తప్పించుకోవడంతో ఈ కథ మొదలవుతుంది. తప్పించుకున్న పిల్లాడు ఫ్రాన్సిస్(సూర్య) దగ్గరకు చేరతాడు. ఆ పిల్లాడెవరో ఫ్రాన్సిస్‌కి తెలీదు. కానీ ఇబ్బందుల్లో ఉన్నాడని అర్థం చేసుకుంటాడు. రష్యన్ దుండగలు ఆ పిల్లాడ్ని వెంబడిస్తుంటారు. ఫ్రాన్సిస్ కాపాడుతుంటాడు. అసలు ఆ పిల్లాడెవరు? ఫ్రాన్సిస్ దగ్గరకే ఎందుకు చేరాడు? ఫ్రాన్సిస్‌కీ ఈ పిల్లాడికీ ఉన్న సంబంధం ఏంటి? అసలు 'కంగువ' అంటే ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ.

# మూడు రోజుల్లో రూ.200 కోట్లు.. బాలీవుడ్‌లో బీభత్సం సృష్టిస్తున్న పుష్ప 2..



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన క్రేజీ సీక్వెల్ పుష్ప 2 ది రూల్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తుంది. ఈ సినిమా హిందీలో షారుఖ్ ఖాన్ జవాన్‌హిందీలో జవాన్ సినిమా ఫస్ట్ డే రూ.65 కోట్ల కలెక్షన్స్ రాబట్టగా.. ఫస్ట్ రోజు ఆ రికార్డును అధిగమించాడు అల్లు అర్జున్. మొదటి రోజు రూ.72 కోట్ల కలెక్షన్లు రాబట్టిన విషయం తెలిసిందే. తాజాగా మూడో రోజు ఏకంగా రూ.74 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో మొదటి రోజు సాధించిన రూ.72 కోట్ల కలెక్షన్లు అధిగమించి తన రికార్డును తానే తిరగరాశాడు. దీంతో హిందీలో మూడు రోజుల్లో ఈ చిత్రం రూ.205 కోట్లు రాబట్టిన తొలి తెలుగు చిత్రంగా నిలిచింది. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 12000 వేలకు పైగా తెలిసిందే.

# మా కుటుంబంపై బురద జల్లకండి

## : మోహన్‌బాబు

టాలీవుడ్ సీనియర్ కథానాయకుడు మంచు మోహన్ బాబుపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినట్లు ఉదయం నుంచి వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై మోహన్ బాబు స్పందించాడు. మా మీద వస్తున్న వార్తలు అబద్ధమని.. ఇటువంటి అసత్య ప్రచారలు చేయొద్దంటూ వార్తలు రాసిన పలు మీడియాలకు సూచించింది. అసలు ఏం జరిగిందంటే.. మంచు ఇంట్లో వివాదం చెలరేగినట్లు ఉదయం నుంచి



వార్తలు వైరల్ అయ్యాయి. తనపై, తన భార్యపై తన తండ్రి మంచు మోహన్ బాబు దాడి చేశారని మంచు మనోజ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడని.. గాయాలతోనే పీఎస్‌కి వెళ్లిన మనోజ్ మోహన్ బాబుపై హైదరాబాద్‌లోని పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదును అందించినట్లు వార్తలు వచ్చాయి. మరోవైపు మోహన్ బాబు కూడా మనోజ్‌పై ఫిర్యాదు చేసినట్లు వార్తలు వచ్చాయి. తన కొడుకు మంచు మనోజ్ తనపై దాడి చేశాడని మోహన్ బాబు ఫిర్యాదు చేసినట్లు న్యూస్ వైరల్ అయ్యింది. ఆస్తులు, స్కూల్ వ్యవహారం విషయంలో ఈ గొడవ కథనాలు వచ్చాయి.

# హింస మా భాష కాదు.. స్టన్నింగ్‌గా విజయ్ సేతుపతి విడుదల పార్ట్ 2 ట్రైలర్





కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ (-విజయ్ సేతుపతి వస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ విడుదల పార్ట్ 2 సూరి మరో ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ సీక్వెల్‌లో మంజు వారియర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. ప్రాంతం, జాతి, భాష అని జనాల్ని ఒకటిగా చేసే పని నేను మొదలుపెట్టినప్పుడు ఏర్పాటు చేసిన ఈ కులం, మతం, వేర్పాటు వాదం దేనితోను మీరు రాజకీయం చేయలేకపోయారు. అప్పుడు మొదలైందీ భయం అంటూ షురూ అయిన ట్రైలర్ హింస మా భాష కాదు.. కానీ ఆ భాష కూడా మాకు మాట్లాడం వచ్చనే డైలాగ్స్ వెనుక బడిన ప్రజల కోసం పోరాడే పెరుమాళ్ స్టోరీ నేపథ్యంలో సినిమా సీరియస్ ట్రాక్‌తో ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేసింది. ఈ చిత్రానికి ఇళయరాజా సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీని డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఈ ఫ్రాంఛైజీలో విజయ్ సేతుపతి గిరిజనులకు అండగా నిలిచే పెరుమాళ్ వాథియార్ పాత్రలో నటిస్తున్నాడు విజయ్ సేతుపతి. మక్కల్ సెల్వన్‌కు జోడీగా మంజువారియర్ నటిస్తోంది. అడవి బిడ్డలైన గిరిజనులకు, పోలీసులకు మధ్య నడిచే పోరాటం నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.

# అఫీషియల్.. రష్మిక మందన్నా ది గర్ల్‌ఫ్రెండ్‌కు విజయ్ దేవరకొండ సపోర్ట్



పుష్ప 2 ది రూల్ సక్సెస్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తోంది నేషనల్ క్రష్, కన్నడ సోయగం రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న ఈ భామ లీడ్ రోల్‌లో నటిస్తోన్న సినిమా ది గర్ల్‌ఫ్రెండ్ టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీకి స్టార్ యాక్టర్ విజయ్ దేవరకొండ సపోర్ట్ ఇవ్వబోతున్నాడని ఇప్పటికే ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన బయటకు వచ్చింది. ఇప్పటికే అనౌన్స్‌మెంట్ వీడియో అందరి ఫోకస్ తన వైపు తిప్పుకుంటున్న రష్మిక ఇక టీజర్‌తో సందడి చేయనుంది. ఈ మూవీ టీజర్‌ను రౌడీబాయ్ రేపు (డిసెంబర్ 9)ఉదయం 11:07 గంటలకు లాంచ్ చేయనున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. బాయ్‌ఫ్రెండ్ విజయ్ దేవరకొండ రష్మిక టీజర్ లాంచ్ చేస్తుండటంతో అభిమానుల్లో క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఇంతకీ టీజర్‌ఎలాంటి కంటెంట్ ఉండబోతుందనేది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. ఈ చిత్రంలో చికాగో భామ అనూ ఇమ్మాన్యుయేల్ కీ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ యాక్టర్ దీక్షిత్ శెట్టి కీలక పాత్ర పోషిస్తున్నాడు. అల్లు అరవింద్ సమర్పణలో మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి పాపులర్ మలయాళ మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహబ్ సంగీతం ఆరీగానే ఉన్నాయి.

# ఘనంగా మలయాళ నటుడు జయరాం కొడుకు పెళ్లి..



మలయాళ స్టార్ నటుడు జయరాం ఇంట్లో పెళ్లి బాజాలు మోగాయి. జయరాం కుమారుడు, యువ నటుడు కాళిదాస్ జయరాం ఓ ఇంటివాడయ్యాడు. తన స్నేహితురాలు మోడల్ తరిణీ కళింగరాయర్‌ను కాళిదాస్ పెళ్లి చేసుకున్నాడు. కేరళలోని గురువాయూర్ శ్రీకృష్ణ దేవాలయంలో ఆదివారం ఉదయం ఈ పెళ్లి జరుగగా.. ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులతో పాటు కేంద్ర పర్యాటక సహాయ మంత్రి సురేశ్‌గోపి దంపతులు.. పలువురు సినీ ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫొటోలు చూసిన అందరూ కాళిదాస్, తరిణీ కళింగరాయర్‌లకు శుభాకాంక్షలు చెబుతున్నారు. పావ కదైగల్ (2020) హ్యాపీ సర్దార్ (2019) విక్రమ్ (2022), 'ఇండియన్ 2', 'ధనుష్ 50' చిత్రాలతో కాళిదాస్ జయరాం మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' సినిమాలో ప్రభంజన్ పాత్రలో కాళిదాస్ అలరించారు. విక్రమ్ సినిమాలో కాళిదాస్ క్యారెక్టర్ ఉండేది కొద్దిసేపే అయిన తన నటనతో మంచి మార్కులు సంపాదించాడు. మరోవైపు తరణీ మోడల్‌గా రాణిస్తుంది. మిస్ యూనివర్స్ ఇండియా 2021 పోటీల్లో ఆమె మూడో రన్నరప్‌గా నిలిచింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861